*Issued — 4-9-1954*

LIBRARY
16 SEP 1954
ANDHRA LEGI...

# ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## MONDAY, 30th NOVEMBER 1953

## VOLUME 1—No. 6

*CONTENTS*

| | PAGES |
|---|---|
| I. Motions— | |
| (1) Privilege Motion regarding the arrest of .. | |
| (i) Sri K. Pattabhiramaiah, M.L.A., .. .. | |
| (ii) Sri Pragada Kotaiah, M.L.A., .. .. | 345–347 |
| (2) Adjournment Motion—Amenities to Police personnel posted to Kurnool for Bandobust duty. .. .. | |
| II. Non-official Business— | |
| Resolution re: Location of the Capital of .. .. the Government of Andhra .. .. .. | 347–429 |
| III. Point of Order re: Procedure in regard to moving of .. resolutions - Vide Rule 60. .. .. .. | 348–355 |
| IV. Point of information re: Lathi Charge on .. .. Students in Kurnool. .. .. .. | 394 |

PRINTED FOR ANDHRA GOVERNMENT PRESS

BY GORDON PRESS, GUNTUR-2.

1954

PRICE, 6 *annas*

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

## MONDAY, 30th November 1953.

The House met in the Assembly Chamber, Kurnool, at ten of the clock, Mr. Speaker (The Hon. Sri N. Venkatramiah) in the Chair.

**[*Note:*—(*) An asterisk at the commencement of a speech indicates correction by the Member.]**

## I. MOTIONS

### (1) PRIVILEGE MOTION RE: ARRESTS OF M. L. As.

Mr. SPEAKER :— The Hon. Member Sri C. V. K. Rao will move his privilege motion.

Sri C. V. K. RAO :—Mr. Speaker, I move the following privilege motions :—

(1) Sri Korrapaty Pattabhiramiah, M. L. A., after attending inaugaration ceremoney of Andhra State at Kurnool, on 1st October, was returning to Kakinada on 3rd October when he was arrested by the Deputy Superintendent of Police, Peddapuram on the platform at Kakinada Town Railway Station and was taken to be imprisoned at Thadepallegudem. He was put in jail for twenty one days when he was released on bail granted by the High Court, The fact was not brought to the notice of the Speaker. The member should not have been deprived of his liberty and molested thus while returning from the Assembly.

The liberty and freedom of a member of this House has been effected by this Executive action. That is a violation of the privileges of a member of this House and the Speaker of this House should take action in the matter.

(2) Sri Pragada Kotaiah, a member of this House has recently been arrested by an executive action which has deprived the freedom, liberty and privileges of a member of this House and thereby amounts to contempt of this House and the Hon. Speaker should take action against persons responsible for such arrest.

* Sri C. V. K. RAO :—Mr. Speaker Sir, ఎసెంబ్లీ సభ్యులగు కొర్రపాటి పట్టాభి రామయ్యగారిని అక్టోబరు 3వ తారీఖున అరెస్టు చేయడమైనది, ఒక privilege motion యిచ్చాను. అక్టోబరు 16 వ తారీఖున శ్రీ ప్రగడ కోటయ్యగారిని అరెస్టు చేయ్యడము గురించికూడ అక్రమమని ఒక privilege motion యిచ్చాను. కారణ మేమిటంటే యీ అరెస్టులు అక్రమమనియు, నా దృష్టిలో అసెంబ్లీ సభ్యులనగానెవరు, శాసనసభ మీటింగుకు ముందు 40 రోజులలోపల వారిని అరెస్టు చేసినట్లైతే యీ శాసనసభ కార్యక్రమాన్ని అడ్డుపెట్టి సభకు అగౌరవము తెచ్చినట్లు అవుతుంది. గనుక యీ అరెస్టు

executive authority చెయ్యడము అనేది శాసనసభయొక్క ప్రతిష్ఠకు భంగము కలిగించని ఎవరైనను స్టేట్ మెంటు యిచ్చి శాసనసభ పరిపాలనను అడ్డుచేయవచ్చును. అందు చేత యీ privilege motions యివ్వబడ్డాయి అని మనవి చేయుచున్నాను. కొర్రపాటి పట్టాభిరామయ్యగారు బహుశ ఒక క్రిమినల్ కేసులో involve అయివున్నారు గనుక వారిని అరెస్టు చేయడము గురించి నేను యీ విధంగా సమాధానము చెప్పుతున్నాను. ఆయన మా తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం నియోజక వర్గమునుంచి పోటీ చేశారు. అంతకుముందు ఏవో కేసులు వున్నవని విన్నాను. జులై 6 వ తారీకున ఆయన నామినేషను వేశారు. ఎన్ని కేసులు వున్నప్పటికిని ఆయన బహిరంగంగా ఆగష్టు 6 వ తారీకు నుండి ఎలెక్షను అయ్యేటంతవరకు ఆయన ప్రచారము చేసుకోవచ్చునని విన్నాను. అప్పటికి ఆయన అసెంబ్లీ సభ్యుడుమాత్రము కాదు. ఆ ఎలక్షను సమయములో అక్కడ ప్రతిపక్ష సభ్యుని తరఫున మంత్రులు, ప్రతిపక్ష ప్రతినిధులు, Deputy Chief Minister సంజీవరెడ్డిగారు, ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు వీరందరు అక్కడ ప్రచారము చేస్తూ వచ్చిన విషయము వున్నది. ఆ ప్రచారము రోజులలో శ్రీ కొర్రపాటి పట్టాభిరామయ్యగారు తన సభ్యత్వానికికూడ ప్రచారము చేసుకోవడము ఆక్షేపించ బడ లేదనే విషయముగూడ ఉన్నది. అయినప్పటికి శ్రీ పట్టాభిరామయ్యగారు ఆ విధంగా ప్రచారముచేయగూడదు అని చెప్పబడిన విషయముగూడా వున్నది. కనుక నేను యీ సభలో యీ విషయము మనవి చేస్తూ, శాసనసభ్యుల హక్కు, శాసన సభా సాంప్రదాయము ప్రతిష్ఠకు భంగము కలిగిందనే వుద్దేశముతో యీ privilege motions ను యిచ్చాను. విచారించి మీ రూలింగు యివ్వమని మిమ్మల్ని కోరుతున్నాను.

Mr. SPEAKER :— Unless I admit the motion, the hon. Member should not make a speech. He should simply make the motion. Now that the hon. Member has made the motion I give my ruling. The ruling is as follows:

Sri Korrapaty Pattabhiramiah was arrested by the police on a warrant issued by a Magistrate for alleged offences under Sections 396 and 397 I. P. C. and was remanded to custody.

Sri Pragada Kotaiah was arrested by the police for offences under Sections 143 and 447 I. P. C. and was convicted later by a Court of Law.

The police are authorised under law to arrest persons accused of cognizable offences. Members of Legislative Assembly do not enjoy immunity from arrest for indictable offences any more than a common man, but on their arrest and conviction the Speaker or when there is no Speaker the Assembly Secretariat will have to be intimated about this and this has been done in both the cases.

The attention of the hon. Member is invited to Clause (3) of Article 194 of the Constitution of India and to the Chapters in May's Parliamentary Practice dealing with the Privilege of Parliament.

No question of breach of any privilege therefore arises in either of these cases to go before a Committee of Privileges.

I therefore rule the motion out of order.

Sri K. PATTABHIRAMIAH:—అధ్యక్షా! ఈ సందర్భంలో 396, 397 Section ల క్రింద చేసిన arrest గురించి అన్నారు. అది ఏమిటో అని ప్రశ్నిస్తాను. నాకు మాటాడానికి ప్రశ్నించే సమయం ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. 10-10 a.m.

Mr. SPEAKER :— I have given my ruling and there can be no further debate on the point. The motion has already been ruled out of order.

(2) ADJOURNMENT MOTION RE: AMENITIES TO POLICE PERSONNEL POSTED TO KURNOOL FOR BANDOBUST.

Sri K. KRISHNA RAO:— నేను point of order raise చేస్తున్నాను. నేను ఒక adjournment motion కు నిన్న నోటీసు ఇచ్చాను—మీకో సెక్రటరీ గారికో ఇచ్చాను.

Mr. SPEAKER :— There is no such motion before me.

Sri K. KRISHNA RAO:—కర్నూలుకు వచ్చే బందోబస్తు కొరకు రాబడిన పోలీసులకు తగిన బత్తెం ఇవ్వకపోవడంచేత చాలా అవస్థపడుతున్నారు. కాబట్టి దాన్ని గురించి adjournment motion notice ఇచ్చాను.

Mr. SPEAKER :— మీరు ఇచ్చిన motion నా దగ్గరకు రాలేదు. తర్వాత move చేయండి.

Sri P. V. R. GAJAPATHI RAJU :—Mr. Speaker, I came to your Chambers and informed you that I proposed to raise a point of order with regard to this debate. As you are aware......

Sri C. V. K. RAO :—Point of order మీద మీరు పట్టాభిరామయ్య గారిని గురించి ruling ఇచ్చారు. ప్రకాశ కోటయ్యగారిని గురించి ఇవ్వలేదు.

Mr. SPEAKER — The hon. Member should have noted that my ruling covered both the cases. I said, "no question of breach of any privilege therefore arises in either of these cases to go before a committee of privileges"

## II. NON-OFFICIAL BUSINESS

### RESOLUTION RE: CAPITAL OF THE ANDHRA STATE.

Mr. SPEAKER:— The matter now to be discussed is the resolution, notice of which has been given by Sri L. Lakshmanadas, viz.,

"That this Assembly recommends to the Government that the temporary capital of the Andhra State be retained at Kurnool, till 1st October 1956, and thereafter Visakhapatnam be made the permanent capital of the Andhra State".

[Mr. Speaker] [30th November 1953

Several amendments have been received to this resolution and they are being typed and roneoed and copies will shortly be distributed to the hon. Members. I had given time to hon. Members to send amendments till 9 A. M. today.

Sri K. VENKATANARAYANA DORA:-మేమంతా resolutions పెట్టాం. లక్ష్మణదాసుగారి resolution ఎల్లాముందు వచ్చిందో చెప్పవలసిందని కోరుతున్నాను. అయ్యా, తెలుగులో చెప్పమని కోరుతున్నాను.

Mr. SPEAKER :— Leaders of all parties met together yesterday and drew a ballot, and this resolution has come out first. Therefore, we put it as a substantial motion and the other resolutions are being brought forward as amendments.

Sri L. LAKSHMANA DAS :—I move : "That this Assembly recommends to the Government that the temporary capital of the Andhra State be retained at Kurnool, till 1st October, 1956, and thereafter Visakhapatnam be made the permanent capital of the Andhra State".

అధ్యక్షా ! ఈనాటి సమావేశం చాలా ప్రాముఖ్యమైన సమావేశం. ఈ సమావేశం మీద ఆధారపడి ఉంది, ఆంధ్రదేశంయొక్క భవిష్యత్తు. ఆంధ్రదేశంలో శాంతి భద్రతలకు అవకాశం కల్గించే ఈ తీర్మానాన్ని బలపరిచే అవకాశం కల్గించినందులకు నా కృతజ్ఞత వెల్లడించుచున్నాను.

## III. POINT OF ORDER RE: PROCEDURE IN REGARD TO MOVING OF RESOLUTION (VIDE RULE 60)

Sri P. V. R. GAJAPATHI RAJU :—I rise on a point of order. With due deference to my hon. Friend, I think he should not begin his speech supporting his resolution because I hold that I require a ruling from the Chair as to whether it is possible to continue the debate today on the resolution in view of the fact that day before yesterday in this same Legislature a motion to the very same effect had been defeated, and as such under Rule 60 of our rules....

The Hon. Sri T. VISWANATHAM :—Sir, a point of order can be raised only when there is a motion before the House. The motion must be moved and seconded and then only the hon. Member can rise in his seat and raise his point of order and then show why such a resolution cannot be moved.

10-2) a.m. Sri P. V. R. GAJAPAHI RAJU :—Nobody seconded it. (Laughter)

Sri L. LAKSHMANA DAS :—ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ అది ప్రవేశపెట్టవలసిన పరిస్థితిని గురించి చెప్పదలచుకున్నాను. ఈ తీర్మానం చాలా ప్రాముఖ్యమైనది. ఆంధ్రదేశంలో అన్ని ప్రాంతాలను శాంతియుతంగా నడవడానికి అవకాశం కల్పించే తీర్మానాన్ని ప్రతిపాదించే అవకాశం [illegible] గా అభినందనలు అర్పిస్తున్నాను. ఆంధ్రదేశం స్థాపించుకోదం.

30th November 1953]

Sri VAVILALA GOPALAKRISHNIAH :—On a point of order, Sir, [illegible], procedure ప్రకారం [illegible] rule [illegible] చేస్తారు, తరువాత second చేస్తారు. [illegible] move చేయడం [illegible].

Mr. SPEAKER :— The hon. Member is not moving it now.

Sri L. LAKSHMANA DAS.—[illegible] శాసన సభ్యులకు తెలియచేసి [illegible] ప్రతిపాదిస్తాను.

Sri P. V. R. GAJAPATHI RAJU :—He must have it seconded before he can explain to us the aspects of the resolution.

Mr. SPEAKER :— He will move the resolution and another member will second it.

Sri P. V. R. GAJAPATHI RAJU :—It has not been seconded.

Mr. SPEAKER :—I am only asking the hon Member to move his resolution. It will then be seconded and then the points of order will be taken up.

Sri L. LAKSHMANA DAS:— I have already moved the resolution.

Sri T. N. VENKATASUBBA REDDI :— I second it, Sir.

Mr. SPEAKER :—The motion before the House is :

"That this Assembly recommends to the Government that the temporary capital of the Andhra State be retained at Kurnool, till 1st October, 1956 and thereafter Visakhapatnam be made the permanent capital of the Andhra State."

Sri P. V. R. GAJAPATHI RAJU :—Sir, I rise to make my point of order. Under Rule 60 of the Rules of Procedure of our Assembly, motions which have been debated upon and on which this House has taken a vote and thus given its verdict, cannot be raised again during the same session of the Assembly. The Rule says :

> "A motion must not raise a question substantially identical with one on which the Assembly has given a decision in the same session."

The interpretation of the term "substantially identical" is not identical in phraseology or wording, but identical in effect. In the resolution which has been moved, the question of shifting the capital and naming of the capital and the particular date by which this should be done, arises. If I may bring it to your notice, the amendment or the motion moved the day before yesterday contains the same ingredients. That amendment or motion says :

> "but regrets the Address does not indicate that by April 1, 1955,

the seat of the Government of Andhra State will be moved to Vizayawada-Guntur area" etc.

Thus we have already debated on the question of capital, the shifting of the capital and the date by which it should be shifted and so on. It is only incidental that the date is now changed and the place is changed but the main aspect that the capital question had already been discussed cannot be disputed. Also you have a record of the voting on that day. Apart from this, I would like to remind you of your own ruling given on 26—11—53 on a point of order, that this Assembly should not debate the capital issue. You had ruled that it was germane to the question before the House, as the point was referred to in para 12 of the Governor's Address. The Chair held that the debate which took place during the last 3 days had the sanction of the House.

Another point which I would like to raise is this. If you study the proceedings of this House that took place the day before yesterday, the amendments were not withdrawn in order as per Rule 61 of our Legislative Code. Each one was not separately put to the vote of the House. Therefore those amendments only lapsed. Once a Mover moves an amendment or a motion it becomes the property of the House and must be dealt with by the House as per rules.

There is another reference which I would like to bring to your consideration. So far as the rules governing our House are concerned, they are operative under Art. 208 of the Constitution. I would like to read it for the benefit of the House and for your consideration:

"A House of the Legislature of a State may make rules for regulating, subject to the provisions of this Constitution, its procedure and the conduct of its business", etc, etc.

This Article corresponds exactly with Art. 118 of the Constitution which prescribes the procedure for the Houses of Parliament. Now I would like to quote from Durgadas Basu who is an authority on Constitution. It is a publication of the Madras Law Journal.

"In effect, therefore, so far as the Constitution of India is concerned, such rules of procedure as existed before the country became a Republic continued to operate in the House of the people. In the same manner as the Andhra State has been formed by dividing the Madras State into two, the rules which should govern the Andhra Legislative Assembly are those rules which were in force when both the territorial areas were one State."

Further Mr. Basu points out regarding clause 1 of our rules:

"As in England, each House of our Parliament shall have exclusive power to make rules to regulate its procedure and conduct of business. One of the subjects of rules is to economise time and to make orderly conduct of the proceedings. But no less important is the safeguarding of the right and liberty of the opposition or the party in minority to criticize the Government which is a fundamental principle underlying parliamentary Government. Of course,

these rules and standing orders are merely resolutions of the House and may be amended or suspended by a majority vote at any time. According to the constitutional usage, the Government, i. e., the majority, does not interfere with the rights of the minority parties."

Sir, I would like to stress this particular point again, ". . . . by amending the standing orders as often as may suit its interests." Subject to the provisions of the Constitution, these words indicate that the rule making power of the House of Parliament is not absolute as in England, but is limited by the provisions of the Constitution as in the United States. Thus, if a rule made by a House violates the fundamental right, the courts have the power to declare it invalid. Next, it goes on to the interpretation of Clause (2) of Article 118. It says:

". . . . .the existing rules of procedure as adapted by the Speaker."

This clause provides that until rules are made by Parliament under clause (1) of Article 118, the rules of procedure and standing orders in force immediately before the commencement of the Constitution shall have effect with modifications and adaptations as may be made by the Speaker of the House or the Chairman of the Council of State. The Speaker of Parliament has already made adaptations under the present clause and the adapted rules have been published as rules of procedure and conduct of business in Parliament. Therefore, these three refer to the position as far as our rules are concerned. The first thing I would like to point out is that there is no dispute that the Parliament is sovereign to amend its rules at any time to suit the convenience of the Government. But, one of the underlying principles of democracy is that the party in office, the party which has got the majority in the House, should not change the rules to suit its own convenience because it will affect the rights of minority parties. In this Assembly I belong to a minority party—in fact the minority party generally is the party in opposition which does not have the same strength in the Parliament or in the Legislature of a State as the party in the Treasury Benches.

Apart from this, as ours is a written Constitution, it is held that in an instance when these rules of procedure are changed with the express purpose of satisfying the majority, for satisfying the desire for exertion of excessive power on behalf of the Government, and for naked utilization of power not only in the change of rules in the House but in subsequent efforts in introducing legislation which may go contra to the fundamental rights which have been given to all the people in this country, such a change of rules can be questioned in a court of law. It also says, Sir, that the Chair which interprets the rules is bound to interpret the rules in relation to some system which has been provided for safeguarding the interests of members of this Legislature. As you will notice, Sir, you gave a ruling—you must excuse me, Sir, the Chair ruled that in effect there was common agreement in this House and therefore we could debate the particular proposition that is before us today. You also used a good phrase, "we must behave in a family sense". We accept all that. But, unfortunately the facts are that a vote was taken the other day and therefore the proposition that is

being debated upon today can by no sense be claimed to be an unanimously accepted one.

Also, with due respect to you, Sir, the rules of procedure that govern our House contain a rule which shows the way of changing rules Rule 146 says:

> "146 (1) Unless the Speaker otherwise directs, not less than ten days' notice of a motion for leave to amend the rules shall be given and the notice shall be accompanied by a draft of the proposed amendments.
>
> (2) The motion shall be set down for such day as the Speaker may direct."

In the present instance, we cannot override the effect of Rule 60 and we cannot during the same session discuss a motion which has been already debated upon and decision taken. If this Assembly in total agreement, assuming that there is total agreement between the Treasury Benches and the Opposition Benches desires to postpone the question of debating the issue of capital, it is entitled to do so, but, however, subject to the rules of procedure of our Assembly. I have no objection for changing Rule 60 apart from the fact that it may cause repercussions in our democratic system and bring about a failure in safeguarding the minority interests of political parties that may exist in our country. This Assembly can change Rule 60 immediately, but however within the prescribed procedure laid down in Rule 146. The Chair may waive ten days' notice, but it cannot waive the fact that the amendment to rule should be given and the notice shall be accompained by a draft of the proposed amendment. Therefore, if this Honourable House proposes to move amendment to Rule 60 and if a day is allotted for that purpose and Rule 60 is completely abrogated or a new rule is introduced in our rules of procedure, I have no objection. However, the Chair cannot in effect, by virtue of a ruling, affect the content of rulings under which this whole House is governed. Rule 69 gives you power......

Sri K. KRISHNA RAO:—On a point of order, Sir. Rule 69(2) says that any member may at any time submit a point of order for the decision of the Speaker but in doing so shall confine himself to stating the point. The hon. Member is not here to discuss the Constitution or to make a speech. He is merely to state the point. That is all. I do not think that any Member in the guise of a point of order can make a speech about the Constitution of India or about the Constitution and the procedure of the House of Commons or the procedure of Parliament which do not govern us. Therefore, I think you will please observe Rule 69 (2).

Mr. SPEAKER:— I have allowed the Member to address the House on the motion. Anyhow, since he has not completed his speech, he may continue it.

Sri P. V. R. GAJAPATHI RAJU:—I do not think I was not stating the point of order, and I was making a lecture on it. I was

coming to Rule 69. Rule 69 (1) says that the Speaker shall decide all points of order which may arise and his decision shall be final. I accept that proposition. Your decisions at all times should and must be final in this House. I have no objection to that rule. But what is the interpretation of the rule? Your decisions are final in relation to a point of order that the Member may raise and your decision interprets the rule correctly if the Member is misunderstanding the rules.

Your decision on a point of order being final is not disputed in so far as a mis-conception on the part of the Members in regard to the interpretation of the rules is concerned. That is correct, but not the fact that your decision on a point of order has an over-riding right to nullify all the rules governing the House itself. That is my humble submission, Sir.

Mr. SPEAKER :— The hon. Member has already had enough time. I will now call upon the Law Minister to give his reply.

Sri P. V. R. GAJAPATHI RAJU :— I have not completed my point of order.

Mr. SPEAKER :— The hon. Member has spoken for more time than is permissible, and he will not be allowed to have any more time to speak.

Sri P. V. R. GAJAPATHI RAJU :—All right, Sir, if that is your ruling.

Sri K. KRISHNA RAO :—Sir, I would like to draw your attention to some of the omissions, which are very significant, made when the points of order were raised. Our rules are governed by Art. 208 of the Constitution, and Clause (2) of that Article says :

"Until rules are made under Clause (1), the rules of procedure and standing orders in force immediately before the commencement of this Constitution with respect to the Legislature for the corresponding Province shall have effect in relation to the Legislature of the State subject to such modifications and adaptations as may be made therein by the Speaker of the Legislative Assembly, or the Chairman of the Legislative Council, as the case may be."

Therefore for any alteration of the rules we need not go to any committee under Rule 146 of our Rules.

Mr. SPEAKER :— I have had enough clarification. No further clarification is necessary. I will now call upon the Hon. Law Minister to reply.

The Hon. Sri T. VISWANATHAM :—అధ్యక్షా! నేను అనుకొంటాను, "అది ఒకమాటు నిర్ణయానికి వచ్చిన తరువాత, మరల దానిని చర్చకు తీసుకురాకూడదు" అని వారి point of order. వారి amendment మీద గవర్నమెంటు ఓటింగు జరిగింది. కాని అందులో చాలామంది neutral గా వున్నారు. సోమవారంనాడు non-official

day కనుక అప్పుడు తిరిగి యీ విషయాన్ని గురించి చర్చించుదామనే అభిప్రాయంతో వారంతా వారి సవరణలను ఉపసంహరించుకొన్నారు. ఆరోజుననే వారి సవరణ వీగి పోయినది. అప్పుడు ఆ రోజుననే The Assembly has given the decision. అటువంటప్పుడు, ఈవేళ non-official day అవటంవల్ల మిగిలినవారు అందరూ సమావేశంలో ఈ రాజధాని సమస్యను చర్చించదలచుకొన్నారు. ఈ విషయాన్ని మరల ఈ రోజున చర్చించరాదని వారు చెప్పినది తప్పు అని చెపుతున్నాను. వారు మాట్లాడిన దాంట్లో చాలా పొరపాట్లున్నాయి. అవన్నీ నేనిపుడు చెప్పదలచుకోలేదు. వారు చెప్పింది అంతా super subtility తప్ప substantial point మీద ఏమీకాదు. పార్లమెంట్ లో pass చేసిన ఈ rule alphabetical గాను mathematical గాను గాక substantial గా identity చేయబడింది. అంతాకూడా ఉపసంహరించుకున్నామని తిరిగి చర్చకు తెచ్చుకుంటామన్నారు. అందుచేత substantial గా ఈ తీర్మానం చర్చకు అనుగుణ్యంగానే ఉందని నేను మనవి చేస్తున్నాను. వారు చెప్పిన దాంట్లో point of order లో ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER :— I am now giving the ruling on the point of order raised by the hon. Member, Rajah of Vijayanagram. The amendments in question in this resolution and the amendment now referred to came before the House not by way of motion made before the House but in the course of the amendments to the speech of his Excellency, in which any matter and every matter can be brought forward for the consideration of the House. Therefore, this Rule 60, strictly speaking has no application to this case, because the amendment of the resolution now on hand has not come before the House by way of any motion. Even if Rule 60 is to be made applicable, as has been just now said by the hon. Law Minister, the motion must not raise a question substantially identical to the one on which the Assembly has given a decision. I put my emphasis on the words, 'has given a decision in the same session.' As one and all hon. Members are aware, all these amendments were withdrawn by the consent of the House, and when I asked for the sense of the House whether the movers of those amendments could be allowed to withdraw their amendments the House agreed to such withdrawal and so the sense of the House also was in favour of the withdrawal.

Sri P. V. R. GAJAPATHI RAJU :—No, Sir.

Mr. SPEAKER :— No member opposed the withdrawal of any of the [illegible]. Therefore, by common agreement of the Members of the House and by their not opposing the withdrawal, the amendments were allowed to be withdrawn. Even otherwise, if any further authority is required I draw the attention of the Members of the House to Section 25 of the Andhra State Act, 1953. It says:

"25. Rules of Procedure of the Andhra Legislative Assembly.—

The rules as [illegible] and conduct of business in force immediately [illegible] appointed [illegible] with respect to the Legislative [illegible] of the State of Madras shall, [illegible]

> rules are made under clause (1) of article 208, have effect in relation to the Legislative Assembly of the State of Andhra subject to such modifications and adaptations as may be made therein by the Speaker thereof."

Therefore, in view of these authorities, I find, there is no substance in the point of order raised by the hon. Member, Rajah of Vijayanagram. I overrule it.

I now call upon Sri L. Lakshmana Das to speak.

Sri P. V. G. GAJAPATHI RAJU :—Sir, I just want you to put on record.....

Mr. SPEAKER :— Order, order. I have already given my ruling. The hon. Member should not agitate on it.

Sri P. V. G. GAJAPATHI RAJU :—I am not disputing your ruling. I want you to put on record that a minority party did not vote in favour of withdrawing the amendments.

Mr. SPEAKER :— The hon. Member is aware that when I am on my legs, the hon. Member should resume his seat under the rules under which he is taking shelter. (Laughter)

Sri L. LAKSHMANA DAS :— అధ్యక్షా, నేను యీ తీర్మానమును ప్రతి 10-50 a.m.
పాదించినప్పుడు యీ Assembly లో యిప్పుడు వచ్చిన పరిస్థితుల నన్నిటిని కొంతమంది సోదర సభ్యులకు మనవి చేయవలసి వుంది. దేశంలో ఒక ఉద్యమము అలజడి రూపంలో బయలుదేరింది. ఒకనెల పదిహేను రోజుల క్రిందట, యీ కర్నూలును మనం తాత్కాలిక రాజధానిగా నిర్ణయించుకొన్నాము. ఈ తాత్కాలిక రాజధాని నిర్ణయం గురించి, అయిదు రోజులపాటు చర్చించి (మద్రాసు శాసనసభలో సభ్యులైన మనమందరము చర్చించిన మీదనే) ఈ కర్నూలు పట్టణమును తాత్కాలిక రాజధానిగా నిర్ణయించాము. ఇంతలో యీ నిర్ణయాన్ని తిరగతోడటం న్యాయంకాదు. దురదృష్టవశాత్తు, యిప్పటి కొంతకాలము వుండికూడ యీ రాజధాని విషయంలో వాదోపవాదాలు చెలరేగవచ్చినప్పుడు, మళ్లీ యీ Assembly ఒక నిర్ణయానికి రావలసిన అవసరం యేర్పడింది. నేను యీ తీర్మానమును పెట్టకొందట ప్రతిపాదించి, దానిపై మాట్లాడరాగా, అనేకమంది మిత్రులు సెక్కు తీర్మానములను ప్రతిపాదించారు. నిన్న అందరి సమక్షంలో యెన్ని కొన్ని తీర్మానము పెట్టి పెండింగుగా వచ్చియుండవచ్చును బహుశః భగవంతుని దయవల్ల వచ్చి వుండవచ్చు. అంతచేత భగవంతునిలో నమ్మకము వున్న మిత్రులు (కమ్యూనిస్టు మిత్రులుకూడ ధ్యానం వుండవచ్చునుకొంటాను), దీని [illegible] యిస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడు మనం ఆంధ్రదేశ [illegible] వున్నాము. రాష్ట్రం యేర్పరచుకొన్నాము. ఆంధ్ర రాజధాని [illegible]
[illegible]

[30th November 1953

Mr. SPEAKER :— ఆ distinguished gallery లో కూర్చుని వున్నవారు కొందరు గొడవచేస్తూన్నారు. కేకలు వినిపిస్తున్నవి. ఇక యెక్కువ passes యీయదలచు కోలేదు. ఆ విధంగా యేకమై గోలచేస్తే, అట్టివారు దయచేసి వెళ్లిపోవలసి వుంటుంది.

Sri L. LAKSHMANA DAS :— అయితే యీ తీర్మానము యే పరిస్థితులలో ప్రతిపాదించడం జరిగింది. ఆంధ్ర దేశంలో క్రొత్తగా రాజ్యం స్థాపనచేసుకొన్నాము. ఈ స్థాపనలో ప్రజాస్వామిక శక్తులన్ని కలిసి, రాయలసీమలో రాజధానిని స్థాపించుకొన్నాము. ఆంధ్ర ప్రజానీకము యీనాడు అభివృద్ధి ప్రణాళికలు అమలు జరపాలనే చూస్తున్నది కాని, యీ రాజధాని మార్పు యేస్థలంలో చేయాలని ప్రజల వుద్దేశ్యం కాదని నేను మనవి చేస్తున్నాను. కాబట్టి, యీ ప్రతిపాదించిన తీర్మానంలోని ముఖ్యమైన రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. ఇప్పుడు temporary capital ఈ కర్నూలులో ఒకటి అక్టోబరు 1956 వరకు వుంచాలని, ఆ తరువాత విశాఖపట్టణంలో permanent capital వుంచాలని కోరుతున్నాను. ఈ రెండు సమస్యలపై నేడు మనమందరం యేకీభవించి పరిష్కారం చేయాలని, యీ సమస్య మనందరి మధ్య వుండానే విషయం మరచిపోకూడదని నేను మనవిచేస్తున్నాను. దీన్ని గురించి పట్టుపట్టి సాధించాలని, విశాలాంధ్ర మనం దృష్టిలో పెట్టుకొని యీ తీర్మానం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా విశాలాంధ్ర స్థాపించి, హైదరాబాదులో యిప్పుడున్న రాజధానిని పెంకోల్పాలని, యిక్కడవున్న యిరు పక్షాలలో వున్న మిత్రులు కూడ దీన్ని అంగీకరించాలనే మాట, మన మిత్రులందరికీ నేను జ్ఞాపకము చేస్తున్నాను. అట్లాంటప్పుడు, High Power Commission కొద్ది మాసాలలోనే స్థాపించబడుతుందని, విశాలాంధ్ర స్థాపనలో Hyderabad మనకు వస్తుందని, దాని విషయంలో అనుమానాలు యేమియు లేవని, నేను మీకు మనవిచేస్తున్నాను. ఎందుకంటె, High Power Commission వచ్చి, భాషారాష్ట్ర నిర్మాణావశ్యకత కలదంటుందా, అది మనకు Hyderabad యిస్తుందా అనే అనుమానాలు వుండనవసరం లేదని మనవి చేస్తున్నాను. అందుచేత High Power Commission స్థాపన భాషారాష్ట్రాలు నిర్మించాలనే కాని, మరో వుద్దేశ్యం కాదు. భాషారాష్ట్ర నిర్మాణమే దాని ప్రధానోద్దేశ్యమని అందరికి తెలుసు. అటువంటప్పుడు, Hyderabad పట్నంతో అచ్చటి తెలుగు ప్రాంతము ఆంధ్ర దేశములోకి వచ్చి తీరాలి [illegible] కాదనలేరు. ఇంకొక ప్రధానమైన విషయం, హైదరాబాదులోని ఆంధ్ర [illegible] యింకొక ఆంధ్రరాష్ట్రం యేర్పడుతుందా అనేది యేమి ఆధారం [illegible]. అందుచేత హైదరాబాదు ప్రాంతం మనకు తప్పకుండా వచ్చి తీరుతుంది. 1.[illegible] వరకు మనము విశాలాంధ్ర స్థాపించుకోగలము. విశాలాంధ్ర స్థాపన, Hyderabad [illegible] permanent capital గా పెట్టుకోవచ్చు ననే వుద్దేశ్యంతో రూపొందింది. [illegible] కొందరు వెంటనే యిక్కడ permanent capital [illegible] యీ తీర్మానం వచ్చింది. అందుచేత permanent [illegible] కొందరు [illegible] మధ్య[illegible] [illegible]

వచ్చిందని చెప్పడానికి నేను సందేహించ లేదు. అది మనందరికి తెలుసు. సభలో పెక్కుమంది ప్రతిపాదించిన 30, 40 తీర్మానాలు వచ్చినప్పటికి, వాటికిలో యీ తీర్మానమే వచ్చిందంటే, అది కేవలం భగవంతుని సంకల్పమే అని అనుకుంటున్నాను. Communist సోదరులకు భగవంతునిలో నమ్మకం లేకపోయినప్పటికి మనతో యేకీభవించకుండా వుండ లేరు. తరువాత, విశాఖపట్నం యొక్క ప్రాముఖ్యత ముఖ్యంగా, నేను సూచించే అవసరంలేదు. విశాఖపట్టణం ఆంధ్రదేశంలో సహజసౌకర్యాలుగల పట్టణం అని చెప్ప వలసివస్తున్నది. అది అన్నివిధాల అర్హమైనది. అక్కడ వాతావరణం సీతోష్ణస్థితి సుఖ ప్రదమైనది. అక్కడ ఓడరేవు వుంది. పెద్ద ఆసుపత్రి వుంది. అది సహజంగా అందమైనది. అక్కడ పెద్ద పెద్ద భవనాలున్నవి. అటువంటి విశాఖపట్నానికి ఆంధ్ర రాజధాని మార్చుకొన్న యెడల, ఆనాడే అది మనమందరము గర్వించగల అంతర్జాతీయ పట్టణంగా అనతికాలంలో రూపొందవచ్చును. హైదరాబాద్ రాజధానిగా వచ్చి నప్పుడు, మనం విశాఖపట్నం వెళ్లవలసిన అవసరంలేదు. వెంటనే Hyderabad తో విశాలాంధ్ర సాధించుకొని విశాలాంధ్రాభ్యుదయాన్ని, మీ అందరి ఐక్యతతో సాధించు కోగలమని నేను హామీ యిస్తున్నాను. అందుచేత, మనం యీనాడు రాజధానిని గూర్చి యింత కలతలు పడి చీలిపోవడంకన్న, శాంతియుత మార్గాన పోవలసిందని నేను మనవి చేస్తున్నాను, మనం యీ రాష్ట్రాన్ని క్రొత్తగా స్థాపించుకొన్నాము. ఇందులో రాజకీయ లాభాలేమీ లేవు. ఈ ప్రధాన కార్యక్రమం మీదనే రాయలసీమయొక్క సర్కారు సోదరులయొక్క ఐక్యత ఆధారపడి వుంది. ఆంధ్రరాష్ట్రం జయప్రదం కావడం మీదనే యితర భాషారాష్ట్రాల యేర్పడడమనేది ఆధారపడివుంది. ఇతర భాషా రాష్ట్రాలు రావడానికి అవకాశాలు కలగాలంటే వెంటనే మనందరి మధ్య విభేదాలు సమసి పోవాలి. అంతేకాకుండ, ఆంధ్రదేశము దురదృష్టవశాత్తు కొన్నిసంవత్సరములనుంచి మద్రాసు రాష్ట్రములో వుండిపోవడంచేతను, ఆంధ్రదేశంలో మనము అనుకొన్నంత అభి వృద్ధి ప్రణాళికలు అమలు జరపడానికి వీలులేకుండా పోయింది. మనము రాష్ట్రంకొరకు 40 సంవత్సరములనుంచి కృషిచేసి, తుదకు పొట్టి శ్రీరాములుయొక్క మహోత్యాగమువల్ల రాష్ట్రము సాధించాము. రాష్ట్రమువచ్చిన తరువాత, ప్రజానీకము, తమ కష్టసుఖాలను ఎప్పుడు నెరవేర్చగలరని ఆశతో ఎదురు చూస్తున్నారు. అటువంటప్పుడు, మనలో ఈ వివాదాలు పెట్టుకొని ఈ రాజధానిసమస్యను ప్రతిదినం చర్చించుటకంటే ఈనాడు హైదరా బాదును దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా ఇప్పుడు 3 సంవత్సరములవరకు ఇక్కడనే వుంచి, హైదరాబాదు వచ్చిన వెంటనే హైదరాబాదులో రాజధాని స్థాపించుకొనవచ్చు నని మనవి చేస్తున్నాను. కొందరు దీనిని నమ్మకుండా ఇప్పుడే permanent capital యొక్క విషయం నిర్ధారణ చేయాలని చెప్పడంచేత, అన్నివిధాల [illegible], మంచి వాతావరణంగల [illegible] International City [illegible] విశాఖపట్టణమును రాజధానిగా స్థాపించు కొందామని మీ అందరికి మనవి చేస్తున్నాను.

[illegible]

[30th November 1953

Mr. SPEAKER :— ఆ distinguished gallery లో కూర్చుని వున్నవారు కొందరు గొడవచేస్తూన్నారు. కేకలు వినిపిస్తున్నవి. ఇక యెక్కువ passes యియ్యదలచుకోలేదు. ఆ విధంగా యేకమై గోలచేస్తే, అట్టివారు దయచేసి వెళ్లిపోవలసి వుంటుంది.

Sri L. LAKSHMANA DAS :— అయితే యీ తీర్మానము యే పరిస్థితులలో ప్రతిపాదించడం జరిగింది. ఆంధ్ర దేశంలో క్రొత్తగా రాజ్యం స్థాపనచేసుకొన్నాము. ఈ స్థాపనలో ప్రజాస్వామిక శక్తులన్ని కలిసి, రాయలసీమలో రాజధానిని స్థాపించుకొన్నాము. ఆంధ్ర ప్రజానీకము యీనాడు అభివృద్ధి ప్రణాళికలు అమలు జరపాలనే చూస్తున్నది కాని, యీ రాజధాని మార్పు యేస్థలంలో చేయాలని ప్రజల వుద్దేశ్యం కాదని నేను మనవి చేస్తున్నాను. కాబట్టి, యీ ప్రతిపాదించిన తీర్మానంలోని ముఖ్యమైన రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. ఇప్పుడు temporary capital ఈ కర్నూలులో ఒకటి అక్టోబరు 1956 వరకు వుంచాలని, ఆ తరువాత విశాఖపట్టణంలో permanent capital వుంచాలని కోరుతున్నాను. ఈ రెండు సమస్యలపై నేడు మనమందరం యేకీభవించి పరిష్కారం చేయాలని, యీ సమస్య మనందరి మధ్య వుండనే విషయం మరచిపోకూడదని నేను మనవిచేస్తున్నాను. దీన్ని గురించి పట్టుపట్టి సాధించాలని, విశాలాంధ్ర మనం దృష్టిలో పెట్టుకొని యీ తీర్మానం చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా విశాలాంధ్ర స్థాపించి, హైదరాబాదులో యిప్పుడున్న రాజధానిని నెలకొల్పాలని, యిక్కడవున్న యిరు పక్షాలలో వున్న మిత్రులుకూడ దీన్ని అంగీకరించాలనే మాట, మన మిత్రులందరికీ నేను జ్ఞాపకము చేస్తున్నాను. అట్లాంటప్పుడు, High Power Commission కొద్ది మాసాలలోనే స్థాపించబడుతుందని, విశాలాంధ్ర స్థాపనలో Hyderabad మనకు వస్తుందని, దాని విషయంలో అనుమానాలు యేమియు లేవని, నేను మీకు మనవిచేస్తున్నాను. ఎందుకంటె, High Power Commission వచ్చి, భాషారాష్ట్ర నిర్మాణావశ్యకత కలదంటుందా, అది మనకు Hyderabad యిస్తుందా అనే అనుమానాలు వుండనవసరం లేదని మనవి చేస్తున్నాను. అందుచేత High Power Commission స్థాపన భాషారాష్ట్రాలు నిర్మించాలనే కాని, మరో వుద్దేశ్యం కాదు. భాషారాష్ట్ర నిర్మాణమే దాని ప్రధానోద్దేశ్యమని అందరికి తెలుసు. అటువంటప్పుడు, Hyderabad పట్నంతో అచ్చటి తెలుగు ప్రాంతము ఆంధ్ర దేశములోకి వచ్చి తీరాలని ఎవరు కాదనలేరు. ఇంకొక ప్రధానమైన విషయం, హైదరాబాదులోని ఆంధ్ర ప్రదేశానికి యింకొక ఆంధ్రరాష్ట్రం యేర్పడుతుందా అనేది యేమి ఆధారం లేనిది. అందుచేత హైదరాబాదు ప్రాంతం మనకు తప్పకుండా వచ్చి తీరుతుంది. 1-10-56 నకు మనము విశాలాంధ్ర స్థాపించుకోగలము. విశాలాంధ్ర స్థాపన, Hyderabad ను permanent capital గా పెట్టుకోవచ్చు ననే వుద్దేశ్యంతో రూపొందింది. ఇక్కడ వున్న మిత్రులలో శాసన సభ్యులు కొందరు వెంటనే యిక్కడ permanent capital నిశ్చయించుకోవాలని పట్టు పట్టడంవల్ల యీ తీర్మానం వచ్చింది. అందుచేత permanent capital మధ్యస్థలంలోనే వుండాలని కొందరు పట్టుపట్టవచ్చు. మధ్యస్థలంలో పెట్టుకోవచ్చు కాని, మధ్యస్థలం మనందరకు హైదరాబాద్ వచ్చినప్పుడే. హైదరాబాద్ పోవాలనే నిర్ణయం చేసుకొంటున్నాము కదా. అందుచేత, దీనికే, మధ్యస్థలంలోనే అన్ని హంగులుగల విశాఖపట్టణములో యిది స్థాపించుకోవలసిన అవసరం వుంటుందని నేను మనవిచేస్తున్నాను. ఇది నా తీర్మానం. ముఖ్యంగా భగవంతుని ప్రార్థించుచున్నాను.

వచ్చిందని చెప్పడానికి నేను సందేహించలేదు. అది మనందరికి తెలుసు. మనలో చెప్పా మంది ప్రతిపాదించిన 30, 40 తీర్మానాలు వచ్చినప్పటికి, లాటరీలో యీ తీర్మానమే వచ్చిందంటే, అది కేవలం భగవంతుని సంకల్పమే అని అనుకుంటున్నాను. Communist సోదరులకు భగవంతునిలో నమ్మకం లేకపోయినప్పటికి మనతో యేకీభవించకుండా వుండ లేరు. తరువాత, విశాఖపట్నం యొక్క ప్రాముఖ్యత ముఖ్యంగా, నేను మనవిచేయ నవసరంలేదు. విశాఖపట్టణం ఆంధ్రదేశంలో సహజసౌకర్యాలుగల పట్టణం అని చెప్ప వలసివస్తున్నది. అది అన్నివిధాల అర్హమైనది. అక్కడ వాతావరణం సీతోష్ణస్థితి సుఖప్రదమైనది. అక్కడ ఓడరేవు వుంది. పెద్ద ఆసుపత్రి వుంది. అది సహజంగా అందమైనది. అక్కడ పెద్ద పెద్ద భవనాలువున్నవి. అటువంటి విశాఖపట్నానికి ఆంధ్ర రాజధాని మార్చుకొన్న యెడల, ఆనాడే అది మనమందరము గర్వించగల అంతర్జాతీయ పట్టణంగా అనతికాలంలో రూపొందవచ్చును. హైదరాబాద్ రాజధానిగా వచ్చి నప్పుడు, మనం విశాఖపట్నం వెళ్లవలసిన అవసరంలేదు. వెంటనే Hyderabad తో విశాలాంధ్ర సాధించుకొని విశాలాంధ్రాభ్యుదయాన్ని, మీ అందరి ఐక్యతతో సాధించు కోగలమని నేను హామీ యిస్తున్నాను. అందుచేత, మనం యీనాడు రాజధానిని గూర్చి యింత కలతలు పడి చీలిపోవడంకన్న, శాంతియుత మార్గాన పోవలసిందని నేను మనవి చేస్తున్నాను. మనం యీ రాష్ట్రాన్ని క్రొత్తగా స్థాపించుకొన్నాము. ఇందులో రాజకీయ లాభాలేమీ లేవు. ఈ ప్రధాన కార్యక్రమం మీదనే రాయలసీమయొక్క సర్కారు సోదరులయొక్క ఐక్యత ఆధారపడి వుంది. ఆంధ్రరాష్ట్రం జయప్రదం కావడం మీదనే యితర భాషారాష్ట్రాలు యేర్పడడమనేది ఆధారపడివుంది. ఇతర భాషా రాష్ట్రాలు రావడానికి అవకాశాలు కలగాలంటే వెంటనే మనందరి మధ్య విభేదాలు మరచి పోవాలి. అంతేకాకుండ, ఆంధ్రదేశము దురదృష్టవశాత్తు కొన్నిసంవత్సరములనుంచి మద్రాసు రాష్ట్రములో ఉండిపోవడంచేతను, ఆంధ్రదేశంలో మనము అనుకొన్నంత అభి వృద్ధి ప్రణాళికలు అమలు జరపడానికి వీలులేకుండా పోయింది. మనము రాష్ట్రంకొరకు 40 సంవత్సరములనుంచి కృషిచేసి, తుదకు పొట్టి శ్రీరాములుయొక్క మహాత్యాగమువల్ల రాష్ట్రము సాధించాము. రాష్ట్రమువచ్చిన తరువాత, ప్రజానీకము, తమ కష్టసుఖాలను ఎప్పుడు నెరవేర్చగలరని ఆశతో ఎదురు చూస్తున్నారు. అటువంటప్పుడు, మనలో ఈ వివాదాలు పెట్టుకొని ఈ రాజధానిసమస్యను ప్రతిదినం చర్చించుటకంటే ఈనాడు హైదరా బాదును దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా ఇప్పుడు 3 సంవత్సరములవరకు ఇక్కడనే వుంచి, హైదరాబాదు వచ్చిన వెంటనే హైదరాబాదులో రాజధాని స్థాపించుకొనవచ్చు నని మనవి చేస్తున్నాను. కొందరు దీనిని నమ్మకుండా ఇప్పుడే permanent capital యొక్క పేరు నిర్ధారణ చేయాలని చెప్పడంచేత, అన్నిటికన్నా అనుకూలమైన, మంచి వాతావరణంగల ఇకముందు మనకు International City కావలసియున్న విశాఖపట్టణ మునే మనము రాజధానిగా స్థాపించు కొందామని మీకందరికి మనవి చేస్తున్నాను.

మొట్టమొదట ఈ విషయంలో నేను ఒకటి మాత్రము సోదరసభ్యులకు చెప్పవలసి యున్నది. మొట్టమొదట విశాఖపట్నంలో విశ్వవిద్యాలయం స్థాపించింది రాయలసీమ మిత్రులు, రాయలసీమ నాయకుడు, విద్యావంతుడు, విజ్ఞాని అయిన C. R. రెడ్డిగారు అనే విషయాన్ని మరచిపోకూడదు. ఆయన ఏ స్థలముతో గాని, ఏ ప్రాంతముతో గాని ద్వేషము కలిగి అక్కడ స్థాపించినవాడు కాదు. నిజముగా విశాఖపట్టణముయొక్క వాతా

[Sri L. Lakshmana Das] [30th November 1953

వరణము ఒకసారి చూచినట్లైతే, విశాఖపట్టణం వద్దు అని చెప్పేవారు ఎవరు ఉండరు అని నేను హృదయపూర్వకముగా మనవి చేస్తున్నాను. విశాఖపట్టణంలో ఎంతో మంచి వాతావరణం ఉండడమే కాకుండా, ఎన్నో సౌకర్యాలు ఉన్నాయి. కనుక విశాఖ పట్టణమును శాశ్వతరాజధానిగా చేసుకోవలసిన అవసరము ఎంతో ఉన్నది. కనుక ఈ శాసనసభలో ప్రతిఒక్కరు ఈ సూచనను సహకరించాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ విశ్వవిద్యాలయాన్ని అక్కడ స్థాపించినది రాయలసీమవారు అయితే ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించేటప్పుడు, కొన్ని అభిప్రాయభేదాలు వచ్చాయని చెప్పవచ్చు. కాని అప్పటి పరిస్థితులకు ఇప్పటి పరిస్థితులకును చాలా భేదము ఉన్నది. ఈనాడు రాయలసీమ సోదరులు విశాఖపట్టణం ప్రజలపట్ల మంచి హృదయంకలిగి, వారిని తమ మాదిరిగనే భావిస్తూ, ఈ విశాఖపట్టణాన్ని బలపరచడానికి అంగీకరిస్తున్నారు. ఈనాడు ముఖ్యంగా రాజధాని యొక్క నిర్ణయం చేసుకొనేటప్పుడు, అటువైపున ఉన్న విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలవారున్ను, ఇటువైపున ఉన్న రాయలసీమ వారున్ను ఈ రాజధాని ఎక్కడ ఉండాలని నిర్ణయం చేయడం మంచిదని భావిస్తున్నాను. ఎందుకంటే ఇప్పుడు విశాఖపట్నం రాజధాని అయితే దూరము అనేది రాయలసీమవారికేగాని, గుంటూరు జిల్లాకు, మధ్య జిల్లాలవారికి కాదని మనవిచేస్తున్నాను. వారికి ఎటువైపు పోవలసినా రెండు వందలమైళ్ళు పోవలసి యుంటుంది. అందుచేత, మేము, రాయలసీమవారు ఏకీభవించి ఒక నిర్ణయానికి వచ్చినప్పుడు మీరుకూడ మంచి హృదయంతో దీనిని అంగీకరించాలని మనవి చేస్తున్నాను. తరువాత ఇంకొక ముఖ్యమైన విషయమును మనము గమనించవలసియున్నది. శాశ్వతరాజధాని ఎక్కడ నిర్మించాలి అనేటప్పుడు, దానికి అనేకమైన అవకాశాలు, హంగులు ఉండవలసిన అవసరమున్నది. పూర్వము ఒకరాజధానిని నిర్ణయించుకొనేటప్పుడు, అక్కడ శత్రువుల భయములేకుండా, అక్కడ ఏ విధమైన సౌకర్యాలుండాలనే దాన్ని వారు నిర్ణయం చేసుకొనేవాళ్లు. అందుచేతనే ఇటువంటి నిర్ణయం చేసుకునేటప్పుడు, మాప్రాంతమా, మీ ప్రాంతమా అనే ప్రాంతీయ విభేదాలు, తదితర అభిప్రాయ భేదాలు కలిగియుండ కూడదు. మరియు అన్ని ప్రాంతాలకు, అక్కడక్కడ, సౌకర్యమైనటువంటి ఆఫీసులు పెట్టుకొనడానికి వీలగు కార్యక్రమంతో అందరు కలసి మెలసి, ఒకరినొకరు అర్థం చేసుకొనడానికి అనుకూలంగా, ఆ ప్రాంతమునుండి ఈప్రాంతమునకు, ఈప్రాంతమునుండి ఆ ప్రాంతమునకు ఆ యా ప్రజలు వెళ్ళగలిగిననాడే, ఒకరిపైన ఒకరికి నమ్మకం కలగడానికి, అవకాశముంటుంది. ఒక్కొక్క ప్రాంతములోను కొన్ని కొన్ని ఆఫీసులు పెట్టుకొనడానికి అవకాశమున్న ఈ పరిస్థితులలో మనమందరం విభేదాలు కల్పించుకోకుండా, అందరు ఏకగ్రీవంగా ఈ నాడు ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లైతే, దేశములో ఈనాడు చెలరేగిన ఈ ప్రచారము, ఈ అలజడి తొలగి, శాంతియుత పరిస్థితులు ఏర్పడుతాయి. ఆలాంటి పరిస్థితులలో మనము ప్రభుత్వంపైన వొత్తిడి తీసుకొని వచ్చి, దేశానికి కావలసిన ముఖ్యమైన నీటివసతులు, ఇంక ఇతర అభివృద్ధి ప్రణాళికలు చేసుకోడానికి అవకాశము ఉంటుంది. ఒరిస్సారాష్ట్రము స్థాపించిన తరువాత, తాత్కాలికంగా రాజధాని, కటక్‌లో 12, 13 సంవత్సరాలు ఉండవలసి వచ్చిన సంగతి మనము మరచిపోకూడదు. శాశ్వత రాజధానిని వెంటనే నిర్మించాలి అని అనవచ్చుగాని, కోట్లకొలది రూపాయలు దానికొరకు ఖర్చు చేయవలసి ఉంటుంది. అందుచేత శాశ్వత రాజధాని విషయాన్ని ఎక్కువ వత్తిడి చేయకుండా మనకు సులువుగా కనిపిస్తున్న ఆఫీ

30th November 1953] [Sri L. Lakshmana Das]

సమస్యలకు ప్రాముఖ్యతనిచ్చి, ఆ సమస్యలను పరిష్కరించడానికి అందరు తోడ్పడవలసిందని మనవి చేస్తున్నాను. మన ఈ శాసనసభ సామాన్యమైనది కాదు. దీనికి ప్రాముఖ్యత ఉన్నది. దీనియొక్క భవిష్యత్తు కార్యక్రమము, దీనియొక్క జయాపజయములు ముందు భారతదేశములో, భాషాప్రయుక్త రాష్ట్రములు ఏర్పడటానికి పునాదులుగాఉంటాయి. అందుచేతనే మనయొక్క ప్రతిఒక్కరి మీదను, ప్రతిఒక్క తీర్మానంపైనను, మన మాటలలోని ప్రతిమాటమీదను, మనయొక్క భవిష్యత్తేకాకుండా, భారతదేశములోని, తక్కిన భాషాప్రయుక్త రాష్ట్రాల భవిష్యత్తుకూడ ఆధారపడి యుంటుంది. అందుచేతనే, మన అభిప్రాయభేదాలు, పార్టీయొక్క సిద్ధాంతాలు ఏ విధముగా ఉన్నప్పటికి, కనీసము ఈ మూడేళ్లపాటైనా ఈ శాసనసభలో ప్రతిఒక్కరు ఒకే మాటమీద నడుచుకొన్నట్లైతే మన ప్రభుత్వంచేత, మనకు కావలసినకార్యాలు చేయించుకొనడానికి అవకాశాలుంటాయి. కనుక కర్నూలులో తాత్కాలిక రాజధానిని మూడు సంవత్సరాలు ఉంచితే మంచిదని నేను భావిస్తున్నాను. అంతేకాకుండా, ముఖ్యంగా, ఏనాడో, ఏపరిస్థితులలోనో, సర్కారు జిల్లాలకు, రాయలసీమ జిల్లాలకు అభిప్రాయభేదాలు ఏర్పడినాయి. ఆకారణంచేత, క్రిందటి సమావేశమున అనగా జూన్ 5వ తేదీన ప్రజాస్వామిక శక్తులన్నీ కలసి కర్నూలు రాజధాని స్థాపించినట్లైతే రాయలసీమ వాసులతో, ఒకవిధమైన మంచి సంబంధము కలుగచేయడానికి అవకాశము ఉంటుందని, వారికి ఒక ఆశకల్పించవచ్చుననియు వారితో మన సంబంధబాంధవ్యాలు కలిగించుకొని, పూర్వపు విరోధాలను తొలగించుకొనే ఉద్దేశ్యంతో, 5 దినాలు దీర్ఘంగా చర్చించి, నిర్ణయించుకొని, ఈ పట్టణానికి వచ్చాము. ఇక్కడికివచ్చి, 1 నెల 15 రోజులు కాకమునుపే ఇక్కడనుండి రాజధానిని తరలించడానికి ప్రయత్నించడం మంచిదిగాదని మనవిచేస్తున్నాను. అది మన స్నేహితానికి సహాకరించక పోవడమే కాకుండా, అభిప్రాయ భేదములు పెరగడానికి అవకాశము ఏర్పడుతుంది. రాయలసీమ వారుకూడ మనసోదరులే. ఎప్పుడూ కరువుకాటకాలతో బాధపడుతున్నటువంటి మనసోదరులకు తప్పకుండా సహాయం చేయవలసిన బాధ్యత మనపై యున్నది. మనమందరము ఇక్కడికివచ్చి, ఇక్కడున్నటువంటి ప్రత్యేక పరిస్థితులను గమనించవలసి యున్నది. ఇటీవల నేను కాళహస్త్రికి వెళ్లినప్పుడు ఆ ప్రాంతములో కొన్ని కొన్నిగ్రామాలకువెళ్లి అక్కడి పరిస్థితులను చూచాను. ఆ ప్రజలనుచూచి నాకు జాలివేసింది. వారియొక్క కష్టాలు చూస్తూయుంటే నాకట్టె కంటిలో నీరువచ్చింది. వాళ్ల పరిస్థితులను గురించి వాళ్లతో చర్చించినప్పుడు, ఆ సామాన్యమైన కూలీలు, అక్కడున్నటువంటి ధనవంతులపట్ల, భూస్వాములపట్ల చూపుతున్నటువంటిభ్రమ, అభిమానము చూస్తూయుంటే, చాలా విచారము వేస్తూయుండేది. ఇంకా ఆ కూలీలు సంపాదించుకొనే 10, 5 రూపాయాలలో ఆ ధనవంతులకు అప్పుడప్పుడు 2, 3 రూపాయలు అప్పుకూడా ఇచ్చేవారని చెప్పుతూయుంటే, చాలా విచారించాను. అందుచేత, గత 7, 8 సంవత్సరముల నుంచి కరువు కాటకాలతో బాధపడుతున్నటువంటి రాయలసీమ సోదరులకు, ఒక ధైర్యము, ఉత్సాహము కలిగించడానికి ఈనాడు మూడు సంవత్సరములవరకు తాత్కాలికంగా రాజధాని ఇక్కడే ఉండేటట్లు ఏర్పాటుచేసి, వారిని గౌరవించి, వారిలో నమ్మకము కలుగచేస్తామని మనవిచేస్తున్నాను. వారుకూడ కనీసము తాత్కాలిక రాజధాని అని మాత్రమే కోరుచున్నారు. ఈతాత్కాలిక రాజధాని అయినతరువాత హైదరాబాద్ వస్తే ఇక్కడనుంచి తీసుకుపోవచ్చునని చెప్పారు. హైదరాబాద్ వచ్చి

నపుడు మన మక్కడ శాశ్వతరాజధానిని, నిర్ణయించుకోవచ్చునని ఏకగ్రీవముగా అందరు ఒప్పుకుంటున్నప్పుడు, ఈ కొద్దిరోజులలోనే యిక్కడనుంచి మరొకచోటికి శాశ్వత రాజధానిని నిర్ణయించ వలసిన అవసరము నాకు కనబడటములేదు. ఐతే దీన్నిగురించి ప్రజలు చేసే ఆందోళన ఫలితముగా, శాశ్వత రాజధాని నిర్ణయము చేయాలని యీ తీర్మానము తేవలసిన అవసరము వచ్చింది. కాబట్టి నేను యీ తీర్మానమును తెచ్చాను. ఈ తీర్మానము ఫలితంగా ఆంధ్రులలోవున్న వివిధ పక్షాలకువున్న విభేదాలు తగవులు తీరిపోగలవని ఆశిస్తున్నాను. ఇందుకు మీ అందరి సహకారము కావలసివున్నది. ఈ శాశ్వత రాజధాని విషయము మన ఆంధ్రులందరికి ప్రధానమైన సమస్య గనుక, దీన్నిగురించి నేను చెప్పిన కారణములను మనస్సులో పెట్టుకొని, విశాఖపట్టణమునే మనకు శాశ్వత రాజధానిగా నిర్ణయించమని మనవి చేయుచున్నాను. కాబట్టి రాబోవు మూడేండ్లలోను మన ఆంధ్రప్రభుత్వం స్థిరపడి, తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరపటానికి వీలుగా వుండగలందులకు యీ రాజధానిని యిక్కడ కర్నూలులోనే వుంచి, తరువాత మనము హైదరాబాదు, విశాలాంధ్రకొరకు శాయశక్తులా ప్రయత్నించి, అప్పుడు అవి మనకు రావనే నమ్మకం కలిగినప్పుడు మనము, విశాఖపట్టణమునకు తరలించవచ్చును.

Mr. SPEAKER :—ఇదివరకు చాలాసార్లు యీ విషయముమీద చర్చజరిగింది. అయినప్పుడు మరల యీ విషయముమీదనే తీర్మానము వచ్చిందికాబట్టి మాట్లాడటానికి అవకాశము మీకు యివ్వక తప్పనిసరి అయింది. అవకాశము యిస్తున్నాము అనుకోండి. అయినను, మనకువున్న టైములో యీచర్చ ముగించవలసి యున్నది గనుక, చాలామంది సభ్యులు మాట్లాడవలసి యున్నందున ప్రతిసభ్యునకు పదినిమిషములకన్న యివ్వజాలను. సభ్యులందరు యీ విషయము గుర్తించ గోరుతున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU :—అధ్యక్షా, ఈ తీర్మానము మీదవచ్చిన సవరణలన్నియు ప్రతిపాదింపజేస్తే, తీర్మానము, సవరణలు అన్నియు చర్చించుటకు అవకాశము వుంటుంది. అందువల్ల ఈ సవరణలమీద చర్చ ఆరంభించ గలందులకు సభ్యులకు అవకాశ మివ్వవలని మిమ్ములను కోరుతున్నాను.

Mr. SPEAKER :— The hon. Member Mr. Lakshmana Das will continue his speech.

Sri L. LAKSHMANA DAS:—కాబట్టి యీ శాశ్వత రాజధాని స్థలనిర్ణయము ఆంధ్రులందరికీ అతి ముఖ్యమైన సమస్యగనుక, నేను చెప్పిన కారణములను దృష్టిలో పెట్టుకొని, నాయొక్క తీర్మానమును సభ్యులందరు ఏకగ్రీవముగా ఆమోదించమని విజ్ఞప్తి చేస్తూ, యింతటితో విరమిస్తున్నాను.

Sri B. KRISHNAMURTHY RAO :—అధ్యక్షా ! ఈ తీర్మానాన్ని నేను బలపరుస్తూ, నా అభిప్రాయాలు నేను చెప్పదలచుకున్నాను. గత జూన్ మాసము 1 వ తేదీనుండి 6 వ తేదీవరకు మనము నిర్ణయించినది తాత్కాలిక రాజధానిగాని, శాశ్వత రాజధానిగాదు. ఆనాడు ఆ నిర్ణయము, తాత్కాలిక రాజధాని కర్నూలు అని నిర్ణయించటానికి [illegible] ఉన్నవి. రాయలసీమవారికి [illegible]

కోస్తా జిల్లాలవారిపైన వున్నటువంటి అపోహలను తీర్చటానికి మనము రాష్ట్రోద్యమము పదకొండు జిల్లాలతోనే గాకుండా విశాలాంధ్ర స్థాపన అవసరము కాబట్టి, విశాలాంధ్ర స్థాపనకు కావలసినటువంటి వుద్యమానికి ఒక్కమాటమీద నడచుకోవటానికి యీ విధంగా రెండు పక్షాలవారికిని, అక్కడ తెలంగాణాలోవున్న ప్రజలకు, యిక్కడ రాయలసీమలోవున్న ప్రజలకు, యితర ప్రజానీకమునకు కర్నూలులో తాత్కాలిక రాజధానిని ఏకగ్రీవముగా నిర్ణయించుకున్నాము అని చెప్పడానికి, మన శాశ్వత రాజధాని హైదరాబాదేనని చెప్పడానికి, వీలుగా నిర్ణయించుకున్నాము. ఐతే శాసనసభలో ఆనాటినుంచి యీనాటివరకు, శాశ్వత రాజధానిని ఏర్పాటు చేయలేదనే వుద్దేశము మన 140 మంది సభ్యులలో చాలమందికి వున్న కారణముచేత యీనాడు ప్రత్యేకముగా ఒక అనధికార తీర్మానాన్ని తెచ్చి శాసనసభముందు పెట్టాము. కనుక యీనాడు మనము నిర్ణయించవలసిన సమస్య రెండు విధములుగా నిర్ణయించవలసి వచ్చింది. అందు కని మనము యీ రాజధానికి శాశ్వత రాజధాని నిర్ణయించాలనో లేక మనము ముందు నెలకొల్పడానికి ఒకటి వున్నప్పుడు తెలంగాణా ప్రజలను మన అధికారములోకి తీసు కోవడానికి వాళ్ళ సహకారముగూడ తీసికోవాలనే దృక్పథములో మనము యిప్పుడు యీ నిర్ణయము చేయవలసిన అవసరమున్నది. ఈనాడు యీ మెజారిటీ సభ్యుల అభి ప్రాయము ప్రకారము శాశ్వత రాజధాని నగరము ఏర్పాటుచేయాలనే ఉద్దేశము మన సభ్యులకు వున్న కారణముచేత యిప్పుడు నిర్ణయించవలసి వచ్చింది. ఐతే భాషారాష్ట్ర సిద్ధాంతాలప్రకారము, యావద్భారతదేశములో భాషారాష్ట్రాలు యేర్పరచుటకు కేంద్ర ప్రభుత్వము ఒక నిర్ణయానికి రాబోతున్నది అనే సమయములో పూర్తిగా ప్రజానీకానికి మనము నమ్మకము కలిగించటానికి వీలుగా మనము యిప్పుడు ఒక తీర్మానము చేయవలసి వుంటుంది. రాయలసీమవారిపై మనకు, మనపైన వారికి అభిమాన మున్నందువల్ల యిప్పుడు వాల్తేరు (విశాఖపట్టణము) శాశ్వత రాజధానిగా చేయుటకు నిర్ణయము చేయవలసి వుంటుంది. దేశరక్షణరీత్యా రాజధానిని ఇప్పుడు శాశ్వత రాజధానిగా నిర్ణయించవలసిన సమయము వచ్చింది. కనుక నా అభిప్రాయము నేను, విశాఖపట్టణము బాగుండునని చెప్పుచున్నాను. ఎందుకంటే రాష్ట్రమునకుగాని, దేశమునకుగాని, సంబంధించినటువంటి ముఖ్యమైన సమస్య యిది. ముఖ్యపట్టణము నిర్ణయించేటందుకు అనేక కారణములు పరిశీ లించవలసియున్నది. ముఖ్యంగా దేశరక్షణకుగాను, సముద్రమునకు దగ్గరగా ఉండటము మంచిది. విశాఖపట్టణము అన్నివిధాల సౌకర్యముగా నుండునని నేను యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ముఖ్య పట్టణముయొక్క సమస్య మన శాసనసభ్యులు 140 మందికే కాదు. దేశములోని ఆంధ్ర ప్రజలందరికి సంబంధించిన సమస్యయే. ప్రజలలో యేమైన అపోహలు వుంటే మనము యిప్పుడు లెక్కలోకి తీసుకోకూడదు. ఈ రాజధాని నగర మనేది ప్రజా రక్షణకు సంబంధించిన సమస్య గనుక విశాఖపట్టణమును మనము ఏకగ్రీవముగా నిర్ణయించుకుందాము అంటున్నాను. నా అభిప్రాయముతో చాలా మంది ఏకీభవించకపోవచ్చు. దేశ రక్షణరీత్యా యిది మనకు ముఖ్యమైన విషయము. కేంద్ర ప్రభుత్వం యిందుకు సుముఖంగా వుంటుంది. కాని శాశ్వత రాజధాని నగరము నిర్ణయించటము విషయములో ప్రజల రక్షణదృష్ట్యా, ఆర్థికాభివృద్ధి దృష్ట్యా, రాజకీయ దృక్పథముతో కాకుండా రక్షణ దృక్పథముతో చేసుకోటము ఉత్త మము. అందువల్ల, నేను విశాఖపట్టణమును బలపరుస్తున్నాను. కాని ముఖ్య పట్టణము

ఒకటే ముఖ్యమైన కారణముగా చెప్పుటలేదు. అనేక యితర కారణములు, సౌకర్యములు వుండుటవల్ల నేను యీ పట్టణమును బలపరుస్తున్నాను. రాజధాని విషయములో తొందరపడి ముందు వెనుకలు ఆలోచించకుండా నిర్ణయించినట్లైతే అది దేశమునకు క్షేమకరముకాదు. హైదరాబాద్ నగరము మనకు రాజధాని నగరముగ సంపాదించవలెననే ఉద్దేశ్యము నాకు యెంతయో గలదు. మూడు సంవత్సరములలోగా, మనకు విశాలాంధ్ర లభించకపోతే, మనకు యీ విధంగా నిర్ణయించుకోవటము అవసరమనే దృక్పథముతో, విశాఖపట్టణములో రాజధానిని యేర్పాటుచేయుటకు నేను సమ్మతిస్తున్నాను. శాశ్వత రాజధానిని నిర్ణయించే విషయములో ఆంధ్రదేశములో ముఖ్య పట్టణమునకు కావలసిన సౌకర్యములు ఒక్క విశాఖపట్టణమునకు తప్ప మరొక పట్టణమునకు లేవు. ఆ పరిస్థితులనుబట్టి ఇక్కడ రాజధానిఉంటే మన దేశాన్ని రక్షించుకోడానికి వీలవుతుంది (నవ్వు). ఇక్కడ తాత్కాలిక రాజధాని ఉన్న కారణంచేత, ఈ ప్రదేశం అభివృద్ధి కావటానికి వీలుంటుంది. ఇంతవరకూ రాయలసీమలో అభివృద్ధి ఐన నగరం ఒకటికూడా లేదు. ఈనాడు రాజధాని ఏర్పడిన కారణంచేత ఇది పెద్ద నగరంగా అభివృద్ధి పొందుటకు అవకాశం ఏర్పడింది. మొదటి సోపానంగా తాత్కాలిక రాజధాని ఇచ్చారు. శాశ్వత రాజధానికాదని కర్నూలు పౌరులకు చెప్పాము. మన రెండు దృక్పథాలూ విశాలాంధ్ర స్థాపనకు అనుగుణంగా ఉండాలని మనవి చేస్తున్నాను. ఒకరితో ఒకరు రహస్య సంభాషణలు జరిపి పన్నాగాలకు లోనుకాకుండా, రేపు నిర్ణయించబోయే శాశ్వత రాజధానికి అన్ని హంగులతో అనుకూలంగా ఉండాలనే దృక్పథంతో వ్యవహరిస్తారని నమ్ముతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులవారికి వందనాలర్పిస్తూ విరమిస్తున్నాను

Mr. SPEAKER :— ఈ తీర్మానానికి సవరణ పంపారు. Subject వారీగా తీర్మానాలు arrange చేసి cyclostyle చేయించి సభ్యులకు పంపినాం. ఈ amendment లను వరసగా move చేసి వదలివేస్తే, resolution మీద కాని amendment ల మీద కాని సభ్యులు చర్చ చేస్తారు. మూడు గంటల తర్వాత వానిపై ఓటింగు తీసుకుందాం. సవరణలు నాలుగయిదు రకాలుగా ఉన్నాయి. ఈ capital locate చేయవలసిన పట్టణాన్ని బట్టిగాని టైమును బట్టిగాని amendments ను classify చేశాం. ఈ subject మీద ఇది వఱకు వాదోప వాదాలు జరిగి ఉన్నాయి. మదరాసు ఎసెంబ్లీలో రెండుసార్లు చర్చజరిగింది. Governor గారి speech మీదకూడ amendment లు withdraw చేసుకొనే వఱకూ రెండురోజులు చర్చ జరిగింది. నేను సభ్యులకు సూచించేదేమిటంటే ఒక్కొక్క సభ్యుడు 5 నిముషాలకు మించకుండా మాట్లాడే వారందఱకూ అవకాశం ఇస్తామని అనుకుంటున్నాను. ఇప్పుడు amendment లు move చేస్తారు.

Sri N. V. L. NARASIMHA RAO :— ఈ amendment లు తయారు కాగితాలరూపంగా circulate చేశారు. నేను notice ఇచ్చిన amendment ఇందులో కనపించటం లేదు.

Mr. SPEAKER :— ఆఫీసులో ఇచ్చారు, చూస్తాను. మిగిలిన amendment లు కానివ్వండి; first amendment శ్రీ K. వెంకటనారాయణ గారిది.

30th November 1953]

Sri K. VENKATANARAYANA DORA :—Sir, I move: For the word and figures "1st October 1955", substitute the word and figures "1st April 1954", and *add* at the end the words "and that the Government should take immediate steps for making necessary arrangements in this behalf."

The amendment was duly seconded.

లక్ష్మణదాసుగారు ప్రతిపాదించిన తీర్మానంలో 1956 సంవత్సరం బదులు 1954 April అని చదవాలి. తీర్మానం ఆఖరున ఈ సందర్భంలో ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

Sri ASI NILADRIRAO REDDI :—Sir, I move: For the words and figures "1st October 1956," substitute the words and figures "1st October 1954."

The amendment was duly seconded.

శ్రీ లక్ష్మణదాసుగారు తెచ్చినదానిలో 1st October 1956 కు బదులు 1st October 1954 అని సవరణ move చేస్తున్నాను.

Sri R. LAKSHMINARASIMHAM DORA :—Sir, I move: For the words and figures "1st October 1956", substitute the words and figures "1st April 1956".

The amendment was duly seconded.

Sri N. RAMABHADRA RAJU :—Sir, I move: For the figures and words "1st October 1956 and thereafter" substitute the figures and words "1st April 1956" "and, and if by that date the question of integration of the Telugu districts of Hyderabad State with Andhra State having Hyderabad as its capital is not settled".

The amendment was duly seconded.

Sri Y. V. KRISHNA RAO :— Sir, I move: For the words and figures "1st October 1956 and thereafter" substitute the figures and words "1st April 1956 and if by that date the question of integration of the Telugu districts of Hyderabad with Andhra State is not settled".

The amendment was duly seconded.

Sri K. VENKATANARAYANA DORA :— ఇద్దరు మెంబర్లు ఒకే amendment ఇచ్చినప్పుడు ఒకరు propose చేసిన amendment మరొకరు second చేయవచ్చునా? తమరు ruling ఇవ్వాలి.

Mr. SPEAKER :—Yes, Yes.

Sri M. VENKATASUBBA REDDI :—Delete the word "temporary" occurring before the word "Capital" in the second line, also, the words and figures "till 1st October 1956. . . . . . . . Andhra State".

The amendment was duly seconded.

[30th November 1953

Sri C. SUBBARAYUDU:—Sir, I move: Delete the following words occuring in the main resolution:

(1) 'temporary'

(2) 'till 1st October 1956'

(3) 'thereafter'

(4) 'permanent'; and substitute the words 'summer' in the place of 'permanent'.

The amendment was duly seconded.

Sri V. CHIDANANDAM:—Sir, I move: For the words "1st October 1956 and thereafter Visakhapatnam be made the permanent capital of the Andhra State", substitute the words "Visala Andhra is formed".

The amendment was duly seconded.

Sri T. NAGI REDDI:—Sir, I move: For all the words occurring after the word "Government" substitute the following "that all offices in Madras belonging to Andhra Government be shifted to Guntur - Vijayawada towns before 1st January 1954 and that the capital of Andhra be located at Guntur-Vijayawada area as early as possible and in any case not later than 1st April 1954."

The amendment was duly seconded.

Sri M. HANUMANTHA RAO:—Sir, I move: For the words "that the . . . . Andhra State" substitute the following:

"that the capital of Andhra State be located at Guntur-Vijayawada area as early as possible before 1st April 1954'.

The amendment was duly seconded.

Sri T. POTHA RAJU:—Sir, I move: Add the following at the end of the above amendment: "that all offices of the Andhra Government that are at present in Madras be shifted from Madras to Guntur-Vijayawada before January 1954."

The amendment was duly seconded.

Sri M. VEERABHADRAM:—Sir, I move: For the words and figures "October 1956. . . . . . . . Andhra State" substitute the words and figures "April 1954 and thereafter Vijayawada - Guntur be made the permanent capital of the Andhra State".

The amendment was duly seconded.

Sri M. RAJESWARA RAO:—Sir, I move: For the words and figures "1st October 1956" substitute the figures and words "31st March 1954" and for the words "thereafter Visakhapatnam" substitute the figures and words "from 1st April 1954 the Guntur-Vijayawada area."

Sri D. DASARATHARAMAYYA:—Sir, I second it.

30th November 1953]

Sri VAVILALA GOPALAKRISHNIAH:—Sir, I move: For the words and figures "1st October 1956" substitute the words and figures "1st April 1954" and for the word "Visakhapatnam" substitute the word 'Guntur-Vijayawada', and add at the end the following:

"and shift all the Andhra State offices to Guntur-Vijayawada before 1st January 1954".

The amendment was duly seconded.

Sri K. RANGA RAO:—Sir, I move: For the words "the temporary ....... Andhra State", substitute the following:

"Guntur be the capital of the Andhra State before 1st April 1954 and that arrangements be made to shift the offices of the Andhra State now located in Madras to Guntur before December 1953 and that further expenditure on the development of the temporary capital at Kurnool be discontinued".

The amendment was duly seconded.

Sri P. PUNDARIKAKSHACHARYULU:—Sir, I move: For the words "the temporary capital ...... Andhra State", substitute the following: "the permanent capital of the Andhra State be located in the area comprising Guntur and Vijayawada as soon as it is practicable, in any case, not later than 1st April 1954 and that immediate steps be taken for the shifting of the Andhra Government offices at Madras to the area aforesaid and that necessary funds be provided for the above purposes and that no further expenditure be incurred on buildings etc. at Kurnool, the temporary capital".

The amendment was duly seconded.

Sri M. RAJESWARA RAO:—Sir, I move: For the figures and words "1st October 1956", substitute the figures and words "30th September 1954" and for the words "thereafter Visakhapatnam", substitute the words and figures "from 1st October 1954 the Guntur-Vijayawada area".

Sri A. VENKATASUBRAMANIAM:—Sir, I second it.

Sri M. RAJESWARA RAO:—Sir, I move: For the words "that the temporary capital of the Andhra State be retained at Kurnool till 1st October 1956 and thereafter Visakhapatnam be made the permanent capital of the Andhra State", substitute the words "that the permanent capital of the Andhra State, i. e., the seat of the Governor, the Legislature, the Secretariat and the offices of the various heads of departments be established in the Guntur-Vijayawada area as early as possible, in any case, not later than 1st October 1954, and that the Andhra Government offices now functioning at Madras be shifted to Guntur-Vijayawada towns immediately".

The amendment was duly seconded.

[30th November 1953

Sri K. V. S. PADMANABHA RAJU:—Sir, I move: For the words "that the temporary capital of the Andhra State be retained at Kurnool till 1st October 1956 and thereafter Visakhapatnam be made the permanent capital of the Andhra State", substitute the words "that the capital of the Andhra State be located at Vijayawada-Guntur by 1st April 1955, without prejudice to the formation of Visala Andhra with Hyderabad as its capital, and that the Government to report to this Hon'ble House by October 1954 the progress made by them in the direction of shifting the capital".

Sri G. SURYANARAYANA:—I second it, Sir.

Sri S. VEMAIAH:—Sir, I move: For the words and figures "1st October 1956", substitute the words and figures "1st April 1954" and for the word "Visakhapatnam" substitute the word "Nellore".

The amendment was duly seconded.

Sri V. CHIDANANDAM:—Sir, I move: Delete the word "temporary" and all the words from "till . . . . . . . . . . . . . . . . of the Andhra State."

The amendment was duly seconded.

11-30 a.m. Sri C.V.K. RAO:—Sir, on a point of order. ఇక్కడ శాసనసభ proceedings జరుగుతున్నప్పుడు శాసనసభ బంట్రోతు ద్వారా స్థానిక Municipal Council Chairman గారు ఇచ్చిన notice ఒకటి ఇక్కడ circulate చేస్తున్నారు. అందులో ఈ శాసనసభలో సభ్యులు శ్రీబాగ్ ఒడంబడిక గురించి ఇట్టిచర్చ జరుపకూడదని తెలియ చేయబడింది. అట్టిదానివల్ల సభ్యుల privileges కు భంగకరం కనుక రక్షించమని మీ direction కోరుతున్నాను.

Sri K. RAJAGOPALA RAO:—మీకు తెలిస్తే పంచిపెట్టరు. తెలియకుండా పంచిపెడుతుంటే చర్యతీసుకోవాలి అని కోరుతున్నాను.

Sri V. CHIDANANDAM:—శ్రీబాగు ఒడంబడికను అమితంగా సమర్థించే వాళ్లలో నేనొకణ్ణి. నాకు ఎవ్వరూ ఇవ్వలేదేమని అడుగుతున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNIAH:—మనం ఆంధ్ర రాష్ట్రంలో వున్నాం. హైదరాబాదులో రాజధాని వుండాలి అనే సవరణను అంగీకరించడానికి వీలు వుంటుందా constitutional గా అని point of information అడుగుతున్నాను.

Mr. SPEAKER:—rules చూసి amendments సరిగా వున్నాయో, లేవో చెబుతాను.

Sri N. V. L. NARASIMHA RAO:—[illegible] ఏమి చెబుతున్నారు?

Mr. SPEAKER:—మీ Amendment move చేయండి అని [illegible]ను.

30th November 1953]

Sri N. V. L. NARASIMHA RAO:—మొన్నటి రోజున Chief Minister గారు ఒక statement సెలవు ఇచ్చారు. అందులో తాత్కాలిక రాజధాని ఇక్కడవుండడానికి మూడు సంవత్సరాలు గడువు చెప్పారు. ఇక్కడ ఉపపాదించిన తీర్మానానికి సవరణ ఒకటి పంపించాను. అది గైరు విలియా ఐనట్లుంది. నా amendment ఇది, అక్టోబరు 1, 1956 కు బదులుగా 1?55 April వుంచి, తరువాత విశాఖపట్నం అన్నదానికి బదులుగా Guntur Vijayawada area as stated in the Wanchoo's report అని. దీని విశేషం ఏమిటంటే గుంటూరు విజయవాడ అంటే విజయవాడలో పెట్టవచ్చును. వాంఛూగారు సూచించిన గుంటూరు విజయవాడ ప్రదేశమని నేను సూచించేది. ఇంకా కొంచెం add చేయాలి. without prejudice to the appointment of the High Power Commission and its resolutions. High Power Commission వచ్చి వారు ఇచ్చే నిర్ణయాలవల్ల ఫలితాలకు నష్టంలేకుండా ఉండడానికి ఇది అలా మార్చాలి అని మనవి చేస్తున్నాను.

Sri Pragada Kotaiah :—Sir, I second it.

Sri N. V. L. NARASIMHA RAO:—Sir I move, *For* the words and figures "1st October, 1956," *substitute* the words and figures "the year 1955," and for the words "Visakhapatnam," substitute the words, "Guntur - Vijayawada area, as the case may be, and as stated in Mr. Wanchoo's report without prejudice to the appointment of High Power Commission and its results."

Sri PRAGADA KOTAIAH:—Sir, I second it.

Mr. SPEAKER:—All the amendments have been formally moved and seconded. Regarding the amendment of Sri Chidanandam : namely,

"For the word "Visakhapatnam" substitute the word "Hyderabad" I rule it out of order. The other amendments are in order and discussion will now go on the main resolution and also on the amendments. As I already said discussion regarding the location of the temporary and permanent capital has been discussed more than once before and so there has been already a lot of discussion on this subject and therefore enough time had already been spent over this subject. I therefore suggest that each Member will finish his speech in five minutes so that more Members may have a chance to speak.

Sri G. ANJANEYULU:—తెలుగులోకూడ చెప్పాలండి. 11-4[illegible] a.m.

Mr. SPEAKER :—ఇదివరకు అంతకుముందు నేను చెప్పింది తెలుగులో చెప్ప వలసినదని కొందరు సభ్యులు కోరారు. అందువల్ల తెలుపుతున్నాను. చెప్పేదేమిటంటే ఇది (temporary capital) తాత్కాలిక రాజధాని ఎక్కడ పెట్టాలి, శాశ్వతరాజధాని ఎక్కడ పెట్టాలి అన్న ప్రశ్నను గురించి ఇదివరలో చాలా చర్చ జరిగింది. [illegible]

30th November 1953] [Mr. Speaker]

అసెంబ్లీలో జూన్ నెలలో ఒకసారి జూలై నెలలో ఒకసారి జరిగింది. మళ్ళా గవర్నరు గారి Address సవరణలమీద గత 2, 3 రోజులు యీ విషయంమీద చర్చజరిగిన తరువాత non-official తీర్మానంద్వారా నిర్ణయం తీసుకోవలెను అనుకున్నాం. ఈ రోజు non-official రోజుగా తీర్మానించుకొని మనం యీ సవరణలు, యీ తీర్మానం సభవారి ముందుపెట్టాం. యీవిషయంపై చర్చజరిగింది కాబట్టి ప్రతి speaker 5 నిముషాలు మాత్రం తీసుకొని ముగించినట్లయితే ఎక్కువ సభ్యులు మాట్లాడ్డానికి అవకాశం వుంటుంది.

Sri VAVILALA GOPALAKRISHNIAH :—Voting ఎప్పుడు తీసుకుంటారు ?

Mr. SPEAKER:—Voting 3 గంటల తరువాత సుమారు 4 గంటలకు.

Sri VAVILALA GOPALAKRISHNIAH :—Time fix చేస్తే బాగుంటుంది.

Sri R. SIDDANNA GOWD:—Time definite గా చెప్పండి.

Mr. SPEAKER:— సాయంత్రం 4 గంటలకు చర్చ ముగిసినతరువాత. మధ్యాహ్నం 3 గంటల తరువాత సమావేశమైనప్పుడు చెబుతాను.

Sri VAVILALA GOPALAKRISHNIAH :—Voting మూడింటికి తీసుకుంటే బాగుంటుంది.

Mr. SPEAKER:— 4 గంటలు సరైన time. అవసరమైతే అరగంటసేపు పొడిగించడానికి వీలుంటుంది.

* Sri M. RAJESWARA RAO:—ఈ రాజధాని నిర్ణయవిషయంలో యిదివరకు కావలసినంత చర్చ జరిగింది. ప్రత్యేకంగా దీనిని విస్తరించి చెప్పనవసరములేదు. అయినప్పటికీ శ్రీ లక్ష్మణదాసుగారు ప్రతిపాదించిన యీ తీర్మానం విషయంలో అభిప్రాయభేదం వున్నదని చెప్పవలసి వచ్చింది. ఒకవైపు "విశాలాంధ్ర ఏర్పడి, దానికి హైదరాబాదు capital అయి తీరుతుంది కాబట్టి యిప్పుడే వేరే permanent capitalను నిర్ణయం చేయవలసిన అవసరంలేదు," అని చెబుతూనే 3 సంవత్సరాలనంతరం విశాఖపట్టణంలో శాశ్వత రాజధాని ఏర్పాటు కావాలనే తీర్మానాన్ని ప్రతిపాదించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఈ సందర్భంలో నేడు మనము చేసుకునే నిర్ణయం తాత్కాలిక రాజధానికి సంబంధించినది కాదని, శాశ్వత రాజధానికి సంబంధించినదని యీ సభవారికి మనవి చేస్తున్నాను. కర్నూలులో తాత్కాలిక రాజధాని విషయంలో నాకెట్టి అభ్యంతరమూలేదు. అసలు మనము యీరోజు శాశ్వత రాజధానిని గురించి నిర్ణయంచేయడంలో ఉద్దేశమేమిటి? విశాలాంధ్ర నిర్మాణం కాదనా? కాదు. పండిట్ నెహ్రూగారు Parliament లో March 25 వ తేదీన యిచ్చిన Statement చూచినట్లైతే శాశ్వత రాజధానిని త్వరలో నిర్ణయం చేసుకోవడంలోగల ఉద్దేశం హైదరాబాదును దృష్టిలో

పెట్టుకుని మాత్రము కాదని మనవి చేస్తున్నాను. వారి statement ను సభ్యుల కొరకై చదువుచున్నాను. "It is clear that the capital of the Andhra State has to be in the territory of the New State. The Government are of opinion that the site of the capital should be determined by the Andhra people themselves through their Legislative Assembly......" A question has arisen about the temporary capital of the Andhra State till adequate arrangements are made for the functioning of the permanent capital. ఆంధ్రశాసన సభ్యుల అభిప్రాయము ప్రకారము శాశ్వత రాజధానిని త్వరలో యీ ఆంధ్ర శాసన సభ నిర్ణయించుకోవాలని యీ స్టేటుమెంటులోని భావము. ఇప్పుడు శాసనసభ ఏర్పడింది. నెహ్రూగారి ప్రకటన ననుసరించి త్వరలోనే ఒక శాశ్వత రాజధానిని నిర్ణయం చేసికోవలసియున్నది. దీనిలో కర్నూలును తాత్కాలిక రాజధానిగా వుంచుకో కూడదనే భావముగాని, విశాలాంధ్ర నిర్మాణం కాదని గాని, హైదరాబాదు విశాలాంధ్రకు శాశ్వత రాజధాని కాదనే భావముగాని యిమిడిలేదని మనవి చేస్తున్నాను. అసలు యింతకూ మన నాయకులు చెప్పేటంత త్వరలో విశాలాంధ్ర నిర్మాణం కావడానికి అవకాశాలున్నాయా అనే పెద్ద సందేహం వస్తుంది. భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పరచడానికి High Power Commission నియమించ బడనున్నదని చెబుతున్నారు. అది నిజమే కావచ్చు. అయినా థార్ కమిషన్ రిపోర్టులు, వాంఛూ, మిశ్రా నివేదికలు మొదలైనవన్నీ చూచిన తరువాత, ఎంత త్వరలో శాశ్వత రాజధానిని నిర్ణయించుకుంటే అంతమంచిదని అభిప్రాయపడుతున్నాను. ఈనాడు permanent capital ను నిర్ణయం చేయాలని వాదించేవారు హైదరాబాదుకుగాని విశాలాంధ్రకుగాని వ్యతిరేకులని మాత్రం భావించరాదని మనవి చేస్తున్నాను. ఈనాడు హైదరాబాదు ఒక స్వతంత్ర రాష్ట్రంగా వుంది. ఒక రాష్ట్రం తనకు తానై మరొక రాష్ట్రంలోని కొంతభాగాన్ని తనకు కావాలని కోరడంలో అందుకొరకు ఆందోళన చేయడంలో సామ్రాజ్యతత్వ మిమిడి వున్నదని నెహ్రూగారు అభిప్రాయపడిన విషయం మనందరికీ తెలును. కాబట్టి తమ స్వంత రాష్ట్రంలో వున్న ఆంధ్రులు తమకు తామే హైదరాబాదులో వున్న ఆంధ్రప్రాంతాల కొరకు వుద్యమం లేవదీస్తే అది ప్రమాదాలకు దారితీయవచ్చు. ఒకవేళ అక్కడ ఆంధ్రులు కలసి రాకపోయినట్లయితే యీ ప్రమాదాలు విషమరూపంకూడా దాల్చవచ్చునని అభిప్రాయపడుతున్నాను. శ్రీ పట్టాభిరామారావుగారు విశాలాంధ్ర మహాసభలో మాట్లాడినప్పుడు హైదరాబాదు మంత్రు లెవ్వరూ రాలేదని వాపోయిన విషయం పత్రికల్లో చూచిన తర్వాత, మున్ముందు అసలు యీ విశాలాంధ్ర ఉద్యమం ఏరూపం దాల్చనున్నదో, దాని పర్యవసానమేమి కానున్నదో గోచరం కాకుండా వుంది. ఇలాంటి పరిస్థితుల్లో విశాలాంధ్ర నిర్మాణం, హైదరాబాదు రాజధాని కరతలామలకం అని చెప్పే మన నాయకులతో ఏకీభవింప లేకపోతున్నాను. ఈ విధంగా చెప్పడంలో విశాలాంధ్ర వుద్యమం కుంటుపడుతుందని చెప్పడంలో అర్థంలేదు. విశాలాంధ్రోద్యమాన్ని నడపవలసిన వారు రాష్ట్రేతరాంధ్రులు. తమరాష్ట్రంలోకి వెళ్లిపోతామని వారంతట వారే చెప్పవలసివుంది. వారి ఉద్యమానికి, ఆందోళనకు మనము సహకారం యివ్వాలి. అంతేగాని మనకు మనమే అలాంటి వుద్యమాలు నడుపుట, దానిని గురించి కొండంతలుగ చెప్పకొనుట విశాలాంధ్ర దృష్ట్యా శ్రేయస్కరంకాదు, ప్రమాదంకూడాను. అందుచేతనే శాశ్వత రాజధాని నిర్ణయం వాయిదా వేయడం మంచిదికాదని హెచ్చరిక చేస్తున్నాను.

శ్రీబాగు ఒడంబడికను గురించి మనలో మనకు అనేకమైన విభేదాలు వచ్చినవి. ఈ సందర్భంలో ఒక్క విషయం చెప్పదలచాను. సర్కారు, రాయలసీమలమధ్య పొడసూపిన అనుమానాలే శ్రీబాగు ఒడంబడికకు దారితీసింది. సర్కారు ప్రజలు అన్యాయం చేస్తున్నారు కాబట్టి తమకు హామీలు కావాలని పట్టుపట్టి రాయలసీమవారు ఈ ఒడంబడికను సర్కారువారితో చేయించుకున్నారు. తమ ప్రాంతాల అభివృద్ధి, తమకు ప్రత్యేక ప్రాతినిధ్యం కావాలని ఈ ఒడంబడికను చేసుకున్నారు. కాని యీనాడు ఆ కారణాలను మరచిపోతున్నారు. మన రాయలసీమ సోదరులు, ప్రతిదానికి యీ ఒడంబడికను ఒక మంత్రదండంగ ఉపయోగిస్తున్నారు. ఇది చాలా పొరబాటు. దీనిని గురించి యింత పట్టుదలవహిస్తే రాయలసీమకంటే వెనుకబడిన శ్రీకాకుళం, విశాఖవారు కలిసి, మాది కోనసీమ, మా కొక ఒడంబడిక కావాలి అనవచ్చు. భద్రాచలం వా రొక ఒడంబడిక కావాలనవచ్చు. అలాగే మా గోదావరి జిల్లాలో మిక్కిలి వెనుకబడిన పోలవరం, కొవ్వూరు తాలూకాలవారు కలసి మిగతా జిల్లా వారితో ఒక సంధి కావాలనవచ్చు. ఈ విధంగా మనం ఎన్ని ఒడంబడికలు చేసుకోగలము? ఈ ఒడంబడికలకు, ప్రాంతీయ తత్వాలకు అంత మెక్కడ? ఏ అనుమానాలతో తమకు హామీలు కావాలని ఈ శ్రీబాగు ఒడంబడికను చేసుకున్నారో ఆ అనుమానాలనే యీనాడు రాయలసీమవారు సర్కారు ప్రజల్లో కల్గిస్తున్నారని ఘంటాపదంగా చెపుతున్నాను. ఇది చాలా ప్రమాదకరమైన విషయం. ఏ ప్రాంతానికి ఏ అవసరముందో ఆ ప్రాంతానికి ఆ అవసరాన్ని తీర్చాలిగాని, అవసరమున్నా, లేకపోయినా ఒక ఒడంబడిక అంటూ వుందిగదా అని మా ప్రాంతానికే ఫలానిది కావాలనటం సబబుకాదు. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తర్వాతనైనా, రాయలసీమ, సర్కారు తత్వాలు మరచిపోయి, అందఱం ఆంధ్రులమే అనే భావంతో మెలగాలని మనవి చేస్తున్నాను. ఇంతకూ శ్రీబాగు ఒడంబడికపై సంతకంచేసినవారు యింకా బ్రతికే వున్నారు. శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు, శ్రీ కల్లూరి సుబ్బారావుగారు, చల్లపల్లి రాజాగారు, ఆలీబేగ్ గారు, పప్పూరి రామాచారిగారు సంతకాలు పెట్టినవారే. వారే permanent capital ఎక్కడ పెడితే బాగుంటుందో సెలవిచ్చారు. అవసరాలను బట్టి శ్రీబాగు పాక్టును మార్చుకోవచ్చని పట్టాభిగారు సెలవిచ్చారు. రాజధాని నగరాన్ని రాయలసీమలో పెట్టాలనే ఖచ్చితమైన నిర్ణయం శ్రీబాగు పాక్టులో లేదని దానిలో సంతకాలు చేసినవారే వివరణ చేశారు. దీనినిబట్టి నేడు మనము చేయబోయే రాజధాని నిర్ణయానికి శ్రీబాగు పాక్టు ఏ విధంగానూ ప్రతిబంధకం కాజాలదని స్పష్టమవుతుంది. ఇక పోతే శాశ్వత రాజధానికి అనువైన పట్టణ మేదో పరిశీలించవలసియుంది. విజయవాడ రాజధానికి యోగ్యమైనదని అందరూ అంగీకరించిన విషయమే. విజయవాడ రాష్ట్రానికి మధ్యలో వున్నది. అది ఆంధ్రదేశానికి నడిగడ్డ. అందుచేతనే అక్కడ రేడియో కేంద్రం పెట్టారు. ప్రజాసౌకర్యానికి అనుగుణ్యంగా వుండే పట్టణ మది. అక్కడ దగ్గరలో బందరులో నౌకా రేవు కూడావుంది. దానిని అభివృద్ధి చేస్తే బాగుంటుంది. ఇంకా అన్ని విధాలైన ప్రయాణ, వ్యాపార సదుపాయాలున్నవి. ఇటువంటి పట్టణముండగా, దానిని మరచిపోయి, విశాలాంధ్ర వచ్చి హైదరాబాదు రాజధాని అయ్యేవరకు కర్నూలును తాత్కాలిక రాజధానిగా చేశారు. ఈ నిర్ణయాన్ని మరల ప్రభుత్వం మార్చుకొన్నారు. ఇప్పుడు వారు పెట్టిన తీర్మానంలో "కర్నూలులో రాజధాని [illegible] సంవత్సరంవరకూ వుండాలనీ, తొలగా విశాలాంధ్ర వస్తే హైదరాబాదు, ఎలాగూ శాశ్వత రాజధాని కావచ్చుననిన్ని

30th November 1953] [Sri M. Rajeswara Rao]

అలా కానప్పుడు విశాఖపట్టణం శాశ్వత రాజధాని కావాలనిన్నీ" వుంది. దీనినిబట్టి చూస్తే వారి నిర్ణయాలు క్షణక్షణం ఏలా మారుతూ వుంటవో తెలుస్తోంది. ఇన్ని మార్పు లవసరం లేకుండా, మొదటిలోనే విజయవాడలో రాజధానిని పెట్టివుంటే స్వల్ప ఖర్చులతో అయి పోయి వుండేడిది. అక్కడే శాశ్వతరాజధాని కూడా కావటానికి అవకాశముండేది. కర్నూలునుంచి 3 సంవత్సరముల తరువాతనైనా విశాఖపట్టణానికి రాజధాని మార్చాలంటే ఈలోగా కర్నూలులోగాని, తదితరంగాగాని ఎంత డబ్బు అనవసరంగ ఖర్చు అవుతుందో ఆలోచించుకోవాలి. ఈ విషయాల నన్నింటినీ ఆలోచించే చాలా మంది సభ్యులు గుంటూరు - విజయవాడను రాజధాని చేయాలని మొదటినుంచీ పట్టుపడుతున్నారు. విజయవాడ-గుంటూరులలో సులభంగా లభించే సౌకర్యాలదృష్ట్యా, అక్కడే రాజధాని కావాలని కోరుతున్నారు. కాని యీనాడు విజయవాడ-గుంటూరులలో రాజధాని కావా లనే వారినందరినీ మేము కోస్తావాళ్ళమంటున్నారు. అయితే ఇదివరలో చాలామంది ప్రముఖులు విజయవాడలో రాజధాని పెడితే చాలా బాగుంటుందని సెలవిచ్చారు. వారినికూడా మేము కోస్తావాళ్ళమా? అని అడుగుతున్నాను. ఒకసారి రాయలసీమనుంచే వచ్చినటువంటి మహామహుడు, గొప్ప శాస్త్రవేత్త సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారుకూడా ఆంధ్ర రాష్ట్రానికంతకూ మధ్యలోనున్న విజయవాడలోనే ఆంధ్ర విశ్వవిద్యాలయం పెడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కాబట్టి వారిని కూడా కోస్తావాళ్ళమా? ఆంధ్రరాష్ట్రం ఏర్పడబోయే ముందర, విభజన సందర్భంలో కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడి వచ్చిన జస్టిస్ వాంఛూగారు ఆంధ్రదేశమంతా తిరిగి, ప్రతి పట్టణాన్ని పరిశీలించి గుంటూరు - విజయవాడ ప్రాంతంలో శాశ్వత రాజధానీ నగరాన్ని నిర్మిస్తే బాగుంటుందని అన్నారు. ఆయన మాకు మేనత్త కొడుకుకాదు; రాయలసీమ వారికి ఆగర్భ శత్రువు కాదు. ఈ రాష్ట్రంవాడు కాదు. ఆయన బెజవాడ - గుంటూరువాడు కూడా కాదుకదా, అలా ఎందుకు అభిప్రాయపడ్డాడు? అన్ని పట్టణములకంటే విజయవాడలో పెడితేనే రాష్ట్రం లోని ప్రజలందరికి అందుబాటులో వుండగలదని, అది రాష్ట్రానికి నడిబొడ్డుగా వుందని తెలుసుకొని, రాష్ట్రప్రజల సౌకర్యాలదృష్ట్యా, ఆ ప్రదేశాన్నే రాజధానిగా చేయాలని పేర్కొన్నాడు. అంతమాత్రంచేత ఆయనను కూడా మేము కోస్తావాళ్ళమని అంటారా? 1929 లోనే రాయలసీమవాడైన శ్రీ పానగల్ మహారాజాగారే ఆంధ్రరాష్ట్రానికి నడిబొడ్డుగా వుందనే భావంతోనేగదా విజయవాడలో ఆంధ్ర యూనివర్శిటీని స్థాపించారు. వారిని కూడా మేము కోస్తావాళ్ళమా? 1945 లో గవర్నరు సలహాదారైన వార్మన్ స్ట్రైటీగారు మద్రాసు రాష్ట్రాన్ని తమిళ రాష్ట్రమని, ఆంధ్రరాష్ట్రమని రెండుభాగాలుగా విభజిస్తే వాటికి తిరుచునాపల్లి, విజయవాడలు రాజధాని నగరాలు కాగలవని వ్రాశారు. అందు వలన ఆయన్ను కూడా సర్కారువారని కోస్తావాళ్ళనరా? వార్మన్ స్ట్రైటీగారి అభిప్రాయం ప్రకారమే 1946 వ సంవత్సరంలో శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు State Council లో విజయవాడ ఆంధ్రరాష్ట్రానికి రాజధానిగా చేయాలని తీర్మానం ఒకటి పెట్టారు. వారిని కూడా సర్కారువారు కోస్తావాళ్ళనరా? తరువాత కృష్ణాజిల్లా కలెక్టరుగా వున్న గిల్లెట్ దొరగారుకూడా యీ విధంగా అన్నారు: "ఆంధ్రరాష్ట్రానికి రాజధాని నగరాన్ని నిర్ణయించమని నన్ను అడిగితే, విజయవాడే దానికి తగిన పట్టణమని చెబుతాను. అందు కొరకు కావలసిన మంచి ప్రదేశాన్ని కూడా నేను కొనిస్తుంచాను, ఇలా చెబుతున్నా నంటే నాకు విజయవాడమీద ప్రత్యేక అభిమానముండి కాదు." అని ఇంగ్లీషులో వ్ర

[Sri M. Rajeswara Rao] [30th November 1953

ప్రతిమనిషీ, రాష్ట్రంలో మధ్యన వుండి అందరికీ సౌకర్యంగా, అందుబాటులో ఉండి అందరికీ ఇష్టమైన విజయవాడనే రాజధానిగా చేయాలని అంటాడు. ఈ విధంగా అన్నందున ఆయన్ను కూడా మేము కొన్నామా? 1947 లో రాయలసీమ మహాసభకు అధ్యక్షత వహించిన నీలం సంజీవరెడ్డిగారే ఆంధ్రరాజధాని కనువైన పట్టణం విజయవాడేనని అధ్యక్ష పీఠంనుండి చెప్పినపుడు సంజీవరెడ్డిగారిని కూడా ఆనాడు సర్కారువారు కొన్నారని చెప్పవచ్చునా? ఆంధ్రోద్యమానికి మూలకారణమైన ఆంధ్రమహాసభకూడా విజయవాడే ఆంధ్రరాష్ట్రానికి రాజధాని కాదగు పట్టణమని థార్ కమిషన్ ముందు, న్యాయమూర్తి వాంఛూముందు వాదించింది. ఇన్ని విధాలుగా మహామహులే విజయవాడే రాజధాని కనువైన పట్టణమని చెప్పివుండగ, యీనాడు విజయవాడను కావాలనే వారందరు డబ్బుతో కొనబడ్డారని ఆరోపించడం పెద్దమనిషి లక్షణమా? రాజధాని నిర్ణయం నిమిత్తం శాసనసభ్యులు జూన్ నెలలో సమావేశమైనపుడు శ్రీబాగ్ పాక్టును సరించి, రాయలసీమ ప్రజల వాంఛను మన్నించుటకే కర్నూలులో తాత్కాలిక రాజధానిని పెడుతున్నామన్నారు. అసలు శ్రీబాగ్ ఒడంబడికలో తాత్కాలిక రాజధానినే రాయలసీమలో పెట్టాలనే అర్థం లేదని శ్రీ కళా వెంకటరావుగారు వివరణ చెప్పలేదా? దీనినిబట్టి జూన్ నెలలో చేసిన కర్నూలు తాత్కాలిక రాజధాని అనే నిర్ణయంకూడా సరియైనదని చెప్పగలమా? పైగా రాయలసీమ ప్రజలకు కావలసిన దేమిటి? నీటిపారుదల స్కీములు, విద్యుచ్ఛక్తిప్రణాళికలు మాత్రమేనని మొన్నమొన్ననే సంజీవరెడ్డిగారే చెప్పలేదా? రాయలసీమ ప్రదేశం వెనుకబడివుంటే అచ్చటి ప్రజలకు ప్రాజెక్టులుకట్టి ఆప్రాంతంలో పంటలు సమృద్ధిగా పండేటట్లుచూడాలి. అప్పుడు రాయలసీమ అభివృద్ధిలోకి రాగలదు గాని రాజధాని పెట్టినంతమాత్రాన అది రాయలసీమ అభివృద్ధి కెంతమాత్రం తోడ్పడదు. గుంటూరు-విజయవాడలో రాజధాని పెడితే ప్రజాభిప్రాయానికి అనుగుణంగా వుండగలదని వాదిస్తున్న సర్కారు సభ్యులు ఈ రాజధాని సమస్యను ఆధారంగా తీసుకొని రాయలసీమ, సర్కారు ప్రజలలో విభేదాలు కల్పిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే 1956 సంవత్సరం, ఏప్రిల్ లో ఇచ్చటినుంచి రాజధాని విశాఖపట్టణానికి మార్చేటప్పుడుమాత్రం రాయలసీమ ప్రజలు ఆందోళన చేయరా? ఇపుడు రాయలసీమ ప్రజల దృక్పథమేమిటంటే, విశాలాంధ్ర ఏర్పడి హైద్రాబాద్ రాజధాని అయ్యేవరకు రాజధాని కర్నూలులోనే ఉండాలని. అటువంటపుడు రాజధానిని విశాఖపట్టణమునకు ఇంకొక మూడేండ్ల తరువాత నైనా మారిస్తే ఆందోళన చేయరా? మొన్నటివరకు గుంటూరు-విజయవాడలే రాజధాని సమస్యలో వుంటే ఇపుడు కొత్తగా విశాఖపట్టణాన్ని కూడా ప్రజలముందు పెట్టారు. దాని మూలముగ 1956 తరువాత విశాఖపట్టణంలో రాజధాని పెడితే, కర్నూలులో లేకపోవడంవల్ల రాయలసీమ ప్రజలు, గుంటూరు-విజయవాడలలో పెట్టనందుకు ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చేయరా? గుంటూరు-విజయవాడను రాజధాని చేయమని మేము అంటున్నందువలన ప్రజలలో చీలికలు తెచ్చి ప్రాంతీయాభిమానాన్ని రెచ్చగొట్టి ఆందోళనలకు కారకుల మవుతున్నామని చెబుతున్నవారు అపుడు ప్రజలలో రెండు చీలికలే అయితే, ఇప్పుడు విశాఖపట్టణాన్ని ప్రతిపాదించడంవల్ల ప్రజలలో రాయలసీమవారు, విజయవాడ-గుంటూరు ప్రాంతాలవారు, విశాఖపట్టణ ప్రాంతంవారు, అని మూడు చీలికలేర్పడ డానికి ప్రయత్నించడంలేదా? మేము ప్రజలలో చీలికలు తెచ్చి, ప్రజలను రెచ్చగొడుతున్నామని చెప్పేవారు మాత్రం ఇప్పుడు

ప్రజలలో చీలికలు తెచ్చి ప్రజలను రెచ్చగొట్టడం లేదా? ఇవన్నీ ఆలోచించే మేము రాష్ట్రం మధ్యలో వున్నటువంటిన్నీ అన్నిప్రాంతాల ప్రజలకూ అందుబాటులోవున్నటువంటిన్నీ విజయవాడ-గుంటూరులకు ప్రజా సౌకర్యాలదృష్ట్యా రాజధాని చేయాలని అంటున్నాము. ఇందులో రాజకీయ యెత్తులు గాని, మరేవిధమైన ఎత్తులుగాని లేవు. దీనిని ఒక Election Issue గా కూడా మేము భావించడంలేదు. అన్ని విధాలా విజయవాడ-గుంటూరు ప్రాంతాన్ని నిర్ణయిస్తే చాలాబాగుంటుందని, రాష్ట్రం మధ్యలో నున్నందున అది అందరి ప్రజలకూ అందుబాటులోవుంటుందని, మేము అంటున్నాము. అందుచేత గుంటూరు-విజయవాడనే బలపరచాలని అందరు సభ్యులనూ కోరుతూ విరమిస్తున్నాను.

Sri K. RAJAGOPALA RAO:—అధ్యక్షా! శ్రీ లక్ష్మణదాసుగారు ప్రతిపాదించిన ఈ తీర్మానము చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుంది అనే భావముతో మా కమ్యూనిస్టుపార్టీ దానిని ప్రతిఘటిస్తోంది. రాజధాని సమస్యమీద 4 రోజులనుంచి చాలా చర్చలు జరిగాయి. ఈ నిర్ణయమును ప్రభుత్వంలోని పెద్దలు తీసుకువచ్చినట్లుగా కనబడుతోంది. ఈ నిర్ణయంపై తెచ్చిన తీర్మానం దేశంయొక్క భవిష్యత్తుకే చాలా నష్టం కలుగచేస్తుంది. దీనివల్ల దేశంలో చాలా రాద్ధాంతం, రగడ ఏర్పడుతాయి. ఈ తీర్మానంలో 1956 వ సంవత్సరం తరువాత విశాలాంధ్ర వచ్చినా రాకపోయినా విశాఖపట్టణం శాశ్వత రాజధాని కావాలని వుంది. ప్రభుత్వంవారు కర్నూలులో రాజధాని పెట్టి రాయలసీమ ప్రజల కోరికలను మన్నించుతూ, శ్రీబాగ్ పాక్ట్ ప్రకారం కర్నూలును విశాలాంధ్ర వచ్చేవరకు తాత్కాలిక రాజధాని చేశామన్నారు. అలా చేయడం దేశంలో ప్రజల ఐక్యతను చేకూర్చడానికే అని వారంటున్నారు. ఇప్పుడు 3 సంవత్సరముల తరువాత విశాలాంధ్ర రాకపోతే విశాఖపట్టణం శాశ్వత రాజధాని కావాలనివున్న లక్ష్మణదాసుగారి తీర్మానాన్ని వారు బలపరుస్తున్నారు. అంటే ఇప్పుడు వారు నిర్ణయాన్ని మార్చుకొన్నారా? ఇప్పుడు రాయలసీమ ప్రజలు హైద్రాబాద్ విశాలాంధ్ర రాజధాని అయ్యేవరకూ కర్నూలే రాజధానిగా వుండాలని, 3 సంవత్సరముల తర్వాత విశాలాంధ్ర రాకపోతే కర్నూలే ఆంధ్రరాష్ట్రానికి శాశ్వత రాజధానిగా వుండాలని అంటున్నారు. అటువంటప్పుడు వారు 3 సంవత్సరముల తరువాత విశాఖపట్టణంలో మాత్రం రాజధాని పెట్టడానికి వారు ఒప్పుకుంటారా? అప్పుడుమాత్రం వీరు ప్రజలలో అభిప్రాయభేదాలు, ప్రాంతీయాభిమానాలు రెచ్చకొట్టడంలేదా? మేము గుంటూరు-విజయవాడ తీర్మానాన్ని తెస్తే, మేము ప్రజలలో ప్రాంతీయాభిమానాలను రెచ్చగొడుతున్నామని, ప్రజలలో విభేదాలు తెస్తున్నామని అంటున్నారు. వారు ఈ తీర్మానాన్ని బలపర్చి నిర్ణయిస్తేమాత్రం ప్రాంతీయాభిమానాలను, ప్రజలలో విభేదాలను రెచ్చగొట్టదా? నిజంగా చూస్తే మా పార్టీ మొదటినుంచీ ప్రతివారు తగినదంటున్న గుంటూరు-విజయవాడనే రాజధానిగా ఉండాలని నిర్ణయించాము. మా నిర్ణయం మొదటినుంచీ గుంటూరు-విజయవాడే. మా నిర్ణయాన్ని మేము మార్చుకొనలేదు. మేము మార్చుకొనడం కూడా జరగదు. మాకు కర్నూలుమీద కోపంకాని, విజయవాడమీద మమకారంకాని, విశాఖపట్టణంమీద విద్వేషంగాని లేదు. గుంటూరు-విజయవాడలో రాజధాని పెడితే అందరికీ అందుబాటులో రాష్ట్రం మధ్యలో ఉంటుందని మాత్రమే మేము దానిని నిర్ణయించాము. ఇప్పుడు లక్ష్మణదాసుగారి తీర్మానంవల్ల దేశంలో చాలా రాద్ధాంతం

జరుగుతుంది తప్ప దేశంలో ప్రజల ఐక్యతకు ఏమాత్రం తోడ్పడదు. ఇది ఆంధ్రజాతికి గుండెలలో గాలంలా తగులుకొంటుందని నేను చెప్తున్నాను. ఇది కేవలం ప్రాంతీయాభిమానాలను రెచ్చగొడుతుంది. రాజధాని విషయంలో రాయలసీమ అనే పేరుతో కర్నూలును నిర్ణయించేముందు ప్రాంతీయాభిమానాలను రెచ్చగొట్టారు. ప్రాంతీయాభిమానాలను చంపుకొని కర్నూలును నిర్ణయించామని, మిగతా వారినికూడా అట్లే ఉండమని చెప్పి ఈనాడు ప్రజలలో ప్రాంతీయాభిమానం రెచ్చగొట్టే విశాఖపట్టణం శాశ్వత రాజధాని కావాలనే తీర్మానాన్ని బలపరుస్తున్నారు. ఈ రాజధాని విషయంలో వీరు ఆంధ్రజాతి కలకాలం మరిచిపోవడానికి వీలులేని బాధను కావాలని కల్గించడంకాదా? రాయలసీమ మీద ప్రేమవున్నట్టు శ్రీబాగ్ పాక్ట్ అని శ్రీబాగు ఒడంబడికనుగూర్చి అనేకమంది బయట లోపల చెప్పారు. నాకు శ్రీ సంజీవరెడ్డిగారూ చెప్పారు. శ్రీబాగ్ ఒడంబడికను మన్నించడంలేదనే వారు దానిని యీనాడు రాయలసీమ శాసనసభ్యులు గౌరవించలేదా. రాయలసీమ రాజధాని లేకపోయినందువల్ల ప్రమాదము వున్నట్లైతే, రాయలసీమ భూమిలో వున్నవారు యీనాడు ఎందువల్ల యీ తీర్మానాన్ని ప్రతిపాదించవలసి వచ్చింది? శ్రీబాగ్ పాక్ట్, శ్రీబాగ్ పాక్ట్ అని స్మరించే పెద్దలు యీనాడు విశాఖపట్టణం రాయలసీమలో కలదనే అనుకొంటున్నారా? ఇవన్నీ, యీ నీతి ధర్మాలు చెప్పడం మోసాలు కాదనరా? తప్పు కాదనరా? అని నేను తమకు మనవిచేస్తున్నాను. దేశంయొక్క భవిష్యత్తుయందు లేని తమ శ్రద్ధ తమ తమ పదవులకోసమేనా? అట్టిది కేవలం అన్యాయంకాదనియా తమ ముఖ్య వుద్దేశం? ఇన్ని సౌష్ఠవాలుగల కర్నూలువారికి వుండే కోపము అంతకాదనా, యిప్పుడు అందరికీ దానిని గురించి యెక్కువగా చెప్పబోతున్నది. కర్నూలు తాత్కాలిక రాజధాని అని అంటూవచ్చారు. 50 లక్షల రూపాయలు ఖర్చుపెట్టామంటున్నారు. ఇది సరియైనదా అని అడుగుతున్నాను. కొందరు ఒక కోటి, తొంభై లక్షలు ఖర్చుపెట్టినట్లు చెప్పారు. శ్రీబాగ్ ఒడంబడికను బలపరచిన నాయకులే, మూడు సంవత్సరాల తరువాత విశాఖపట్నంకు రాజధానిని తరలించదలచారా? ఇంతటితో శ్రీబాగ్ ఒడంబడిక రద్దయిపోతుందా? ఈనాడు రాయలసీమవారికి కావలసినదల్లా, వారి వారి పదవులకు ప్రాకులాడుట కోసమేనా? అదేనా వారి సదభిప్రాయము? ఈనాడు అదేనా వారికి కావలసింది? లేకపోతే వారు ఈనాడు వివిధ పార్టీలలో చీలికలు తెచ్చి, తమ స్థానాన్ని, పదిలం చేసుకొనడం కోసమేనా ఈ తీర్మానము ప్రతిపాదించినది? పదవులకు భ్రమపడి ఈనాడు యిదంతా మంచి, యిదంతా చెడ్డ అని చెప్పుతూ వచ్చారు. రాజధాని మూడు సంవత్సరాలపాటు కర్నూలులోవున్న తరువాత విశాఖపట్టణము వెళ్లుదామని చెప్పడమనేది ఏమంత సమంజసంగావున్నది? కర్నూలులోవున్న ప్రభుత్వ సిబ్బందికి, తగిన సౌకర్యములు ఏర్పాటు చేయుటకు వీలున్నదా? లేదు. మూడు సంవత్సరాలపాటు ఆఫీసులను కర్నూలులో వుంచి, అన్ని విధములైన సౌకర్యాలు సమకూర్చవలెనంటే, యెంత డబ్బు ఖర్చుపెట్టాలి. రాజధానిని విశాఖపట్టణమునకు తరలించుటవల్ల, ఈ సౌకర్యములన్నీ అక్కడ ఉన్నాయా? రెండవది, హైద్రాబాద్ దగ్గరగా వుంటుందని చెప్పి, నేను కర్నూలు నిర్ణయం చేశాను అని పెద్దలైన శ్రీ ప్రకాశం పంతులుగారు ప్రకటన చేశారు. అయితే కర్నూలు దగ్గరగా వుంటుందని ఈనాడు చెప్పి, రేపు విశాఖపట్నం తీసుకుపోవడానికి నిశ్చయించినప్పుడు హైద్రాబాద్ దగ్గరగా వుంటుందా? దానికంటె యేది దగ్గరగా వున్నదో వాస్తవమైతే, అదిమాత్రం పత్రికలలో ప్రకటిస్తున్నారా? ఎం[illegible]

నాటకం ఆడుతున్నారు? కాబట్టి, మనం యిప్పుడు యెందుకు అవసరపడాలి? ఏ నిర్ణయమేనా చేసేముందు, ప్రజలకు అన్యాయము జరుగుతున్న దనుకొనేటప్పుడు, వారు మీ అభిప్రాయమును కోరరా?

విశాఖపట్నంలో University వున్నది. ఇప్పుడు రాజధానిని విశాఖపట్నానికి మారిస్తే, రాయలసీమ విషయ మేమిటి? అప్పుడు గుంటూరు-విజయవాడ యే మాతుంది. రాయలసీమ ప్రజలకు యిది వీలుగా చేస్తున్నారా? రాయలసీమలో రాజధాని, High Court లేదనేకదా, వారు ఈ విధంగా కోరినది. కాబట్టి రాజధానిని గుంటూరు-విజయవాడలో వుంచండి. కర్నూలులో జరిగిన ఖర్చు, వృధాకాకుండా High Court కర్నూలులో పెట్టమని నేను చెప్తున్నాను. ఇప్పుడు రాజధానిని మార్చదలచిన వుద్యోగులలో, సౌకర్యాలలో, ప్రభుత్వ పరిపాలనలో మనం యేమాత్రం యెక్కువచేస్తున్నాము. దానివల్ల మనం మరింత కష్టాన్ని కలుకజేస్తున్నామని నేను అభిప్రాయపడుతున్నాను. అందువల్ల ఆర్థికంగా మనకు కలసివచ్చే దేమిటి? ఇంత డబ్బు ఖర్చుపెట్టవలసిన అగత్యం వుండదు. కనుక, అనేక సౌకర్యాలుగల విజయవాడ ప్రాంతంలోనే రాజధానిని పెట్టండి. అనేకసార్లు ఈవిషయంలో యిప్పటికే చెప్పాము. ఈసమస్య విషయంలో వాదోపవాదాలు పడవద్దని అన్ని వర్గాలవారికి మనవిచేస్తున్నాను. కర్నూలులో యిప్పుడు ఖర్చుచేసిన ఖర్చు యేమాతుందని మీరు అడగవచ్చు. కర్నూలులోచేసిన ఖర్చు వృధాకాకుండా వుండాలంటే, High Court యిక్కడ పెట్టమని సూచిస్తున్నాను. శ్రీబాగ్ పాక్ట్ గురించి మాట్లాడిన వారు, University విశాఖపట్నంలో పెట్టారు కనుక, రాజధానిని కొందరు అక్కడ వుండాలని, High Court యిక్కడ వుండాలని చెప్పారు. అంతేకాని, దానిని వారు పట్టించుకోవడంలేదు. కర్నూలునుగూర్చి పూచీచెప్పి, శ్రీబాగ్ ఒడంబడిక రద్దుపోకుండా వుండాలంటే High Court ను యిక్కడ వుంచండి. ఆ కారణంగా కూడ మనం అన్ని సౌకర్యాలు సమకూర్చుకోవచ్చు. Hyderabad Capital అని High Power Commission అని ముసుగులో చెప్పేవారికి యిది మనవి చేస్తున్నాను. High Power Commission గూర్చి అనేక విషయాలు మన మిత్రులు చెప్తున్నారు. మనం అనేక Commissions చూస్తున్నాము. 1947 సంవత్సరంలో B. N. Rao Committee వచ్చింది. థార్ కమిటీ వచ్చింది. ఈ కమిటీలువచ్చి యేమి లాభం కూర్చాయి. తిరిగి యిప్పుడు ఒక High Power Commission ను వేస్తే, వారుమాత్రం యెంతకాలంలో రిపోర్టు యిస్తారు? High Power Commission వస్తున్నా కొందరికి సందేహాలువస్తున్నాయి. High Power Commission వచ్చి Hyderabad ను యిస్తుందని యేమైనా హామీ యిస్తారా? కేంద్రప్రభుత్వం దానికి ప్రతికూలంగా వున్నప్పుడు, High Power Commission Hyderabad విషయంలో విరుద్ధంగా నిర్ణయించదు. Hyderabad Capital అనే పేరుతో సాగించే నాటకము, అది శాసనసభ్యులను మోసగించి, మరొక తప్పుడు త్రోవను నడిపించడమే అని చెప్తున్నాను. పెద్దలు శ్రీ ప్రకాశంగారు నిన్న మనవిచేశారు; కర్నూలులో రాజధానిని వెలకొల్పడం Hyderabad కు దగ్గరగా వెళ్లివుండడమని. అయితే దీనికంటె విశాఖపట్నం Hyderabad కు దగ్గరా? కాకపోతే అన్ని హంగులూ గల విజయవాడే సరైనదని చెప్తున్నాను. మనలో మనకు అనేకమైన అభిప్రాయభేదాలున్నవి. ఫలితాలుగా ఆ విధంగా

[Sri K. Rajagopala Rao] [30th November 1953

రగడ చేస్తున్నాము. చాల ప్రశాంతంగా ఆలోచిస్తేనేకాని పరిష్కారమయ్యే సమస్య కాదు యిది. దేశంయొక్క భవిష్యత్తు ఆలోచించమని, ఆంధ్ర ప్రజానీకముయొక్క అభివృద్ధిని గూర్చి ఆలోచించమని నేను మనవిచేస్తున్నాను. దేశంయొక్క భవిష్యత్తు బలిచేయటం పదవుల కోసమేనా? సంజీవరెడ్డిగారు దీనికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఆంధ్ర దేశానికి తీరని నష్టం వాటిల్లుతుందని నేను హెచ్చరిస్తున్నాను. ఈ నష్టం చాలకా వారు విభిన్నాభిప్రాయాలతో వున్నది? ఎవరెవరు యెన్ని సూచనలు చేసినా, యీ విషయమై మనం శ్రద్ధతో ఆలోచించి అన్ని వర్గాలవారికి, ఆంధ్ర ప్రజలకు యిష్టమైన రీతిగా యీ సమస్య పరిష్కరించవలసివుందని తమను నేను మనవిచేస్తున్నాను.

* Sri C. PRABHAKARA CHOWDARY:—అధ్యక్షా, రాజధానిని గురించి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు ఎక్కడపెట్టితే బాగుంటుందని చెప్పారో, ఆ చెప్పిన విషయాన్ని నేను బలపరుస్తున్నాను. ఇప్పుడు అంతకంటే మరొక ముఖ్యమైన విషయాన్ని గురించి urgent గా మనం ఆలోచించవలసియున్నదని నేను కోరుతున్నాను. అందులో నేను చెప్పేది యేమిటంటే amendments లో కూడ యీ విషయాన్ని కొందరు ప్రత్యేకంగా సూచించారు. Amendment లో కూడ యీ విషయాన్ని move చేశారు. 1-4-54 లోపుగా విజయవాడకు మద్రాసులో వుండే ప్రభుత్వ కార్యాలయాలను తక్షణం తరలించాలని కొన్ని amendments వచ్చాయి. అందులో మద్రాసునుంచి N. G. Os. నా కొక వుత్తరం వ్రాశారు. ఆ వుత్తరం చదివి వినిపిస్తాను. ఆ కారణాల బట్టి, ఆ amendment బలబర్చడానికి, సమ్మతించడానికి నేను ఒప్పుకొంటున్నాను.

Dear Sir, We are all well known to you. But as we are Government servants we cannot reveal our names. So, we are writing to you without mentioning our names. As per Government Servant Conduct Rules we are not allowed to meet you nor any M. L. As. It is a common fact that there are about twenty offices and Heads of Departments of the Andhra State in Madras City.

అన్నట్లు ఆంధ్ర రాష్ట్రం నిర్మాణమైనా, ఆంధ్రుల సొమ్ము ఆంధ్ర ప్రభుత్వం సుమారు రు. 25,000 లు పైగా అరవవారికి ముట్టచెప్తున్నారు. అంతేకంటె, యీనాడు ఆంధ్ర రాష్ట్ర ఆఫీసులలో పనిచేసే ఆంధ్రులు తమిళనాడులో 2,000 కు పైగా వున్నారు. వారు అన్నట్లు యీ కష్టపడి సంపాదించుకొన్న ఆదాయమంతయు అక్కడ అరవవారికి వృథాగా కట్టబెడుతున్నాము, బస్సులకు, రిక్షాలకు, అరవ మంగళ్లకు, చాకలివారికి గాను అర్పించుకొంటున్నాము. మన ఆంధ్రులను అక్కడనుంచి తీసుకువచ్చేస్తే బాగుంటుందని నా వుద్దేశ్యం. ఈ offices అన్నీ అరవవారి స్థలంలో వున్నాయి.

“అనువుగానిచోట నధికులమనరాదు
విశ్వదాభిరామ వినుర వేమ”

పూర్వం నుంచి మద్రాసులో.........

12-10 p.m. An Hon. MEMBER:—On a point of order, Sir, ఈ సభలో గౌరవనీయ సభ్యుడు కాగితములో వ్రాసుకొని చదువవచ్చునా?

Sri K. RAJAGOPALA RAO:—చదువడంలో ఏమీ తప్పులేదు. అది శాసన సభ మర్యాదలకు ఏమీ భంగము కాదని మనవిచేస్తున్నాను.

DEPUTY SPEAKER:— చదువ వచ్చును.

Sri G. SURYANARAYANA:—Deputy Speaker, Sir, Are Members allowed to speak about or quote anonymous letters, in the House?

DEPUTY EPEAKER:— Anonymous letters చదువకూడదు. ప్రస్తుత విషయము మీదనే మాట్లాడండి.

Sri C. PRABHAKARA CHOWDARY:—ఈనాడు ప్రభుత్వోద్యోగస్తులలో ఉన్నటువంటి కష్టపరిస్థితులను, తెలియజేయడానికి, ఉద్యోగస్తుల పేర్లు చెప్పకుండా, వారు వ్రాసినది, ఇక్కడ చదివితే బాగుంటుందని, చదివాను గాని, వేరే ఉద్దేశ్యముతో వ్రాసినటువంటి లెటర్ కాదు అది. అలాంటి పరిస్థితులు ఉన్నాయని అందరికీ తెలిసినటువంటి విషయమే. మద్రాసులో ఈనాడు 20 ఆఫీసులు, Heads of Departments, ఎక్కువ అద్దె నిచ్చుకొంటూ ఉన్నాయి. ఇది ఎంతమాత్రము తగదు. ఆ ఆఫీసులను వెంటనే విజయవాడకు మార్చాలని మనవి చేస్తున్నాను. తరువాత ఈ ఆఫీసులు మద్రాసులో ఉన్నందువల్ల, అక్కడనుంచి వచ్చిపోవటానికి, ఆఫీసర్లకు Travelling Allowance క్రింద చాలా ఖర్చు అయిపోతున్నది. ఆ కారణంచేతగూడ, ఇవి వెంటనే విజయవాడకు మార్చాలని కోరుచున్నాను.

* Sri G. C. KONDAIAH:—ఉపాధ్యక్షా, విశాఖపట్టణమునకు రాజధానిని మార్చవలెననే సూచన, తిరిగి ఆంధ్రదేశంలో, చిచ్చుపెట్టడానికి ఉపయోగపడుతుంటే గాని, ఇది రాజధాని సమస్యను పరిష్కరించడానికి ఎంతమాత్రము ఉపయోగపడదని నా అభిప్రాయము. తరువాత, మూడేళ్లు రాజధాని ఇక్కడే ఉండాలి అన్నారు. ఈ మూడేళ్ళపాటు, రాజధానిని ఇక్కడ ఉంచడానికి, తప్పనిసరిగా ప్రభుత్వము, తగిన అవసరాలను వసతులను కలిగించడానికి, కొంత డబ్బు వినియోగించవలసియున్నది. దీని తరువాత, మరల విశాఖపట్టణంలో temporary గా ఉండవలెనని వచ్చినపుడు మరల అక్కడకూడ కొంత డబ్బు ఖర్చుపెట్టవలసి యుంటుంది. ఈ విధంగా ఒకచోటనుంచి మరొకచోటికి తరలించుచుండడమనేది కేవలం ప్రభుత్వ ద్రవ్యాన్ని వినియోగించుటకు ఉపయోగపడుతుందే గాని, ప్రజావసరాలకు ఏ మాత్రము ఉపయోగపడదు. పోతే, ఈ రాజధాని నిర్ణయమనేది, కేవలం, ఒక పార్టీ దృక్పథంతోను, రాజకీయాల దృక్పథంతోను చేస్తున్నారేగాని, మొత్తంమీద రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజాకోటియొక్క అనుకూలమును బట్టి గాదని మనవిచేస్తున్నాను. అంతే కాకుండా, నిన్న, మొన్న మరియు ఈనాటి ప్రభుత్వం తీర్మానంపైన స్పీకరుగారు ఇచ్చిన రూలింగు, ప్రభుత్వానికి సభ్యులకు binding అనేది చట్ట సమ్మతంగా binding అవుతుందా? అని అడుగుచున్నాను. పోనీ తాత్కాలికంగా అని అంటున్నారు. అయితే, చట్టానికి, దీనికి సంబంధము లేదు, ఇప్పుడు రాజధాని ఇక్కడే మూడేళ్లవరకు ఉండవలెనని అంటున్నారు. ఈ మూడే

ళ్లలో, మరల ఈ సమస్యను చర్చించడానికి అవకాశము ఉంటుందా, లేదా? మూడేళ్ల వరకు ఉంటుందని అనుకొన్నట్లైతే, అసలు, అంతవరకు ఈ ప్రభుత్వము ఉంటుందో లేదో, తెలియదు. గవర్నరు రూలే రావచ్చును, లేదా, రేపువచ్చే ఎలెక్షన్లలో, ఈ రాజధాని సమస్యను ఉపయోగించుకొనడానికి అవకాశము ఏర్పడవచ్చు. జనరల్ ఎలెక్షన్లు అయిన తరువాత, మరల ఈ సమస్యను చర్చకు తీసుకోవచ్చు. ఇదంతా చూస్తే, ఒక గంద్రగోళముగా చిక్కుగా కనిపిస్తున్నదే గాని, సరియైన పరిష్కారం కాజాలదు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వము ఈ పరిస్థితి గ్రహించి, తమ రాజకీయదృక్పథాన్ని మార్చుకొని, అందరి అభిప్రాయానికి అనుగుణంగా ఉండే గుంటూరు-విజయవాడకే రాజధాని మారిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఆ విధముగా ఈ సమస్యను ఇంతటితో పరిసమాప్తి చేసి, ఇకమీదట మన దృష్టినంతా ఇతర ప్రజావసర విషయాల మీదనే కేంద్రీకరించినట్లైతే బాగుంటుంది.

తరువాత, రాజధానిని నెల్లూరుకు మార్చవలసిందని మా మిత్రులొకరు ఒక సవరణ తీసుకొని వచ్చారు. దానినికూడ నేను బలపరిచాను. యెందుకంటే అన్ని పట్టణాలు ప్రస్తావనకు వచ్చియుండగా, ఆహారోత్పత్తి సమృద్ధిగా ఉండేటటువంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన బియ్యం ఉత్పత్తిచేసే నెల్లూరు, ఎందుకు కాకూడదని ఇది సూచించబడింది. రాజధానికి రైలుమార్గం అవసరమైతే కర్నూలుకు Railway communications సరిగా లేవు. కాని, మా నెల్లూరు, మద్రాసు-కలకత్తా మెయిన్ లైన్‌లోఉన్నది. రాజధానికి నది దగ్గర ఉండడం అవసరమైతే, బ్రహ్మాండమైన పెన్నారు నది ప్రక్కనే ఉన్నది. ఈ విధముగా చూసినట్లైతే, నెల్లూరుగూడా బాగానే ఉంటుంది. కనుకనే ఈ రాజధాని నిర్ణయ సమస్యలో ఇటువంటి చిక్కులు రాకుండా వుండవు. ఈ సవరణలన్నీ ఉపసంహరించుకొని, అందరూ ఏకగ్రీవంగా, గుంటూరు-విజయవాడనే నిర్ణయించినట్లైతే అన్నివిధాల బాగుంటుందని, ఏ ప్రాంతీయ చిక్కులు ఉండవని, అందరికిని అనుకూలంగా ఉంటుందని, కనుక ఆ విధంగానే చేయవలసిందని సభ్యులందరిని, ప్రభుత్వాన్నికూడ కోరుతున్నాను.

12-20 p.m. ***Sri D. RAMABRAHMAM**:—అధ్యక్షా, శాసనసభ్యులారా, ఇప్పుడు ఈ రాజధాని విషయమునకు సంబంధించిన విషయములు యీ శాసనసభలో పలుమార్లు సభ్యులు పోట్లాడటము జరిగింది. కర్నూలు తాత్కాలిక రాజధాని అని తమకు, అందరికి తెలిసిన విషయమే. సర్కారు, రాయలసీమ ఆంధ్రులలో ఆంధ్ర రాష్ట్రోద్యమము ప్రారంభమైనందుకు దాని ఫలితంగా మనకు రాష్ట్రము ఏర్పడ్డదనే విషయముగూడా అందరికి తెలుసు. తాత్కాలిక రాజధాని నిర్ణయ విషయములో కొంతమందిలో రాను రాను అపోహలు బయలుదేరినవి. కారణమేమిటంటే, ఆంధ్రరాష్ట్రావతరణకు రాయలసీమ వారు సర్కారు జిల్లాలవారికి వ్యతిరేకులనే కారణమువల్ల గత జూన్ 5 వ తేదీన తాత్కాలిక రాజధానీ స్థలనిర్ణయము కర్నూలులో చేసినప్పటినుండి, శాశ్వత రాజధానికి స్థలనిర్ణయము జరగవలసిన సందర్భములో, అనేకమైన ప్రాంతీయ దురభిమానాలు, అపోహలు బయలుదేరినవి. రాయలసీమ వెనుకబడినది. రాయలసీమను అన్నివిధాల అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యముతో సర్కారు జిల్లాలవారు రాయలసీమవారు గతములో [illegible] శ్రీ బాగ్ ఒడంబడికను మన్నించవలెనని, ఆ ఉద్దేశ్యముతో రాజధాని

తాత్కాలికముగా కర్నూలులో పెట్టుటకు నిర్ణయించడం జరిగింది. సర్కారు జిల్లాలలో రైతు ప్రాబల్యము ఎక్కువగా వున్నందునను, రాయలసీమవారు వెనుకబడిన కారణం చేతను యీ శ్రీబాగ్ ఒడంబడిక అనేది వచ్చిందని మన పెద్దలు అంటున్నారు. ఈ ఒడంబడిక జరిగినతరువాత అప్పుడువున్న రాయలసీమ నాయకులు అందరుకూడ మద్రాసుతో కూడిన ఆంధ్రరాష్ట్రము కావాలని కోరుతూ వచ్చారు. ఆ తరువాత మహామహనీయుడైన శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆదేమాదిరి రాష్ట్రం కొరకు తదేక దీక్ష వహించి తుదకు వారి ఆత్మ బలిదాన ఫలితంగా, మనకు మద్రాసులేని ఆంధ్రరాష్ట్రం లభించింది. కాని శ్రీబాగ్ ఒడంబడిక జరిగినప్పటినుండి దేశములో పరిస్థితులు మారినందువల్ల మద్రాసు మనకు దక్కకుండా పోయింది. తరువాత హైదరాబాదు కొరకు కృషిచేస్తే, అది వస్తుందనే నమ్మకముతో రాయలసీమవాసులందరు, సర్కారు జిల్లాలవారి ఒప్పుదలతో తాత్కాలిక రాజధాని రాయలసీమలోవున్న కర్నూలులో పెట్టుటకు నిర్ణయించి ఏర్పాటు చేశారు. తాత్కాలిక రాజధాని నిర్ణయించే సమయములో కొంతమంది మొట్టమొదట తిరుపతి రాజధాని చేయాలని కోరారు. తిరుపతిని రాజధానిగా చేస్తే, అది రాజధానికి తగినది కాదని కొందరన్నారు సర్కారు జిల్లాలవారు కొంతమంది సభ్యులు నెల్లూరు రాజధానిగా చెయ్యాలని పట్టు పట్టారు. తరువాత రాయలసీమవారికి, సర్కారు జిల్లాలవారికి మధ్య తగాదావచ్చి, చివరికి అందరికి మధ్యప్రదేశముగా వుండే విజయవాడ-గుంటూరు నిర్ణయించాలని కోరారు. అక్కడకూడ రైతు ప్రాబల్యం ఎక్కువగా వున్నందున, రాజధానీ నగరము అభివృద్ధి కొరకు అయితేనేమి, వ్యాపారస్థుల నభివృద్ధి పరచగలందులకు అయితేనేమి, విజయవాడ-గుంటూరు ప్రదేశములకన్న తక్కువగాను యింకను అభివృద్ధికావలసిన ప్రదేశములు రాయలసీమలో ఎక్కువగాను వున్నందున, రాయలసీమ ప్రజాభ్యుదయమును దృష్టిలో పెట్టుకొనిగాని, శ్రీబాగ్ ఒడంబడికను మన్నించవలెననే దృష్టితోగాని, చివరకు రాయలసీమలో వున్న కర్నూలు పట్టణములో రాజధానిని తాత్కాలికంగా నిర్ణయించబడ్డది. ఈ రాజధాని ఏర్పడి కొద్దికాలమే అయినది. మనకు కొలదికాలములో విశాలాంధ్ర, హైదరాబాదు లభించగల అవకాశాలున్నవని వదంతులుగా వున్నవి. ఈ వదంతుల ఫలితముగా మనకు విశాలాంధ్ర ఏర్పడిన తరువాత మనమందరముకూడ యిక్కడినుంచి హైదరాబాదుకు పోవచ్చుననే సంకల్పము కలుగుతున్నది. ఇప్పుడు సభ్యులు శాశ్వత రాజధానికి స్థలనిర్ణయము చెయ్యాలని తీర్మానము ప్రతిపాదించబడ్డది. ఇందుకుగాను ప్రయత్నాలు జరుగుచున్నవి. హైదరాబాదు కొరకు మనమందరము ఏకగ్రీవముగా కృషిచేస్తే, విశాలాంధ్ర ఏర్పడి హైదరాబాదు మూడు సంవత్సరములలో లభిస్తుందంటున్నారు. అటువంటప్పుడు పెద్దలు చెప్పుతున్న యీ మూడు సంవత్సరాలలో హైదరాబాదువచ్చినదాకా యిక్కడనే వుండి, అది రాకపోతే, అటుతరువాత, అన్ని సౌకర్యాలుగల విశాఖపట్టణమునకు పోవచ్చునని అంటున్నాను. అట్లు కాకుండా యిప్పుడే యిక్కడినుంచి అక్కడికి పోవాలని పెద్ద ప్రయత్నాలు జరుగుతున్నవి. అంతే కాకుండా యింతవరకు విశాలాంధ్రోద్యమము సాగిస్తున్న పెద్దలు, యిక్కడ వున్న పెద్దలు అందరూ చేరి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నప్పటికికూడా, యీ మూడు సంవత్సరాలలోగా విశాలాంధ్ర ఏర్పడి, ఏ ఒక్కపైసా ఖర్చు పెట్టకుండా విశాలాంధ్రతో మన రాజధానిని హైదరాబాదులో పెట్టుకోవచ్చును. ఒకవేళ అట్లు జరగకపోతే, అంతవరకు యిక్కడనే వుండి, అటుతర్వాత విశాఖపట్టణము వెళ్లే ఆలోచన చేయ

వచ్చును గనుక సభ్యులందరి ఆమోదముతోనే యిక్కడినుంచి వెళ్లవలెనని చెబుతూ, యింతటితో విరమిస్తున్నాను.

(At this stage Deputy Speaker occupied the Chair)

Sri T. MALLAIAH:—ఉపాధ్యక్షా, విశాలాంధ్రగురించి అనేకమంది అనేక అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. చాలామంది సభ్యులకు విశాలాంధ్ర రాదనే అనుమానం వున్నట్లు తెలుస్తున్నది. ఇంతకు కమ్యూనిస్టు సభ్యులు ఏ దృష్టితో "విశాలాంధ్ర" అనే పేరుతో వారి పేపరును నడుపుతున్నారో నాకు అర్థము కావడములేదు. నిజానికి విశాలాంధ్ర పేపరు చాలా అభ్యుదయముగానే నడుపుతున్నారు. అది మాత్రము మెచ్చుకోవలసిన విషయమే అని అంటున్నాను.

Sri K. GOVINDA RAO—High Power Commission వస్తుందనే కారణంతో నడుపుతున్నాము.

Sri T. MALLAIAH:—High Power Commission వస్తుందని అనుకుంటే లాభమేమిటి? మనముకూడా, రాష్ట్రము వచ్చింది. ఏదో ప్రభుత్వము నడుపుకుంటున్నాము, అని తృప్తిపడితే లాభములేదు. భాషారాష్ట్రాలనేకము ఏర్పడవలసివున్నవి. High Power Commission వచ్చినప్పుడు మనము అందరము కలసి కృషిచేస్తే, భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన పరిశీలనకు వచ్చినప్పుడు హైదరాబాదు, తెలంగాణాలోవున్న భాషలు కమిషన్ వారి దృష్టికి తెచ్చి, మన తెలుగుప్రాంతాలు మనకు చేర్చవలసినదిగా ఆందోళన పూర్వకముగా సంపాదించుకోవచ్చు. అక్కడి ప్రజలు ఏ విధంగా యీ విశాలాంధ్ర కొరకు తహతహ పడుతున్నారో, ఆ ఉద్యమము ఏ విధంగా నడుపుతున్నారో గాని, నిజంగా విశాలాంధ్ర కొరకు కృషిచేయుడము మనకు పనిలేదు, అది తప్పక ఏర్పడి తీరుతుంది అని గట్టిగా చెప్పగలను. High Power Commission వచ్చిన కారణాల చేతను, విశాలాంధ్ర ఏర్పడవచ్చును. కర్నాటకులకు రాష్ట్రము వేరే ఏర్పడాలంటే, ముఖ్యంగా హైదరాబాదు విచ్ఛిత్తి తప్పదు. ఆంధ్రరాష్ట్రము ఏర్పడిన సమయములో బళ్లారి, హూవినగుడి, మొదలైన ఫిర్కాలతో సహా బళ్లారి ఏ విధంగా మనకు రాకుండా మైసూరులో చేర్చబడిందినీన్ని, సభ్యులందరికీ తెలిసియేయున్నది. ఈ ప్రదేశాలలో కర్నాటకులు ఎక్కువగా వున్నందువల్లనే అవి కర్నాటక ప్రాంతమైన మైసూరులో చేర్చడము జరిగింది. భాషారాష్ట్ర సిద్ధాంతాల కనుగుణంగానే, కేంద్రప్రభుత్వము యీ ప్రదేశాలను కర్నాటక రాష్ట్రములో చేర్చుటకు సమ్మతించింది. భాషారాష్ట్ర విభజనకు యింతకన్న వేరే నిదర్శనము అక్కరలేదు. ఐక్య కర్నాటక రాష్ట్రము ఏర్పడకపోతే, ఆంధ్రరాష్ట్రము కొంటనే నిలిచిపోయి యుండేది అనేది దృష్టిలో పెట్టుకోండి. ఐక్య కర్నాటక రాష్ట్రము ఏర్పడకూడదు అనే విషయములో రాజకీయ పరిస్థితి ఏ ప్రాంతంలోనూ ఉండదు అని కోసు మనవి చేస్తున్నాను. ఐక్య కర్నాటక ప్రాంతాలలో రాష్ట్రము ఏర్పడకూడదు అని చెప్పితే, వారికి రాజకీయ పరిస్థితి లేకనికూడా మనము రాజకీయంగా, అభివృద్ధికి కావాలంటే, ఆ తరువాత ఏ ప్రాంతం అయినా వారికి కావాలంటే, భాషాప్రయుక్త సిద్ధాంతాలనుబట్టి ఐక్య కర్నాటక రాష్ట్రం ఏర్పడి తీరాలన్న

అంటున్నాను. ఇప్పటికే కర్నాటక ప్రాంతాలలో కార్మికులు తెలిసి, తెలియకుండా భాషారాష్ట్రోద్యమము నడుపుతున్నారు. ఆ విషయముకూడా మనము దృష్టిలో వుంచుకో వలెను. ఎందుకంటే, అక్కడి కర్నాటకులు, ఆంధ్ర ప్రాంతాలకు సరిహద్దులలో నున్న కారణంచేత, యింతవరకు మనకు యీ ఆంధ్రరాష్ట్రము ఏర్పడటానికి, బళ్లారి జిల్లాలోని కర్నాటకుల ఆందోళన ఫలితంగా, వారియొక్క move వల్లకూడా జరిగియుండివచ్చునంటున్నారు. ఆంధ్రుల కూడలి ఎక్కువగా తెలంగాణా, హైదరాబాదు రాష్ట్రంలో వున్నది కాబట్టి, మనము విశాలాంధ్ర కొరకు గట్టిగా కృషిచేస్తే, అది ఏర్పడి తీరుతుంది అని నాకు నమ్మకము వున్నది. కర్నాటకరాష్ట్ర విభజనకు ముమ్మందే ఒక మార్గము ఏర్పరుస్తున్నామని ఆంధ్రరాష్ట్రం మొదట భాషారాష్ట్రముగా ఏర్పడుటకు కేంద్ర ప్రభుత్వం సమ్మతించి, మనకు భాషారాష్ట్రము ఏర్పరచింది. ఆంధ్రరాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితులను అభివృద్ధిపరచుకొనుటకు మనకు తెలంగాణాతో హైద్రాబాదు త్వరలో సంపాదించుకొనుటకు కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పకొగలిగితే, మనకు చిక్కులు శీఘ్రగతిన తీరిపోగలవు. హైదరాబాదు రాష్ట్రములో చాలా భాగము, మద్రాసు రాష్ట్రములోని కొన్ని ప్రాంతాలు, మైసూరు రాష్ట్రములో కొన్ని, ఉత్తరప్రదేశ్‌లో కొన్ని, ఒరిస్సాలో కొన్ని, మన ఆంధ్ర రాష్ట్రానికి చేర్చబడగల ప్రాంతాలు వున్నవి. ఈ ప్రాంతాలన్నియు మనకు రావాలంటే, High Power Commission వచ్చేటప్పటికి మనమందరము, యీ రాజధాని సమస్యను యిప్పుడు తలపెట్టక, ఏకగ్రీవంగా కృషి చేస్తేనేగాని, అవి మనకు లభించవు. కాబట్టి యీ విషయములో మనమందరము చేయవలసిన కృషి ఎంతో వున్నది. ఆ కృషి ఎంతో వుండగా, యిప్పుడు యీ రాజధాని సమస్యను పట్టుకొని ప్రేలాడుతూ, తగాదాలు పడుతూంటే, పూర్ణమైన ఆంధ్రరాష్ట్రము సంపాదనకు మన కృషి నిష్ఫలమగునని నా అనుమానము అని మనవి చేస్తున్నాను. కాబట్టి రాజధానిని ప్రస్తుతము, హైదరాబాదు, విశాలాంధ్ర విషయము తేలేవరకు, రాబోవు మూడు సంవత్సరములవరకు యిక్కడ కర్నూలులోనే వుంచి అటుపిమ్మట హైదరాబాదు రాకపోతే విశాఖపట్టణమునకో మరొక చోటుకో పోవచ్చునని విజ్ఞప్తి చేస్తున్నాను. కాబట్టి విశాలాంధ్ర, హైదరాబాదు విషయము తేలేవరకు యిక్కడనే రాజధానిని వుంచగలందులకు ఆమోదించమని సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను. 12-30 p.m.

*Sri P. PUNDARIKAKSHACHARYULU:—అధ్యక్షా! గవర్నరుగారి ఉపన్యాసంపై ఇంచుమించుగా మూడురోజులు జరిగిన చర్చలో ఆంధ్రరాష్ట్ర permanent రాజధాని ఎక్కడ ఉండాలనేదానిపై ఎక్కువగా చర్చ జరిగింది. ఈ చర్చసందర్భంలో వివిధసభ్యులు ఇచ్చిన ఉపన్యాసాలపైన నేనుకూడా నాకు అవకాశం ఇచ్చినప్పుడు నాఅభిప్రాయాలను వెల్లడించాను. ఇప్పుడుకూడా చర్చసాగుచున్నది. ఈ మూడురోజుల అనంతరం విషయాలను పరిశీలించిన పిమ్మట అప్పుడు నేను వెల్లడించిన అభిప్రాయాలు ఏమీ మార్పు చేసుకొనవసరం లేదని ఆనే దృఢపఱచుకొన్నానని విశ్వసిస్తున్నాను. ఈ రోజున ఆంధ్రప్రభ పత్రికలో ఒక విషయం చూచాను. అది శుద్ధ అబద్ధం. మాపార్టీకి సంబంధించిన విషయం అది. ఏమంటే మా పార్టీలో వివిధ సభ్యులు ఏవో సవరణలు ప్రతిపాదించామనీ, అన్ని విడిపోతే మేము కాంగ్రెసుపార్టీ తీర్మానం బలపరుస్తామని ఒక వార్త వున్నది. కాంగ్రెసుపార్టీ మేమూ ఒకటూ అని ప్రకటిస్తున్నాము. కాంగ్రెసుపార్టీ

[Sri P. Pundarikakshacharyulu] [30th November 1953

తీర్మానమని ఒకటి ఉందా అని కూడా ప్రశ్నిస్తున్నాను. కాంగ్రెసుపార్టీలో వివిధ సభ్యులూ అనేక తీర్మానాలు ఇచ్చినప్పుడు, ఏవి కాంగ్రెసు తీర్మానాల్లో తెలుసుకోలేని పరిస్థితిలో మేమున్నప్పుడు ఈ వార్తలు ఎవరు పుట్టిస్తున్నారో మాకు తెలియటంలేదు. దానికి నేను చాలా విచారపడుతున్నాను. ఐతే రాజధాని సమస్య విషయంలో ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రం ఇంత ఆలస్యంగా రావడానికి కారణం ఈ రాజధాని సమస్యయేనని మీ ఎదుట నొక్కి వక్కాణించు చున్నాను. ఈ రాజధాని సమస్య విషయంలో ఇంతరగడ చేయవలసిన అవసరమేమి వచ్చింది? మదరాసు ముఖ్యపట్టణంగా ఉంటేకాని మాకు రాష్ట్రం అక్కర్లేదు అని మన రాయలసీమ మిత్రులనలేదా? ఆంధ్రా యూనివర్శిటీ Waltair కు తరలించినప్పుడు ఈ శ్రీబాగు pact కారణమైనది. ఈ శ్రీబాగు pact మన్నించాలన్నారు. రాష్ట్రం రావడానికి కారణమైనదే శ్రీబాగు pact. అల్లాంటప్పుడు ఆ శ్రీబాగ్ పాక్టు దేనికి కారణమైందని నేను ఒక్కమాటు నెమరువేసుకుంటూ ఉన్నాను. శ్రీబాగు pact కారణం ఏమిటి? Andhra University Jurisdiction ని గురించి కట్టమంచి రామలింగారెడ్డిగారు గట్టి ప్రయత్నం చేశారు. రాయలసీమ కళాశాలలు Andhra University కి అనుబంధంచేయాలన్నారు. కొంతకాలం Ganjam and Koraput జిల్లాలు Andhra University area లో యున్నవి. విజయవాడ మధ్య ప్రదేశంగా యున్నదని అక్కడ ఉంచలేదు. అప్పుడు గంజాం కోరాపుట్టి జిల్లాలు కూడా ఉన్నప్పుడు వాల్తేరు కూడా మధ్యగానేయుంది. గంజాం, కోరాపుట్టి తీసివేసిన తరువాత కూడా ఆంధ్రా యూనివర్సిటీ వాల్తేరునుంచి తీసివెయ్యలేదు. ఇప్పుడు విజయవాడ రాజధాని కావాలంటే విశాఖపట్నం చేస్తామనడంలో అంతరార్థం ఏమిటో తెలియడంలేదు. గవర్నరుగారి ప్రసంగంమీద చెప్పినప్పుడు ఒక్క విషయం చెప్పాను. ఆంధ్రరాష్ట్రాన్ని ఇంతకుముందు రెండు భాగాలుగా ఉన్నదాన్ని మూడుభాగాలుగా చీల్చి పరిపాలించడానికి ఉద్దేశ్యమనుకోండి, ఇతర ఉద్దేశ్యమనుకోండి చేస్తూఉన్న కుతంత్రంగాని, ఏదో మా శ్రీకాకుళం విశాఖజిల్లాలమీద అభిమానంతో తెచ్చిన తీర్మానంకాదు. అభిమానం ఉంటే తాత్కాలిక రాజధాని విశాఖపట్టణంలో పెట్టుకోమని చెప్పినాడే వాంఛూగారు, దానికి అప్పుడు అడ్డమేమి వచ్చినది? శ్రీబాగు pact లాంటిదే ఒకటి జరిగింది. మద్రాసు Legislative Hostel లో దానికి శ్రీకాకుళం జిల్లా సభ్యులం మాపార్టీవారము కారకులం కాదు. ఆ pact హైకోర్టును గురించనివిన్నాను. ఆ మధ్య గవర్నరుగారి ఉపన్యాసంమీద మా జిల్లాసభ్యులు ఉపన్యసించారు. దానిలో చూస్తే హైకోర్టు మాకు కావాలి. రాజధాని హైదరాబాదు వచ్చేవరకూ చర్చించ నవసరంలేదని చెప్పిన విషయం ఈ సందర్భంలో సభవారి గుర్తుకు తెస్తున్నాను. మా రెండు జిల్లాల శాసనసభ్యులలో ఎక్కువమంది అభిప్రాయంకాదని మనవి చేస్తున్నాను. ఐతే మొన్న గవర్నరుగారి ప్రసంగంమీద చర్చలో విజయనగరంరాజాగారు, నేను ఒకవిషయం చెప్పాము. ఆ విషయం చీల్చి పరిపాలించుటకు ఒక ప్రముఖనాయకుడు ఒకప్పుడు మా మిత్రుడు ఒక విషయం చెప్పాడు. ఆంధ్రరాష్ట్రాన్ని పాకిస్థాన్ వలె మూడు భాగాలుగా విభజించి, దానిలో West Pakisthan రాయలసీమ జిల్లాలుగా ఉంటాయని, East Pakisthan విశాఖపట్టణం శ్రీకాకుళం జిల్లాలుగా ఉంటాయని, మధ్యజిల్లాలు మూడోభాగంగా ఉంటాయని (నవ్వు). ఆమధ్యనున్న ప్రదేశం సామాన్యమైన ప్రదేశంకాదు. ఆంధ్రరాష్ట్రంవచ్చి ఇక్కడ [illegible]

కూర్చున్నామంటే ముఖ్యంగా ఈ మధ్య ఆంధ్రదేశంలో ఉన్న ప్రజలే, వారి చైతన్యమే కారణమని మనవి చేస్తున్నాను. తిరిగి చెప్పేదేమిటంటే మా పార్టీసభ్యులలో ఎట్టి మార్పు లేదు. అందువల్ల మన ఆంధ్రదేశానికి మధ్యప్రదేశంలో యున్న గుంటూరు-విజయవాడ ప్రాంతాన్నే మీరు బలపరచమని కోరుతూ, ఇంకో విషయం జ్ఞాపకం చేస్తున్నాను. మదరాసురాష్ట్రానికి మదరాసురాజధానిగా ఉంది. దాన్ని ఎవరూ తీసివేయమనిగాని మార్పు చేయమనిగాని కోరలేదు. Administrative Convenience కోఱకు మన కాంగ్రెసు ప్రముఖ నాయకుడూ, అధినేత గవర్నరుజనరలు పదవినికూడా నిర్వహించిన రాజగోపాలాచారిగారు ఏమన్నాడో మీకు జ్ఞాపకం చేస్తున్నాను. మదరాసు రాష్ట్రానికి మధుర లేక తిరుచినాపల్లి రాజధానిగా ఉండతగినవన్నారు. ఎందువల్ల? తమిళనాడుకు మధ్యగా ఉన్న ప్రదేశాలవడంచేత. అందుచేత మన ఆంధ్రదేశం నడిబొడ్డులోయున్న గుంటూరు - విజయవాడనే మీరు బలపరుస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

(At this stage the Speaker resumed the Chair)

* Sri K. VENKATANARAYANA DORA:— అధ్యక్షా, రాయలసీమ విజయవాడలమధ్య వివాదాలు వచ్చినపుడు నేను విశాఖపట్టణం రాజధానిగా చేయాలనే తీర్మానం తీసుకువచ్చినపుడు మా విశాఖపట్నంజిల్లా సభ్యులే వ్యతిరేకించారు. వ్యతిరేకించడమే కకుండా నా తీర్మానం బలపర్చినవారే లేకపోయారు. ఆ వ్యతిరేకించడంలో కృషికార్ లోక్ పార్టీలో ఈ తీర్మానము తీసుకువచ్చిన శ్రీ లక్ష్మీనరసింహాందొర గార్కిగానీ దాస్ గార్కిగానీ తాహత్తులేదు. నేను ముందు ఈ తీర్మానమును తీసుకువచ్చినప్పుడు వీరంతా వ్యతిరేకముగా ఓటుచేశారు. ఈ తీర్మానమును నేను 25-7-53 తీసుకువచ్చినపుడు శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లావారే ఓడించారు. ఆ తీర్మానానికి ఎవరిపేరు పెడితే బహ్మరాక్షసి బాధిస్తుందో అని అందరూ వ్యతిరేకించారు. పేపర్లు కూడా నా పేరుపెడితే భయమనీ కృషికారులోక్ పార్టీలో ఒకరనీ వ్రాశాయి. కాంగ్రెసు పార్టీలో 5 గురు సభ్యులు మాత్రం అపుడు బలపరచినారు. ఇప్పుడు అదే తీర్మానం వచ్చింది. మయసభలేని భారతయుద్ధమెక్కడిది. ఈ కర్నూలు రాజధానీ తీర్మానమే యింతట్కి కారణం. ఇందులో చాలా ధూరణహోమం వున్నది. 1956 అక్టోబరు తరువాత అని ఈవేళ తీర్మానాలు చేస్తే ప్రజలు నమ్మటకు వీలులేదు. యిప్పటికే చాలా సొమ్ము ఖర్చు అయింది. 56 నాటిక్కి ఎంత సొమ్ము ఖర్చుఅవుతుందో చెప్పగలరా? 1956 నాటిక్కి ఈ శాసనసభలో మనముంటామా? యిప్పటికి అప్పుడే దెబ్బలు తింటూయున్నాము. 56 నాటిక్కి ఎన్ని మర్డర్సు చేస్తారో! గాన ఏప్రిల్ 54 నాటిక్కి రాజధాని తరలించండి. దానికి సవరణ ఇచ్చాను 1954 ఏప్రిల్ అని. విశాఖపట్టణానికి మీరు యూనివర్సిటీ ఇస్తే అక్కడ జమీందారులు, రాజాలు లక్షలు, కోట్లు ఇచ్చి దాన్ని పెద్ద విద్యాసంస్థగా చేశారు. కీర్తిశేషులు జయపురం మహారాజా రాజావిక్రమదేవవర్మ ఇచ్చిన ఒక లక్ష రూపాయల విరాళంతో యూనివర్సిటీ నిలువగలిగింది. వీటన్నింటి ఫలితంగా అక్కడకు వచ్చిన విద్యార్థులు ఉత్సాహవంతులుగా ఆరోగ్యవంతులుగా వుండి ఉన్నత విద్యను పొందగలిగారు. నేను ఈ సభలో ఇంతవరకు ఏ పక్షానికీ వ్యతిరేకంగా పని చేయలేదు అని మనవి చేస్తున్నాను. నేను పెట్టిన తే. 1-4-53 సవరణను ఆమోదిస్తే 6 మాసాల టైమ్ చాలును అని చెబుతున్నాను. విశ్వనాథం పంతులుగారు, దయవుంచి పంపిస్తే స్వల్పము ట్రేయిన్‌లో ఇక్కడ వుండే ఆఫీసులు, ఆఫీసర్లు - మద్రాసులో వుండే

ఆఫీసులతోసహా పంపిస్తే 6 మాసాల్లో విశాఖపట్నంలో వారికి కావలసిన ఏర్పాట్లు చేయవచ్చును. రేపు గవర్నరుగారు వచ్చినా ఆవా మహల్లో వారి బసకు ఏర్పాటు చేయవచ్చును. 6 నెలల టైమ్ ఇమ్మని నేను అడుగుతున్నాను. విశాఖపట్టణం మార్చ దలచుకుంటే 6 నెలల్లో మార్చవచ్చునని చెబుతున్నాను. అంతేకాని ఇదంతా మా నెత్తిన పెట్టడానికి, 1956 వరకు పొడిగించి గడువుపెట్టి, గుంటూరు, విజయవాడ, విశాఖపట్టణ నగరాల్లో ఏదో ఒకటి అనడం అక్రమం, అన్యాయం అని మనవి చేస్తున్నాను. గానీ 1956 సంవత్సరం విశాఖపట్నం తరలించడమన్నది శుద్ధమోసము. యిది తరలించే ఉద్దేశ్యము ఎంతమాత్రమూ కాదు. 54 ఏప్రిల్ కు బలపెట్టండి. 1956 నాటికి మార్చమనడములో ఉద్దేశ్యము ఏమిటో ఈ సభికులు, ప్రజలు గుర్తిస్తుయున్నారు. విశాఖ, శ్రీకాకుళం జిల్లాలవారు మోసపోకూడదు. విభజించి పరిపాలించడమే యిందులో ముఖ్య ఉద్దేశము. దేవుడు దయమూలాన నా అమండ్ మెంట్ ముందువచ్చింది. సత్యం వున్నచోట దేవుడు వుంటాడు. దేవుడు లేడా అని మాత్రమే అడుగుతున్నాను. మిత్రుడు లక్ష్మణదాసు వున్నాడు. మా జిల్లా సభ్యులే అనేక త్రోవలు తొక్కుతున్నారు. (గంట) క్షమించండి. నాకు 5 నిమిషాలు కావాలి. నేను వెనుకబడ్డ వాణ్ణి (నవ్వు). నాకు కొంచెం అవకాశం ఇవ్వాలి. 1954 ఏప్రిల్ కు విశాఖపట్నం పోదాం అని అందరూ ఆమోదిస్తే ఆరు నెలల్లోపోవచ్చునని మనవిచేస్తున్నాను. ఆనాడు విశాఖపట్నం గురించి రెండు ముక్కలు చెప్పడానికి స్పీకరుగారు ఒప్పుకోలేదు. తరువాత ఢిల్లీకిపోయి పెద్దలను కలుసుకుని మాట్లాడాను. వారే ఆంధ్రరాష్ట్ర రాజధానిని నిర్ణయించివుంటే ఇన్ని చిక్కులు వచ్చి వుండేవా? నేను మిత్రులందరికీ తిరిగి మనవిజేస్తున్నాను. 6 మాసాల్లో అనుకూలంగా వుండేలా విశాఖపట్నం రాజధానిగా చేసుకునేందుకు వీలుగా వుండే సవరణను ఆమోదించవలసిందని కోరుతున్నాను. లేనిచో 1956 విశాఖపట్నం తీర్మానము గెలిపించుటకంటే ఓడించడము మంచిది.

* **Sri N. SANKARA REDDI** :— అధ్యక్షా, నేడు ఈ సభ్యులముందర వున్న తీర్మానం, దానికి అనుబంధంగా వచ్చిన సవరణ లిస్టు చూస్తే చాలా విచారకరంగా వుంటుంది. మొన్న జూన్ 5 న కర్నూలు ఆంధ్రరాష్ట్రానికి అంతకీ తాత్కాలిక రాజధానిగా కనుక అంతా ఏర్పాటు చేసుకొని మెజార్టీ తీర్పుతో ఇక్కడ ప్రారంభించాము. ఈ రాష్ట్రం ఏర్పడి రెండు నెలలు మాత్రమే అయినది. చాలా పసితనంలో వున్నది. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని ఆయువుపట్టు, ప్రాణం. దాన్ని ఇప్పుడు మళ్లీ రెండు మూడేళ్లలో తరలించాలి అనే తీర్మానం, రెండు ఏళ్లలో మూడుఏళ్లలో, ఎంతో దీర్ఘం అయితే 6 నెలల్లో అనికూడా సభ్యులు అభిప్రాయాలనిస్తున్నారు. ఇది అంతా చూస్తే ఆంధ్రరాష్ట్ర ప్రతినిధులైన శాసనసభ్యులు ఒక రాజధాని విషయమే కాక ఏ విషయం వచ్చినా విభిన్నాభిప్రాయాలను కలిగి ఒక తీర్మానానికి వచ్చి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి దాన్ని కార్యాచరణలో పెట్టి, అభ్యుదయం సాధించగలరా అన్న సంశయం కలుగుతుంది. భాషారాష్ట్రాలు ఏర్పడాలి అని అందరం కోరాం. అవి ఏర్పడితే సహజరాజధాని హైద్రాబాదు వస్తుందని అనుకున్నాం. ఈ పరిస్థితుల్లో తాత్కాలిక రాజధాని విషయమై చిక్కులు పడుతూ, రాజధానిని మైళ్లలో తిప్పుతూ వుంటే ఇతర భాషారాష్ట్రాలు ఏర్పడితే ఎంత గలిబిలపడతారో అని Government of India నిజంగా ఆలోచించవలసి

30th November 1953] [Sri N. Sankara Reddi]

వుంటుందని తెలుస్తున్నాను. ఆంధ్రోద్యమ చరిత్రను పురస్కరించుకుని, దానితో ఏర్పడిన శ్రీ బాగు ఒడంబడికను అనుసరించి, అన్ని విషయాలు సౌకర్యాలుకూడా గమనించియే మనం అందరం ఇక్కడ తాత్కాలిక రాజధానిని ఏర్పాటుచేసుకున్నాం. ఎక్కడను మార్చవలసినా కొన్ని ఇబ్బందులు వుంటాయి. ఆంధ్ర హైకోర్టు locate చేయడానికి కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి అని గమనించవలసి వుంటుంది. నేడు ఈ తీర్మానం ఎవరి ఒత్తిడివల్ల వచ్చింది అనే సంగతి ప్రజలు గ్రహించగలరు. ఆ ఒత్తిడి లేకపోతే ఈ Non-official తీర్మానం ఇన్ని సవరణల లిస్టుతో వచ్చివుండేది కాదు. ఇప్పటికైనా ఆంధ్ర సభ్యులు ఈ ఒత్తిడి మానుకొని తాత్కాలికమని ఎనుకున్నది విశాలాంధ్ర వచ్చి హైద్రాబాదు సహజ రాజధాని అయేవరకు మార్చకుండా అంగీకరించమని కోరుతున్నాను. హైద్రాబాదు మనకు రాదని తేలినపక్షంలో మనకువున్న చిన్నపట్టణాల్లోకి యోగ్యమైన విశాఖపట్నంలో రాజధాని ప్రారంభించుకోవచ్చును. మనకు సరియైన పట్టణాలు underground drainage, కాంక్రీటు రోడ్లతో లేనేలేవు. వున్నవాట్లలో విశాఖపట్నం తల మాణిక్యము.

An hon. Member:—మొదట మీరు తిరుపతి అన్నారు.

Sri N. SANKARA REDDI:—తిరుపతికూడా ఒకవిధంగా తగుస్థలమని, రాజధాని పెట్టుకోవచ్చునన్నాను. అంతేగాని ఈ గజిబిజి పనికిరాదని మనవిచేస్తున్నాను. అందరూ withdraw చేసుకోవలెనని సభ్యులందరికీ కర్నూలు పౌరుల తరఫున కోరుతున్నాను. విశేషంగా చెప్పవలసిన పనిలేదు, దీనికి కారకులు ఎవరైనది అందరూ గ్రహిస్తారు. లేనిపోని confusion లేకుండా చేయడం అవసరం అని కోరుతూ నేను విరమిస్తున్నాను.

Sri T. POTHA RAJU:—అధ్యక్షా, మన నాయకులు చెబుతున్నటువంటి మాటల్ని వింటూవుంటే అసలు ఎంతవరకు నమ్మాలో అని అనుమానం వేస్తున్నది. ఇప్పుడు మన గౌరవనీయులైన శ్రీ శంకరరెడ్డిగారు మాట్లాడారు. నేను వాస్తవంగా చెప్పేకట్లయితే వారు గుర్తున్నంతవరకు యిదివరకు 'వారి అభిప్రాయంలో తిరుపతి ముఖ్యపట్టణంకు సరైనదని చెప్పారు. తరువాత కర్నూలు. 12-50 p.m.

Sri N. SANKARA REDDI:—కర్నూలు ఆంధ్రదేశానికి Central గా వున్న పట్నం అని గుర్తించాలి.

Sri T. POTHA RAJU:—తరువాత కర్నూలు బలపరిచారు. Temporary; Permanent అనే టటువంటి గారడీ సాగుతోంది. తరువాత శ్రీ శంకరరెడ్డిగారు ఒక statement యివ్వడం జరిగింది. కర్నూలు ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యపట్టణం మాత్రమే కాదు. విశాలాంధ్ర ఏర్పడినప్పుడుకూడా ముఖ్యపట్టణంగా కర్నూలు వుంటుందని శ్రీ శంకరరెడ్డిగారు చెప్పారని నా వుద్దేశం. వారిచ్చిన statement లను గురించి చెప్పాలంటే నా కిచ్చిన 5 నిముషాలు చాలవని మనవిచేస్తున్నాను.

ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువగా వుంటుందనే నమ్మకంతో మన నాయకులు యిలాంటి ప్రకటనలు చేస్తున్నారనిపిస్తోంది. ప్రజలు ఏమీ మరచిపోరని మనవిచేస్తు

న్నాను. ఇప్పటి కిప్పుడే 3, 4 సార్లు ప్రతిపాదనలు changed రూపంలో రావడం, ముఖ్యపట్న సమస్య ఏదో విధంగా భగ్నపరచడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తున్నది. అసలు ఈ సమస్య కాకుండా పంతులుగారు, శ్రీ విశ్వనాథంగారు ఆటంకాలు పెట్టి ప్రయత్నం చేశారు. తరువాత 27 తారీఖున ఒక ప్రకటన, 28 తారీఖున యింకొక ప్రకటన చేయడం జరిగింది. ఇప్పుడు ఒక తీర్మాన రూపంలో వస్తున్నారు. ఇవన్నీ చూస్తే మన నాయకత్వం పూర్తిగా ఊబిలో దిగి, బయటికి తీయబోయే స్నేహితుల్ని కూడా ఊబిలో దింపేవానిలాగ వున్నది. మద్రాసు లేనటువంటి ఆంధ్రరాష్ట్రానికి నేను మంత్రిగా వుండటంకాదు, శాసనసభ్యుడుగా కూడ వుండను అని యిదివరలో వారు చెప్పినది మనకు గుర్తున్నది. అలాంటప్పుడు మన నాయకుల మాటలు విశ్వసించలేక పోతున్నాం. ఈ విషయం ప్రజలు, ప్రజల తరఫున వచ్చిన సభ్యులు జాగ్రత్తగా యోచించవలసియున్నది. ఇటువైపు వున్నవారు, అటువైపు వున్నవారు ఈ తీర్మానాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ తీర్మానం చేసినట్లయితే చాలా ప్రమాదకరమైన పరిణామాలు వస్తాయి. కర్నూలులో ఒక అడుగుపెట్టారు. ఇప్పుడు విశాఖపట్నంలో రెండో అడుగు పెట్టబోతున్నారు. ఏ శ్రీబాగు ఒడంబడిక గురించి ఉపన్యాసములు చేస్తూ వచ్చారో, ఏ శ్రీబాగు pact కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారానికి వుపయోగించుకున్నారో, ఆ శ్రీబాగు pact ఇప్పుడు ఎందుకు గుర్తించడంలేదు? ఇదివరకు కర్నూలు నిర్ణయం బలపడడానికి రాయలసీమ sentiment రెచ్చగొట్టారు. ఇప్పుడు వెనుకబడివున్న శ్రీకాకుళం, విశాఖపట్నం sentiment move చేసే ఎత్తుగడతప్ప సబబు అయిన, న్యాయమైనటువంటి మంచి నిర్ణయం అనుకోవడంలేదు. అందువల్ల జాగ్రత్తగా యోచించాలి. రాయలసీమ ప్రజలనీ, విశాఖపట్టణ ప్రజలనీ యిలాంటి విభేదాలు పెట్టడం తప్పు. వైషమ్యాలను రెచ్చగొట్టే ప్రయత్నం ఎవ్వరూ హర్షించలేరు. విజయవాడ కమ్యూనిస్టులు సూచించినారన్న కారణంచేత దాని యోగ్యత విస్మరించరాదు. ఈ రాజధాని సమస్య సబబుగాను, న్యాయంగాను పరిష్కారం కావాలంటే గుంటూరు-విజయవాడ ప్రాంత తీర్మానం ఆమోదించమని విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

**Sri K. V. S. PADMANABHA RAJU:**—అధ్యక్షా, ప్రస్తుతం ముందున్నది చాల ముఖ్యమైనటువంటి సమస్య అని భావిస్తున్నాను. రాజధాని నిర్ణయం న్యాయంగా జరగాలని భావిస్తున్నాను. ప్రభుత్వం తరఫున శ్రీకాకుళం శాసనసభ్యులు శ్రీ లక్ష్మణదాసుగారు విశాఖపట్నం రాజధానిగా ప్రతిపాదించడం ఆశ్చర్యంగా వున్నది. శనివారంనాడు ప్రకాశం పంతులుగారు యీ సమస్యమీద యీ House లో ఒక statement చేశారు. ఇప్పుడు విశాఖపట్నం తీర్మానం తీసుకురావడానికి కారణం ఏమిటి? అని శ్రీకాకుళం, విశాఖపట్నంవారిని గమనించవలసినదిగా కోరుతున్నాను. విశాఖపట్నం, శ్రీకాకుళం సభ్యులను ముఖ్యపరచే యీ నిర్ణయం చాలా దూరదృష్టితో ఆలోచించాలని మనవిచేస్తున్నాను. దీనిలో divide and rule policy స్పష్టంగా కనుపిస్తున్నది. విశాఖపట్నం అంటే శ్రీ లక్ష్మణదాసుగారికే గాక, నాకుకూడా అభిమానం వున్నది. విశాఖ ప్రజలకు యీ నాడు కావలసినది రాజధానికాదు. విశాఖపట్నంలో 24 minor irrigation ప్రాజెక్టులు నిర్వహింపబడవలసియున్నది. గండికోట, ఆరుండేలు Dam లాంటి అభివృద్ధి ప్రాజెక్టులు తక్షణం ప్రారంభించడానికి చర్య తీసుకోవలెను.

30th November 1953] [Sri K. V. S. Padmanabha Raju]

వాఞ్ఛూగారి అధ్వర్యాన High Power Commission ఏర్పడి 55 ఏప్రిలులోగా విశాలాంధ్ర విషయం తేలుతుంది. ఆంధ్రరాష్ట్రానికి మధ్య ప్రదేశమయిన విజయవాడలో రాజధాని ఏర్పడాలని కమ్యూనిస్టులు అన్నారు. ఉపన్యాసాలు యిచ్చారు. Non-official day యిది కాబట్టి యీనాటి నిర్ణయం ప్రభుత్వంమీద binding గా వుండదు కాబట్టి, శనివారంనాడు మా సవరణను బలపరచకపోవడంలో కమ్యూనిస్టులు తప్పటడుగు వేశారు. ఇది చాలా విచారకరమైన సంగతి. రాయలసీమ అంటే అభిమానం ఒలకపోస్తూ వచ్చినవారు యీనాడు మళ్లీ యీ రకపు తీర్మానం ప్రతిపాదించడంలో వారి రాయలసీమ అభిమానం ఎక్కడకు పోయింది? ప్రాంతీయ విభేదాల్ని రెచ్చగొడుతూ, దేశ క్షేమదృష్ట్యాగాక రాజకీయ ప్రయోజనాలకు యీ రాజధాని సమస్యను వినియోగించుకోవడం చాలా విచారకరమైన సంగతి. పరిపాలనకు అనువుగావున్న స్థలమని, ఆంధ్ర దేశానికి కేంద్రంలో వున్నదని చెప్పి మేము మా ప్రాంతీయ అభిమానం మరచి విజయవాడకు vote చేశాం యిదివరకు. మొన్న శనివారంనాడు కమ్యూనిస్టులు మా సవరణను బలపరచివుంటే యీ పాటికి రాజధాని విజయవాడ అని నిర్ణయింపబడియుండేది. కాని మా మిత్రులు కమ్యూనిస్టులు ప్రభుత్వపక్షం వహించడంలో తప్పటడుగు వేశారు.

ఈ non-official day లో రాజధాని విషయమై కమ్యూనిస్టులు అవకాశం తీసుకొంటున్నారు. మొన్న గవర్నర్ ఉపన్యాసంపై చర్చించే సందర్భంలో ఏప్రిల్ 1 వ తేదీ 1955 వ సంవత్సరానికే, విశాలాంధ్ర వచ్చినా రాకపోయినా ఈ రాజధానిని గుంటూరు - విజయవాడలో పెట్టవలయునని నేను తెచ్చిన తీర్మానంపై ఓటింగ్ జరిగినప్పుడు అందులో కమ్యూనిస్టు పార్టీవారు పాల్గొనలేదు. అందులో పాల్గొనివుంటే బాగుండేది. వారు అప్పుడు వచ్చిన అవకాశాన్ని వినియోగించకుండా, ఇప్పుడు ఆగస్టు 1 వ తేదీ, 1955 వ సంవత్సరంలోపల, విశాలాంధ్ర రాకపోతే విశాఖపట్టణం శాశ్వత రాజధానిగా చేయాలనే కాంగ్రెస్ పార్టీ వారు తెచ్చిన తీర్మానంపై జరుగుతున్న ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. అందుకు నాకు చాలా ఆశ్చర్యంగాను, విచారకరంగానూ కూడా వుంది. వాళ్లుకూడా మనస్సులో బాధపడుతున్నారనుకుంటూను. మొదట వారు కర్నూలును నిర్ణయించేటప్పుడు శ్రీబాగ్ పాక్ట్ ననుసరించి రాయలసీమలోనే రాజధాని పెడుతున్నామన్నారు. అప్పటి నిర్ణయం ప్రకారం విశాలాంధ్రవచ్చి హైదరాబాద్ శాశ్వత రాజధాని అయ్యేవరకు కర్నూలే తాత్కాలిక రాజధానిగా వుండాలని వుంది. వారు చేసిన ఆ నిర్ణయాన్నే వారు ఇప్పుడు మార్చుకొంటున్నారు. 1955 సంవత్సరం ఆగస్టు 1 వ తేదీకి ఇక్కడనుంచి రాజధానిని విశాఖపట్నం తరలించివేస్తే అప్పుడు మాత్రం రాయలసీమ ప్రజలు ఆందోళన చేయరా? అది ప్రజలలో ప్రాంతీయాభిమానాలు కల్పించి ప్రజలలో చీలికలు రావా? ఈ నిర్ణయం ఈ విధంగా మార్చినట్లైతే రాయలసీమ శాసనసభ్యులు ఒప్పుకున్నారా? అలాంటప్పుడు ఇంతవరకు రాయలసీమ శాసనసభ్యులు రాయలసీమ ప్రజల హక్కులకు పోరాడుతూ వచ్చారు. ఈ నిర్ణయం చేయునప్పుడు వారు వారి ప్రజల హక్కులమాట మరచిపోయారా? 1955 వ సంవత్సరం తరువాతనైనా సరే యిచ్చటనుంచి రాజధానిని విశాఖపట్టణమునకు తరలించేటప్పుడు రాయలసీమ ప్రజలు ఆందోళన చేయకుండా వుండరు. అందుచేత గుంటూరు-విజయవాడలో రాజధానిని 1955 సంవత్సరం తరువాతనైనా పెడితే అది ఆంధ్ర దేశానికి యిటూ మధ్య అందరికీ అందుబాటులో వుంటుంది. ఒకవేళ విశాలాంధ్ర వచ్చినా అది రాష్ట్రాని

కంటేకూ మధ్య వుంటుంది. అప్పుడు ప్రజాభిప్రాయానికి కూడా అనుగుణ్యంగా కూడా వుంటుంది. అందుచేత వారి నిర్ణయాన్ని గుంటూరు-విజయవాడకు మార్చుమని శ్రీ ప్రకాశం పంతులుగార్ని, శ్రీ సంజీవరెడ్డిగార్ని కోరుతున్నాను.

(After Lunch: 3 p. m.)

Sri T. NAGI REDDI:—అధ్యక్షా, సభలో ఒక మంత్రిగారుకూడ లేనప్పుడు యెవరు మాట్లాడుతున్నట్లు, యెవరు వింటూన్నట్లు? ఏ Leader of the House గాని, Deputy Leader of the House గాని వుండి వుండాలి. బహుళః యిద్దరు గాని, వుండి వుండాలి. Non-official motion మీద చర్చవచ్చినప్పుడు, కనీసము ఒక్క మంత్రిగారైనా సభలో వుండిన బాగుంటుందని నా అభిప్రాయము.

Sri K. GOVINDA RAO:—అధ్యక్షా, ఈ రోజు తీర్మానం విషయంలో దాని mover ఎంతెంతో చెప్తూవచ్చారు. కాని యీ Assembly Hall కు ముందు వరం డాలో ఒక తేనెతుట్టె కనుపిస్తున్నది. అది, యీ తీర్మానం విషయంలో మంచిదా? చెడ్డదా? తెలుపవలసినదిగా కోరుచున్నాను.

Sri G. SATYANARAYANA:—అధ్యక్షా, గత రెండు మూడు దఫాలు మనం రాజధాని సమస్యను గురించి, జూన్ మాసంలో ఒకసారి జూలై మాసంలో మరొకసారి, తిరిగి రెండు రోజులక్రితం, ఒకసారి చర్చించుకుంటూ వచ్చాము. ఇప్పుడు శాశ్వత రాజధాని యెక్కడ వుండాలనే నిర్ణయం చేయవలసిన సమయంలో, గవర్నరు వుపన్యాసమునకు ఒకసవరణగా గాకుండా, రాజధాని సమస్యను వేరొక తీర్మానం రూపంలో తీసుకొనిరాబడినప్పుడు, ఈ తీర్మానమును అమలు పర్చాలా లేదా అనేవిషయము కొందరిలో సందేహంగా వుంది. దాన్ని మీ ద్వారా సందేహ నివృత్తిచేయాలని ఆశిస్తున్నాను. ఇది సామాన్యమైన విషయంకాదు. ఇది మన తెలుగు జాతికి, తెలుగు ప్రజానీకానికందరకు జీవన్మరణ సమస్య. మన భావి తరాల వారు ఎంతో సంతోషించవలసిన సమస్య. దీన్ని అమలు జరుపుదురా లేదా అనే విషయం వచ్చినప్పుడు యిది ప్రభుత్వముపైన విధిగా అమలు జరుపవలసిన బాధ్యతవుందని చెప్తున్నాను. మన ప్రధాని పండిట్ నెహ్రూగా, హోమ్ మంత్రి శ్రీ కట్జూ దీన్ని అమలు పర్చాలని, వారిపై యీ గురుతరమైన బాధ్యత వుందని, మీ ద్వారా వారికి తెలియ జేస్తున్నాను. ఈ నాటికైనా, యీ రోజుకైనా, రాజధాని సమస్య విషయంలో ఒక నిర్ణయం చేయడం మంచిది. ఈ విధంగా ప్రత్యేక సమావేశములు ప్రతిరోజూ సమావేశ పరుస్తూ యీ సమస్యను చర్చించుకొంటూపోతే, మన మంత్రివర్గ విస్తరణ అన్నిరోజుల చర్చతోపాటుకూడ పెరుగుతుందని నాకు సందేహం వుంది. 5 రోజులు చర్చించడంతో 5 గురు మంత్రులతో మన రాష్ట్రం యేర్పడింది. చివరకు మన మంత్రిమండలి ఎనిమిది రోజుల చర్చతో, ఎనిమిదిమంది మంత్రులతో వున్నాము. ఈ రోజు చర్చతో యింకా యెంతమంది మంత్రులు పెరుగుతారో తెలియకుండా వుంది. ఈ రోజున Bezwada-Guntur అనే విషయం చర్చకు తీసుకు వచ్చారు. దీన్ని గురించి అక్షేపణ చెప్పడానికి శక్తి మన పెద్దలు చెప్పినట్టువంటివి అంగీకరించినట్టువంటివి, అయిన శ్రీ టాంగుటూరి ప్రకాశం

మన్నించలేని పెద్దలు యీ తీర్మానాన్ని వారు త్వరలో యేమిచేయబోతున్నారో, ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు నేను మనవిచేస్తున్నాను. శ్రీ T. Viswanadham గారు మాటలు చెప్పాలంటే, వారు యింతవరకు జరిగిన చర్చలు, జూన్‌లో జరిగిన చర్చలను బట్టి చూస్తే, వారు మనకు నీతి సూత్రాలను, నైతిక ధర్మాన్ని బోధిస్తున్నారు. వాటిని కనుక, మనం తీసుకుంటే అవి వారి స్వంత అభిప్రాయాలై వుండవచ్చని తెలుస్తుంది. అవి తీసుకోనినట్లైతే, మనం ధర్మస్థానంనుంచి శృతులలోకి పోతాము. జూన్ 5వ తేదీన యిచ్చినటువంటి వుపన్యాసంలో యిది ఒక భాగమై వున్నది. అది ఒకసారి మీకు మనవి చేస్తున్నాను. అది యేమిటంటే స్వతంత్రమైన వ్యక్తిగతాభి ప్రాయాలను మరచి, ధర్మస్థాపననుంచి, శృతులలో వుండేవారము. ఈ శ్రీబాగ్ ఒడంబడిక యీ అవగతము కాకుండా ఒప్పుకున్నవారమైతిమి. ఈ రోజున వారు రెండు మూడు రోజుల తరువాత విశాఖపట్నం పోవాలని వీరు పెట్టారు. ఆనాడు విశ్వనాథంగారు తాత్కాలిక పదమునకు నాకు అర్థం చెప్పారు. అందుచేత, యీ రోజున శాశ్వత రాజధాని Guntur-Viziawada కు తీసుకొని పోవాలని మనవిచేస్తున్నాను. "6 నెలలు" 'తాత్కాలిక' రాజధాని అంటే అర్థం అని శ్రీ విశ్వనాథంగారు చెప్పారు. ఆ కారణంగా మీకు రెండవ వుపన్యాసం యీయదలచుకోలేదు. అందుచేత మీద్వారా శ్రీ విశ్వనాథంగార్కి యీ సభకు గుర్తించేటట్లు చేయాలని నేను ఆశిస్తున్నాను.

ఈ నాడు సరస్వతీదేవికి అన్యాయము జరుగుచుండుట చాలా విచారకరముగా యున్నది. శ్రీ విశ్వనాథంగారు మొట్టమొదట కర్నూలు తీర్మానాన్ని ప్రతిపాదించారని సెలవిచ్చారు. 30, 40 సంవత్సరములనుంచి, రాయలసీమవారికిని, కోస్తా జిల్లాల ఆంధ్రులకును విభేదాలు అనే మాటలు ఎవరు సృష్టించారోగాని నాకు తెలియదు. కాని నాకే అధికార మున్నట్లైతే ఈ మాటలను భాషాకోశములనుంచి తీసివేసి ఉండేవాడననే వారి మాటలు సరస్వతీదేవి ఏలాగు ఒప్పుకొంటుందో నాకు అర్థంకావడంలేదు. కాని ఈ రోజున, రాయలసీమ, కోస్తా ఆంధ్రులు, సర్కారులు అనే భేదము ఉండకూడదని చెప్పేటటువంటి విశ్వనాథంగారు మళ్లీ ఇప్పుడు రాజధానిని విశాఖపట్నమునకు మార్చవలెననే తీర్మానాన్ని ఇక్కడ పెడుతున్నారంటే, చాలా విచారకరంగా ఉన్నది. ఈ విధముగా మళ్లీ ఒకరిలో ఒకరికి తగాదాలు పెంచి, లేనిపోని విషమ సమస్యలను తీసుకొని వచ్చేందుకు కాదా ఈ ప్రయత్నం అని అడుగుచున్నాను. మనలో మనకు భేదాభిప్రాయాలు, ద్వేషములు ఉండకూడదని చెప్పిన విశ్వనాథంగారు, ఇప్పుడు ఈవిధముగా విభేధాలు సృష్టించి, తగాదాలు పెంచడమనేది సరస్వతీదేవికి నిజంగా అన్యాయము చేసినట్లవుతుందని మనవిచేస్తున్నాను. ఇది ఒక ప్రాంతీయ దృక్పథంతో తీసుకొనివచ్చినటువంటి తీర్మానమేగాని మరేమీగాదు. కనుక ఈ విధముగా ఒకరిలో ఒకరికి విభేధాలు సృష్టించేటటువంటి ఈ తీర్మానాన్ని అంగీకరించడం మంచిదిగాదు. అందుచేత అందరికిని అనుకూలమైనటువంటి అంగీకార యోగ్యమైనటువంటి గుంటూరు - విజయవాడే శాశ్వత రాజధానిగా ఉండాలనే తీర్మానాన్ని అందరు బలపరచి, అంగీకరించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

3-10 p.m. The Hon. Sri P. THIMMA REDDI:—సభాధ్యక్షా, ఆంధ్రులకు ప్రత్యేకంగా రాష్ట్రము వచ్చింది. ఆంధ్రులకు అభివృద్ధి చేకూరుతుందని పత్రికలలో విపరీతంగా వ్రాస్తున్నారు. ఉపన్యాసాలు, ఎక్కడ చూచిన చెప్పుచున్నారు. కాని రాయలసీమలో ఉంటున్న లక్షలాది జనానికి సంబంధించినంతవరకు, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రము వచ్చిన తరువాత, అది స్నేహితానికి కారణమైనదా, దూరానికి కారణమైనదా, అవమానానికి కారణమైనదా, లేకపోతే వారి నాశనానికి కారణమైనదా అంటే, మొట్టమొదట దానికి కారణంకాదు కాని, తరువాత చెప్పిన వాటన్నిటికి కారణమైనదని మనవి చేస్తున్నాను. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రము వచ్చిన తరువాత, అంతకుముందు, ఇంతో అంతో గౌరవముతో బ్రతికే రాయలసీమ ఆంధ్రులకు ఆ గౌరవము పోగొట్టుకొనడానికి అవకాశము ఏర్పడిందని మనవి చేస్తున్నాను. శ్రీబాగు ఒడంబడికను ఇటు ప్రక్కనుంచి గౌరవించండి అంటే, కాదని ప్రతిపక్షమువారు చెప్పితే, మరొకరు శ్రీబాగు ఒడంబడికను పాటించండని అంటున్నారు. రాజకీయాల వాసన తెలియని, ఓనామాలు తెలియని మనుష్యులు అటుప్రక్కను ఉన్నారు, ఇటుప్రక్కను ఉన్నారని మనవి చేస్తున్నాను. కాని ఈ శ్రీబాగు ఒడంబడికను ఆంధ్రదేశములో ఆనాటి పెద్దలు, ఆంధ్రపత్రిక సంపాదకుడుగా ఉండిన కాశీనాథుని నాగేశ్వరరావుగారు, ఆనాడు ఉన్న రాజకీయ పక్షాలు, ఒక్క కాంగ్రెసే కాకుండా, అన్ని పక్షాలవారు గౌరవించారు. కాని దాన్ని గురించి మనము ఈనాడు ఏమనుకొంటున్నాము? ఇక్కడ మనలో, ఏ ఒక్కరు కూడా పోటీ లేకుండా, వచ్చిన M. L. A. లు లేరు. దాదాపు ఒక్కొక్కరికి 5 మంది పోటీ ఉండి ఉంటారు. ఆ రకంగా అసెంబ్లీకి రా తగినవాళ్లు 6 వందలమంది ఉంటారు. అయితే వారిలో ఇక్కడ వచ్చినవారు 140 మంది మాత్రమే. మిగతావారు లేరు. వాళ్ల ఉద్దేశంగూడ అడగవలసియుంటుందేమో. నిన్న కొంతమంది స్నేహితులు మాట్లాడుతూ ఎంతమంది నిజంగా ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా మన్నించేవాళ్లు ఈ శాసన సభలో ఉన్నారని ప్రశ్నించారు. ఆ రకంగా చూచినట్లైతే, ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక చెప్పేదే ప్రజాభిప్రాయము గాని, మిగతా ప్రజలది ప్రజాభిప్రాయముగాదా అని అడుగుచున్నాను. ప్రజాభిప్రాయము, ప్రజాభిప్రాయము అంటే ఈ రాజధాని విషయమునకు సంబంధించినంతవరకు, గుంటూరు-విజయవాడలో ఉన్నవారు, ఒక సరిహద్దువరకు ఉన్న ప్రజలు చెప్పేదే ప్రజాభిప్రాయము అనుకొంటున్నారు గాని, ఇటు రాయలసీమ ప్రజలు చెప్పేదిగాని, ఆ సరిహద్దు దాటిపోయిన తరువాత మరల ఆ ప్రజలదిగాని ప్రజాభిప్రాయము అనిపించుకోదు గాబోలు. అటువంటిది వీరు చెప్పే ప్రజాభిప్రాయము ఒక ఎల్ల, ఒక సరిహద్దు దాటిన తరువాత వచ్చే ప్రజల అభిప్రాయము వేరే ఉన్నది. కనుక ప్రజాభిప్రాయమంటే అన్ని ప్రాంతాల అభిప్రాయాలను తీసుకోవలసి యుంటుంది. రాజధాని రాయలసీమలో ఉండవలెనని, మరో ప్రజాభిప్రాయముగూడ ఒకటి ఉన్నదని మనవిచేస్తున్నాను. శ్రీబాగ్ ఒడంబడిక గురించి చెప్పవలసినట్లైన, రాయలసీమనుంచి ఎన్నికైన ప్రతి ఒక్కరు దీనిని గురించి చెప్పడానికి అర్హులు. ఈ విషయము గురించి రాయలసీమకు సంబంధించిన సభ్యులు (M. L. As.) తగిన సమాధానము చెప్పుచున్నారు. ఈ సందర్భమున వారు రాజీనామాలు ఇవ్వడానికి కూడా సిద్ధముగా ఉన్నారని మనవిచేస్తున్నాను. రాయలసీమకు సంబంధించినంతవరకు, ఈ రాజధాని విషయంలో రాయలసీమలోనే రాజధాని శాశ్వతంగా ఉండవలెనని

చెప్పుతున్నారు. అయితే ఈవేళ ఇక్కడ వచ్చిన తీర్మానాన్ని మేము బలబరుస్తున్నామంటే, శ్రీబాగు ఒడంబడికను గౌరవించి ఈ కర్నూలు తీర్మానాన్ని ఆనాడు బలపరచి మంచి మనస్సుతో రాయలసీమవారికి సహాయము చేస్తూవచ్చిన సోదరులకు ప్రత్యుపకారము చేయుటకే, ఈనాడు వారు తీసుకొనివచ్చిన ఈ తీర్మానాన్ని support చేస్తున్నాము.

అధ్యక్షా, ఇక్కడ ఉన్నటువంటి ఈ గుంటూరు-విజయవాడ రాజధాని కావలెననే సోదరులు గుంటూరు-కృష్ణా ప్రాంతాలలో ఉండేటటువంటి ప్రజల వొత్తిడికి తాళలేక, గుంటూరు-విజయవాడ కావలెనని అంటున్నారు. రాజధాని సమస్య చాలా ప్రధానమైనటువంటిది. స్వప్రయోజనాలతోను, స్వలాభముతోను ఈ సమస్యను ముడిపెట్టరాదదు. నాగుపాము పడగక్రింద పురుగులు తింటున్న కప్ప, తాను పాము నోటిలో పడబోవనున్నదనే ఆలోచన లేకుండా పురుగులు తింటూ తన కడుపు నిండుతుందని సంతోషపడుతున్నట్లున్నది వీరి ప్రయత్నము.

తరువాత విశాలాంధ్రవిషయము ఏమిటంటే, కార్మికులు ఆ పత్రికకు విశాలాంధ్ర అని పేరు పెట్టటమువల్ల, అప్పుడు మనకు అవకాశాలు లేనప్పుడు అది మనకు తెలియకుండా పోయింది. Capital కు గాను వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక విశాలాంధ్ర కావాలని ప్రయత్నం ప్రారంభించారు. ఏ వుద్దేశాలతో, ఏ సిద్ధాంతాలతో ఆంధ్రరాష్ట్రం స్థాపించుకోగలిగామో, అదే వుద్దేశ్యాలతో, వారు కమ్యూనిస్టులైనాసరే వ్యతిరేకులైనాసరే దేశంలో democracy అనేది ఉండక తప్పదు. పదండి విశాలాంధ్రకు ప్రయత్నం చేద్దాము. నాగిరెడ్డిగారు వాదాలు ఏమిచెప్పినను, ఆయన రిపోర్టు వీరి పత్రికలో మాకు పోటీగా వస్తున్నది. ఆంధ్రులకు ప్రత్యేకమైన ఆంధ్రరాష్ట్రము సంపాదించటానికి శాసనసభ్యుడు నాగిరెడ్డిగారు ఎంత బాధపడ్డారో, ఎంతబాధ అనుభవించారో అది ప్రదర్శనలే తెలుసుకోవచ్చు.

Sri T. NAGI REDDI:—వారే ఆంధ్రరాష్ట్రం తెచ్చారు. ఇక విశాలాంధ్ర తెస్తారు.

The Hon. Sri P. THIMMA REDDI:—నే నేదో మాట్లాడుతూవుంటే కమ్యూనిస్టులు నా ధోరణి తప్పించటానికి ప్రయత్నము చేస్తున్నారు. ఎవరు ఏయే ప్రయత్నాలు రాష్ట్రసాధనకు చేసింది, అందరికీ తెలియకపోలేదు. మద్రాసులో రాజధాని విషయము చర్చకు వచ్చినప్పుడు హైదరాబాదువస్తుంది కాబట్టి, హైదరాబాదుకు పోయేటానికి, కర్నూలును ఒక మజిలీ అని చెప్పటానికి రాయలసీమ ప్రజలందరు ఒప్పుకున్నారు. వారు ఒప్పుకోకపోతే పద్ధతి వేరుగా వుండేది. ఆంధ్రులలో ఐక్యతలేదు మరేవిషయము చెప్పేటికి ఏ ప్రణాళికలు వున్నవి? సిద్ధాంతము ఏది? దానిమూలంగా చెప్పుకోవాలికాని, గోవిందరావుగారు మమ్ములనుగురించి మెంబర్లకు చెప్పమంటారు. వారు కోరేది అనైక్యత అవి సభ్యులకు ముఖ్యంగా మనవి చేయుచున్నాను. ఈ తీర్మానాలతో మనకు కొంపమునిగిపోలేదు. ఈ తీర్మానానికి ఫలితం మనవి చేస్తున్నాను. దేశపరిస్థితులు అప్పుడప్పుడు మారుతూ వుంటవి కాబట్టి, ఎవరికి ఏ రాజకీయాలు ఎలావుంటవో, మనము వూహించలేము. కాని అప్పటికప్పుడు పరిస్థితి వేరుగా వుంటుంది. పరిస్థితులు మారుతూవుంటవి కాబట్టి, మేము

[Sri P. Thimma Reddi] [30th November 1953

ఎక్కువగా చెప్పటము అప్రస్తుతమవుతుంది అనే వుద్దేశ్యముతో ఒకటి రెండు మాటలు చెప్పి ముగించుతాను. ఉపన్యాసాలు యివ్వటానికి అందరూ తగినవారే. Constitution, arguments ఇక్కడ అక్కడ కూడా ఉన్నవి. ఇక్కడ శాసనసభ్యుల మనిపించుకొని, ఏదో dub కొట్టికూడా, ఒక M. L. A.గా వచ్చి ఆమాదిరిగా చెప్పకోకపోతే బాగుంటుందా? ఆంధ్రదేశముయొక్క అభివృద్ధి కోరే పద్ధతి అదికాదు అని మనవి చేస్తున్నాను. ఎప్పుడో High Power Commission వస్తుందని అన్నారు. ధార్ కమిషన్ వచ్చి ఏమి చేసింది! అవి ఏవియు ప్రయోజనములేదు అని అంటున్నారు. పద్ధతి, వారు అనుకునేటట్లుగా జరిగితే అది బాగుంటుంది. రూల్సు రెగ్యులేషన్సు పెట్టుకుని అటుప్రక్కన కొంతమంది, ఇటు ప్రక్కన కొంతమంది వుంటూ అధికారాన్ని లంకించుకోవటానికి, ఈ పార్లమెంటు విధానాన్ని వీరు అందరూ యోచనచేసుకుంటూ, ఇక్కడ శాసనసభ్యులుగా కూర్చుని విమర్శిస్తూ వుంటున్నారు. శాశ్వతరాజధాని రాయలసీమలోనే వుండటానికి మెజారిటీ సభ్యులు అనుకూలముగా యున్నారు. కొన్ని పత్రికల ద్వారా యిచ్చట శాశ్వతరాజధాని వుండకూడదని ప్రకటిస్తూ యున్నారు. రాయలసీమ నుంచి రాజధాని కదలించటానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలలో విభేధాలు తెచ్చిపెట్టినందువల్ల ప్రయోజన మేమీలేదు. విశాఖపట్టణములో University పెట్టారు. ఎంతమంది ఏమిమాట్లాడినప్పటికిని ఐక్యతకు దోహదము చేయుటలేదు. సహకార భావముతో అధికారమువహించిన ప్రభుత్వమును సక్రమముగా నడవనీయకుండా చేసే ధోరణి కనబడుతున్నది. రాయలసీమ సర్కారు ప్రజలకు మధ్య విభేధాలు తొలగించడానికి ప్రయత్నముచేయండి అని మనవిచేస్తున్నాను. రాజధాని విషయములో రాయలసీమ ప్రజల కోర్కెను మన్నించటము మంచిదని మనవి చేస్తూ యింతటితో శెలవు తీసుకుంటున్నాను.

Sri S. VEMIAH:—అధ్యక్షా, నేడు మీముందు యున్న తీర్మానానికి సవరణ యిచ్చి యున్నాను. అది ఏమిటంటే:

For the words and figures "1st October 1956" substitute the words and figures "1st April 1954" and for the word "Visakhapatnam" substitute the word "Nellore"

[illegible] తిరస్కరించుకొని రెండు, మూడు వివరాలు చెప్పి ముగించుకుంటాను. నా సవరణలో విశాలాంధ్ర వచ్చేవరకూ నెల్లూరు ముఖ్యపట్టణము చేయవలసిందని కోరాను. [illegible] అటు కోస్తాజిల్లావారికి గాని, యిటు రాయలసీమవారికి గాని ఏలాంటి [illegible] అనుకూలంగావుండే జిల్లా అని భావిస్తున్నాను. అంతేకాకుండా నెల్లూరు ఆంధ్ర రాష్ట్రమునకు రైల్వే main line లో వున్నది. ముఖ్యపట్టణము చేస్తే, రైళ్ల రాకపోకలకు సౌకర్యంగా వుంటుంది. యిక్కడ కర్నూలుకు రావలెనన్నా [illegible], రెండు మూడు రైళ్లు ఎక్కి దిగనక్కరలేదు. [illegible] ప్రయాణము చేసినను శీఘ్రకాలములోనే చేర వచ్చును. అదియునుగాక ఆంధ్రరాష్ట్రముకొరకు కడకు నిరాహారదీక్షతో తనకున్న ఆత్మబలిదాన మొనరించిన మహాపురుషుడైన శ్రీ పొట్టి శ్రీరాములుగారి జన్మస్థానము నెల్లూరే గనుక వారి జ్ఞాపకార్థం నెల్లూరులో రాజధానిని స్థాపించ కోరుతున్నాను. పొట్టి శ్రీరాములుగారినిగురించి నేను వేరే చెప్పనక్కరలేదు. నెల్లూరులో [illegible]

అభివృద్ధి చేయటానికి, స్థలము నీటివసతికి పెన్నానది, వగైరా సౌకర్యాలు గలవు. అందుకని నేను నెల్లూరును ముఖ్యపట్టణము చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకొక విషయమేమిటంటే, మద్రాసులో మన ఆఫీసులు యింకను ఎన్నో వున్నవి. ఆఫీసుల కొరకు మనరాష్ట్రములో సరియైన భవనములు లేనందున, అద్దెలక్రింద ఎంతో ద్రవ్యము వ్యయము చేస్తున్నారు. అటువంటి యిబ్బంది లేకుండా, మా నెల్లూరుజిల్లాలో వెంకటగిరిలో అనేకభవంతులు ఖాళీగావున్నవి. ఈ ఆఫీసులు అక్కడికి కొన్ని తరలించినట్లైతే, ప్రస్తుతము ప్రభుత్వమునకు, వారి సిబ్బందికి యిబ్బందులు తొలగి పోగలవు. ఇంకను ఆ జిల్లాలో అనేక భవనములు వున్నవి.

మరొక విషయము మనవి చేస్తాను. చాలామంది సభ్యులు విజయవాడను గురించి ప్రత్యేకత వున్నదని చెబుతున్నారు. దీన్నిగురించి నేను ఏమియు చెప్పదలచలేదు. కాని శ్రీబాగ్ ఒడండికను గౌరవించాలనే యిక్కడ రాయలసీమలోవున్న కర్నూలులో తాత్కాలిక రాజధానిని నిర్ణయించి ఏర్పరిచినాము.

మీదు మిక్కిలి అంబేద్కరుగారు ఒక విషయం చెప్పారు. మదరాసులో రాజగోపాలాచారిగారు ఎల్లా ముఖ్యమంత్రిగా ఐనారో, అంబేద్కరుగారు స్టేటు Council లో చెప్పారు. ఆయన రాజ్యాంగం వ్రాసినవారు. గొప్పవారు. అదే ప్రకారంగా, మదరాసులో జరిగిన చరిత్రే, ఆంధ్రరాష్ట్రంలోకూడా జరిగింది. మెజార్టీపార్టీవారిని పిలవకుండా, గవర్నరు, ప్రభుత్వాన్ని స్థాపించడమే నిదర్శనం. ఇది ప్రజాస్వామిక ప్రభుత్వం కాదని తప్పకుండా తెలుసుకొనుటకు ఇది ఒక నిదర్శనం. ఇంతటితో నా ఉపన్యాసం ముగిస్తున్నాను.

* Sri R. SIDDANNA GOWD:—అధ్యక్షా! నేను రాయలసీమలో వెనుకబడిన అనంతపురంజిల్లా వాస్తవ్యుడను. తెలుగు అక్షరమాలికలో గాని, ఇంగ్లీషు అక్షరమాలికలో గాని మొదటి స్థానం అలంకరించి నప్పటికీ ఆర్థికంగానూ, విద్యావిషయంలోనూ వెనుకపడియున్నది మా జిల్లా. మాజిల్లా చూచుకొన్నట్లయితే త్రాగుటకు నీరు, తినుటకు తిండి, కట్టుటకు బట్ట, నివసించుటకు సరియైన ఇండ్లు లేవు. అంతేకాకుండా నిరుద్యోగసమస్య మా జిల్లాలో పెద్ద గడ్డు సమస్యగా యున్నది. ఇది నివారణ చేయవలసియున్నదని సభవారికి విన్నవించుకుంటున్నాను. ముఖ్యపట్టణం గొప్పవిషయం కాదు. ముఖ్యపట్టణం వచ్చినతోడనే ఆర్థిక పరిస్థితులు నివారణకావు. మాకు నీటివసరులు కావలసినవి. దానికి తగినట్లు విద్యుచ్ఛక్తికూడా కావాలి. బెంగుళూరుకూడా దగ్గరయున్నది. మైసూరుసంస్థాన ప్రదేశం మా చుట్టూ ఆవరించియున్నది. మన ప్రభుత్వంవారు water supply కి, విద్యుచ్ఛక్తికి అక్కడనుంచి తెచ్చుటకు ఏమీ ప్రయత్నాలు చెయ్యడంలేదు. ఆర్థిక రక్షణలతో పాటు మాకు రాయలసీమకు రాజధానికూడా ఇస్తే మేము సంతోషపడగలం. ముఖ్యంగా నాగిరెడ్డిగారు చెప్పినట్లు మాజిల్లా వెనుకపడినజిల్లా. విశాఖపట్టణం శ్రీకాకుళం ఉన్నదంటే అక్కడకు University తీసుకు పోయినారు. మా అనంతపురానికి యూనివర్సిటీ sub centre కావాలని, కర్నూలులో హైకోర్టు పెట్టునట్లు యోచించాలిగాని, ముఖ్యం రాజధాని కాదు. కాంగ్రెసువారు చెప్పింది విని, వాటిని న్యాయంగానూ dispassionate గా నిష్పక్షపాతంగా చూస్తే ప్రభుత్వంవారు Justice Wanchoo గారిని నియమించినారే,

వారి అభిప్రాయం తీసుకుంటే యుక్తంగా యుండును. మన కాంగ్రెసువారు మూడుసంవత్సరాల వరకూ రాజధాని కర్నూలులో ఉండాలనీ తరువాత విశాఖపట్టణం తీసుకొని పోవలసినదనీ చెప్పారు. ఇది నిజాయితీగా చిత్తశుద్ధితో తీసుకువచ్చిన తీర్మానమేనా? ఇప్పుడున్న ఉద్యోగస్థులను ఎక్కడ ఉంచుతారు. మూడు సంవత్సరాలలో బిల్డింగులు కట్టిన తరువాత, రెండుకోట్లరూపాయలు ఖర్చుచేసిన తరువాత, అప్పుడింకొక చోటికి మార్చుట న్యాయయేనా అనిఅడుగుట తప్పా? ఇది బూటకమనీ, చిత్తశుద్ధితో చేసిన తీర్మానం కాదనీ, ఇప్పుడు వచ్చిన సమస్యను ఎదుర్కొనుటకు చేసిన పన్నాగమనీ, రెండు సంవత్సరములు రాజధాని పెట్టి మూడుకోట్లరూపాయిలు ఖర్చుచేసి విశాలాంధ్ర వచ్చినతరువాత హైదరాబాదుకు గాని విశాఖపట్టణమునకు గాని తీసుకొని పోవుటకు ఉద్దేశ్యం కాదని నా అభిప్రాయం. మన Legislative కార్యక్రమం స్థానిక సంస్థల మాదిరిగా తిట్టుకోవడంలోకి దిగింది. పిల్లల ఆట వలె యున్నది. కాంగ్రెసుసంస్థ సద్గుణపుంజం. ప్రజాసోషలిస్టులుగాని, కమ్యూనిస్టులు గాని హోలీకాంగ్రెసులో సభ్యులుగా ఉంటే వారుగానీ, మహాత్మాగాంధీగారు చాటిన సత్య అహింసా ధర్మాల ప్రాతిపదికలపై పెంపొందించిన కాంగ్రెసు అవహేళన చేయుటకూ కళంక ప్రాయం చేయుటకూ ప్రయత్నిస్తున్నాము. మనం అశోకచక్రం రాజచిహ్నంగా తీసుకున్నాం. దానివల్ల ధర్మపరిపాలన చేయు ఉద్దేశ్యం కాదా? విశుద్ధమైన ప్రభుత్వం స్థాపించే ఉద్దేశ్యం కాదా? ఎట్లాచూచినా రాజధాని విషయంలో మనం కీచులాడుకొని మనదేశాన్ని కళంక ప్రాయం చేయడం ధర్మంకాదు. మనకు ఉండవలసినది సత్సాంప్రదాయాలూ సద్గుణాలూ. బూటకంకాదు, కుట్రలుకాదు. మేము పట్టినపట్టు సాధించే ఉద్దేశ్యంతో రాజధానిని ఏదో నెపంచేత కర్నూలులో పెట్టతలచుట న్యాయంకాదు. ఏ అభిప్రాయంలోనూ నిష్పక్షపాతంగాయున్న Wanchoo గారు ఏపట్టణానికి అగ్రస్థానం ఇచ్చారో దానికి మన ఓట్లు ఇచ్చి నెగ్గించాలని విశాఖపట్టణ జిల్లా వాస్తవ్యులకు వెల్లడిస్తూ విరమించు చున్నాను.

## POINT OF INFORMATION RE: LATHI CHARGE ON STUDENTS.

Sri M. VENKATASUBBA REDDI: On a point of information, Sir. Will the Hon. Minister for Home be pleased to state whether it is a fact that at 11 O'clock today a lathi charge took place in front of Cole's Memorial High School and whether any students fell unconscious as a result?

Mr. SPEAKER:— The hon. Member met me in my chambers and I told him that I would give him a chance tomorrow. It is not proper for him now to come to the mike and begin talking.

* Sri V. CHIDANANDAM:—అధ్యక్షా! ఈ రాజధాని సమస్య ఇదివరకు జూన్ నెలలో పరిష్కరింప బడినప్పటికీ తిరిగిదాన్ని రేకెత్తించడం శోచనీయం. ఇందుకు కేంద్ర ప్రభుత్వంవారు తిరిగి మార్గే నిర్ణయించుకో వలసినదని చెప్పడం రాయలసీమకు మిక్కిలి పక్షపాతం జరిపినారని చెప్పుటకు నేను సాహసించుచున్నాను. 1933 సంవత్సరంలో ఆంధ్ర మహాసభ, బెజవాడలో శ్రీ రాధాకృష్ణన్‌గారి అధ్యక్షతను జరిగినప్పుడూ వెంటనే రాష్ట్రం ఏర్పడితే మాకు ఏలాంటి అభివృద్ధి జరగదు, ఇదివరకు జరిగియుండలేదని చెప్పినప్పుడు కోస్తాజిల్లాలలో రాజధాని ఏర్పడినట్లయితే మిక్కిలి అపకారం

జరుగుతుందని రాయలసీమ వారు చెప్పినప్పుడు ఆనాటి ఆంధ్రమహాసభవారు ఒక కమిటీ నియమించి విచారణ జరిపిరి. దానిఫలితంగా శ్రీబాగ్ pact పుట్టింది. శ్రీబాగ్ pact ప్రకారం తాత్కాలిక రాజధాని అనేపదం లేకుండా రాయలసీమ వాసులు రాజధానిగాని, హైకోర్టుగాని శాశ్వతంగా కోరుకొనేహక్కు మాకు వారు ప్రసాదించి యున్నారు. యూనివర్సిటీ, హైకోర్టు, రాజధాని, విభిన్న స్థలాలలో పెట్టునట్లు మా యిష్టమైన దాన్ని మేము కోరుకొనుటకు మాకు హక్కు ఉన్నట్లు స్పష్టంగా వివరింపబడ్డది. రాజధాని వచ్చినంత మాత్రంచేత సిద్ధనగౌడుగారు చెప్పినట్లు—వారిది విపరీత వాదనే అనుకోండి—మాకు రాజధాని అక్కర్లేదు. చదువు సంధ్యలు అక్కర్లేదా అంటారు. రాజధాని ఉంటే చదువు సంధ్యలు అక్కర్లేదంటారా? (నవ్వు). బెజవాడ పోతేమాత్రం వారికి చదువు సంధ్యలుండవా? రాజధాని అడ్డుపడుతుందా అని అడుగుచున్నాను.

తరువాత లక్ష్మణదాసు గారు ఉదయం తమ ఉపన్యాసములో విశాఖపట్నంగురించి అక్కడ University స్థాపించడం గురించి ప్రస్తావించడం జరిగింది. University విశాఖపట్నం పోయిన తరువాత ఒక మారుమూలకు తీసుకుపోయారనే ఆందోళన కలిగింది. దాని ఫలితంగా ఇటువంటి భయాలు కలిగినాయి. వాటిఫలితంగా అనేక సమస్యలు తీర్చుకోవలసి వచ్చింది. నా అభిప్రాయం నేను చెబుతున్నాను. లక్ష్మణదాసు ప్రభృతులు విశాఖపట్నం జిల్లానాయకులు మా కర్నూలుకు రాజధాని వచ్చేదానికి సహాయం చేసినారు. ఇప్పుడు వారు తిరిగి తీర్మానం ఇలా ఎందుకు ప్రవేశపెట్టినారో తెలియదు. నా మిత్రుడు కృష్ణమూర్తి రావుగారు యుద్ధం, రాజధాని, బాంబులతో తాము లక్ష్మణదాసు తీర్మానాన్ని బలపరిచే ఉపన్యాసంలో నింపివేశారు. యుద్ధంవస్తే నాశనం అవడానికి విశాఖపట్నం అనుకూలమైన స్థలం. (నవ్వు). హైదరాబాదు మధ్యస్థలంలో వుంటుంది కనుక శాశ్వత రాజధాని అనుకోంటున్నాం. రాయలసీమవారికి శాశ్వత రాజధాని కోరుకునేహక్కు వున్నప్పటికి, హైదరాబాదు రాష్ట్రంలో ఆంధ్రప్రాంతాన్ని కలిపి విశాలాంధ్ర స్థాపనదృష్ట్యా హైదరాబాదు శాశ్వత రాజధానిగా వుండాలని రాయలసీమవారు కూడా ప్రతిపాదిస్తున్నారు. డబ్బుఖర్చు అన్నారు. హైదరాబాదు మద్రాసు అంతటి పట్టణం. అన్నివిధాల సౌకర్యం వున్నపట్టణం అని కృష్ణమూర్తి రావుగారికి జవాబు చెబుతున్నాను. హైదరాబాదు మనలను గురించి చాలా భయపడుతున్నారు. ఇపుడు ఇక్కడ శాశ్వత రాజధాని గురించి తీర్మానం చేస్తే మనలను గురించి చాలా అనుమానాలు పడతారు. నేను మూడు సవరణలు పంపాను. ఒకటి అధ్యక్షులవారు నిరాకరించారు. మిగతా రెంటిలో మొదటిది మీకు ఇష్టం లేకపోతే విశాలాంధ్ర ఏర్పడేవరకు శాశ్వతరాజధాని ప్రస్తావనలేకుండా వుండేలా ఓటు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నాను. మద్రాసు మనం సాధించ లేకపోయినాం. బళ్లారిని గురించి ఎంతో ఆందోళన చెందుతున్నాం. దాంట్లో మనకు కేంద్రప్రభుత్వం అక్రమం జరిపింది అనుకుంటున్నాం. శ్రీ బాగు ఒడంబడికను మీరందరూ గుర్తించి మొదట చూపించిన అభిమానమును ఇకమీదటకూడా చూపుతారని మిమ్ములను ప్రార్థిస్తున్నాను. ఇటీవల కర్నూలు పట్టణంలో 4, 5 జిల్లాల ప్రజలుచేరి రాయలసీమ శాసన సభ్యులను ఒకచోట చేర్చి మమ్ములను అందరిని రాజీనామా ఇవ్వవలసిందిగా అభ్యర్థించారు. మేము రాజీనామాలు వ్రాసి మిత్రుడు తిమ్మారెడ్డిగారికి ఇచ్చి వారిద్వారా సంజీవరెడ్డిగారికి రాజీనామాలను పంపించి ప్రతిష్టంభన తీసుకు రావడానికి ప్రయత్నించాము. అయితే వారు అట్లా చేయలేదు. ఎందుకంటే అట్లాచేస్తే ప్రతిష్టంభన ఏర్పడి మంత్రిపదవి వుండదను కొన్నట్లున్నది.

The Hon. Sri N. SANJEEVA REDDI:—పంపించ దలచుకుంటే స్పీకరుకు పంపించండి. సంజీవరెడ్డికి ఎందుకు? (నవ్వు).

Sri V. CHIDANANDAM:—అదే క్రమమైన సంగతి అని మాకు తెలుసును. ఆనాడు జరిగిన సంగతి మాత్రమే చెబుతున్నాను (నవ్వు). మేము పంపించడం చేతనైనప్పటికి మీ నాయకత్వం క్రింద నమ్మకం వుంచి మీచేతికి ఇచ్చాం. రాయలసీమ వాసులైన ప్రజల శాసనసభ్యులు మీ యందు నమ్మకంవుంచి ఇచ్చాము. వారు దానిని ఉపయోగించుకున్నారు. వారిస్థానం నిలబెట్టుకొన్నారు.

The Hon. Sri N. SANJEEVA REDDI:—వట్టి అబద్ధాలు చెబుతున్నపుడు నేను ఊరుకోలేను. నాకు ఒక రాజీనామా కూడా రాలేదు.

* Mr. SPEAKER:—చిదానందంగారు మాట్లాడేది సభవారి ఎదుట వున్న దానికి relevant కాదు.

Sri V. CHIDANANDAM:—మాట్లాడుతూ మధ్యలో జరిగిన దాన్ని ముచ్చటించాను. కమ్యూనిస్టు సోదరులు, ముఖ్యమంత్రిగారు Statement ఇస్తే సవరణలు ఉపసంహరించుకొన్నారు. వారికి ప్రభుత్వాన్ని ఓడించాలి అనే ఆదుర్దాలేదు. శాసనసభలోంచి బయటకుపోతే ఏమో అని వారికికూడా భయం. ఈనాడు వారు రాయలసీమ మీద మిక్కిలి అభిమానం ప్రకటించి వున్నారు. కాంగ్రెసు సభ్యులు జూన్ 5 న చేసిన ఉపన్యాసాలు తప్పచెప్పినారు. ఇప్పటికైనా వారు తమ సవరణ ఉపసంహరించుకోడానికి సిద్ధంగా వుంటారని నా మనవి. ముఖ్యమంత్రిగారు 1-11-53 న చేసిన statement రాజధాని విషయమై ఆందోళన కలిగించినది. వారు అట్లా ఎందుకు చేశారో, మా మీద అభిమానం చూపినవారు ఎందుకు అలా అన్నారో, ఉపముఖ్యమంత్రి నేటి తీర్మానానికి ఎందుకు అంగీకరించారో మాకు తెలియకుండా వున్నది. నేటి తీర్మానం అంగీకరిస్తే మా పరిస్థితి తాటిచెట్టుక్రింద చేరిన బట్టతలవాడి సామెత అవుతుంది. ఎండవేడికి బట్టతలవాడు ఒకడు తాటిచెట్టుక్రింద నీడ వున్నదని వెడితే తాటిపండు నెత్తిమీద పడి చనిపోయినాడు. ఉత్తరోత్రా కూడా మళ్లీ ఇలాంటిది జరిగే అవకాశం వున్నది. అనుమానాలకు తావు ఇవ్వకుండా మనం ఈనాడు నిర్ణయాలు చేయాలి అని కోరుతున్నాను. మిత్రుడు రాజేశ్వరరావుగారు ఆనాడు వాంఛూను కొన్నామా అని అన్నారు. జూన్ 5 నాడు రాజేశ్వరరావుగారిని మేము కొన్నామా? ఇపుడు గుంటూరువారు ఆయన్ను కొన్నారా? కొనేమాట ఎపుడూ వుండదు. ఇకపోతే, హైదరాబాదు రాదు అనుకునే పక్షంలో కర్నూలును శాశ్వత రాజధాని చేయమని కోరుతూ, సభ్యులందరికి తమకు నమోవాకములు అర్పిస్తూ, నేను విరమిస్తున్నాను.

3-50 p.m. Sri T. NAGI REDDI:—అధ్యక్షా, ఎన్నో నెలలుగా జరుగుతున్న చర్చలు ద్వారా నాకు ఒక నిర్ణయానికి దారి తీయగలవనే నమ్మకంతో, ఆశాభావంతో ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను అంగీకరించాము. ఢిల్లీ మన దేశానికి మధ్యనున్నదా, లండను ఇంగ్లండుకు మధ్యనున్నదా, మాస్కో రష్యాకు మధ్యనున్నదా అని నాకు చెప్పి అన్నారు

కర్నూలు, నేడు విశాఖపట్నం బలపరచేవాళ్లకు నా సమాధానం యిది. ఢిల్లీకిగాని, మాస్కోకుగాని, లండనుకుగాని, చరిత్రాత్మకమైన ఒకస్థలపురాణం ఏర్పడింది. తరతరాలుగా ఢిల్లీ అనేక రాజులకు ముఖ్యపట్నమై అభివృద్ధి చెందుతూ వచ్చింది. కాని మన కర్నూలుకు అట్టి చరిత్రాత్మకమైన కారణాలు ఏమి వున్నాయని అడుగుతున్నాను. మొన్నటివరకు శ్రీబాగు ఒడంబడికను అడ్డం పెట్టుకొని కర్నూలును బలపరచినవారు యిప్పుడు ఎందుచేత విశాఖపట్నంను బలపరుస్తున్నారు? కర్నూలు రాజధాని నిర్ణయం మారిస్తే రాజీనామా చేస్తానన్న శ్రీ తిమ్మారెడ్డిగారు యిప్పుడు విశాఖపట్నంను ఎందుచేత బలపరుస్తున్నారు. శ్రీబాగు ఒడంబడికను వల్లెవేస్తూ రాయలసీమ అంటే అభిమానం కనబరుస్తున్న శ్రీ తిమ్మారెడ్డిగారు కోడూరులోనున్న fruit factory మద్రాసు తరలించడానికి ఆనాడు ప్రయత్నాలు జరిగినప్పుడు యీ రాయలసీమ అభిమాని తిమ్మారెడ్డిగారు యేమిచేస్తున్నారు? ఇదేనా వారి రాయలసీమ మీద అభిమానం?

The Hon. Sri P. THIMMA REDDI:—వారికి తెలియదు. అది shift చేయలేదు

Sri T. NAGI REDDI:—Shift చేశారనలేదు. Shift చేయడానికి ప్రయత్నాలు చేశారన్నాను.

(At this stage Sri T. Lakshminarayana Reddi a member of panel of Chairmen occupied the Chair.)

Sri V. CHIDANANDAM:—As a member of the Rayalaseema Development Board, I may say that there was a move to shift that, but I was also a party to object to it and so also Mr. Thimma Reddy. Mr. Nagi Reddi was not there. He does not know the things and he is unnecessarily talking.

Sri T. NAGI REDDI:—కర్నూలునుండి రాజధాని ఎత్తివేస్తే, రాయలసీమ ఆంధ్రరాష్ట్రంనుండి విడిపోతుందన్న బెదరింపులు రాయలసీమ ప్రజానీకంనుండి రాలేదుగాని తమ రాజకీయ ప్రయోజనాలకోసం ప్రాంతీయ దురభిమానాన్ని రెచ్చగొట్టి, ఆంధ్రరాష్ట్రం కొరకు ఏమీపాటుపడని నాయకుల వద్దనుండి వస్తున్నాయి. ఈ బెదరింపులకు మా కమ్యూనిస్టుపార్టీ లొంగదు. తమ తప్పుడు నిర్ణయాన్ని కొనసాగించాలని విశాలాంధ్ర వుద్యమం పేరుతో ప్రజలదృష్టిని అసలు సమస్యనుండి దూరం చేయడానికి ప్రయత్నం చేస్తున్న వీరా నాయకత్వాని కర్హులు? లేక విశాలాంధ్ర వుద్యమానికి హైదరాబాదులోనే ఒరవడిపెట్టి ప్రజాశక్తులను సంఘటిత పరచే మేమా అర్హులం? అది ప్రజలే నిర్ణయించగలరు. రాయలసీమ అంటే అభిమానం ప్రకటించుకున్న శ్రీ సంజీవరెడ్డిగారు హైకోర్టు అనంతపురంలో పెట్టండన్న సూచనను వ్యతిరేకించారో నేను వ్యతిరేకించానో చెప్పమనండి. శ్రీబాగు ఒడంబడికను పవిత్రంగా చూచే యీనాయకులు యీ మంత్రివర్గం 3 రోజుల్లో మూడు ప్రతిపాదనలు చేయడంలో వారి చిత్తశుద్ధి ఎటువంటిదో కనపడడంలేదా? 3 రోజుల్లోనే వాల్తేరుగాని విజయవాడగాని గుంటూరుగాని అన్న ప్రకటనలో వుద్దేశం ఏమిటి? శ్రీబాగు ఒడంబడికను నిజంగానే మన్నిస్తున్నారా? అయితే యిప్పుడు వాల్తేరుకు రాజధాని తరలించుకుపోయే యీ ప్రయత్నాన్ని ఏమనాలి?

ఐక్యత సాధించడానికి, అంటే గ్రూపులమధ్య ఐక్యత సాధించి ప్రభుత్వం సుస్థిరం చేయడానికి యీ రాజధాని సమస్యను పాచికగా వుపయోగించు కొంటున్నారని ఎవరికి తెలియదు? ఈ విధంగా సాధించిన ఐక్యత ఎన్నాళ్లు నిలుస్తుంది. దేశక్షేమం దృష్ట్యా, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా, దేశంలో అందరికీ అందుబాటులో వుంటుందన్న కారణాల చేత మేము విజయవాడ సూచిస్తే, కేవలం కమ్యూనిస్టులు సూచించారన్న కారణంచేత వ్యతిరేకిస్తున్నారు. ఇదేమీ బాగులేదు. ప్రజలు యీ విషయాన్ని గుర్తిస్తారు. ఇటువంటి తప్పుడు పద్ధతులమీద నడుస్తున్న ప్రభుత్వ పునాదులు సడలిపోతవి అని గ్రహించాలి. రాయలసీమమీదనే యింత అభిమానం కలవారయితే High Court అనంతపురంలో పెట్టడానికి ఎందుకంగీకరించలేదు? ఇప్పుడైనా కర్నూలులో High Court పెట్టడానికి సిద్ధంగా వున్నారా? విశాలాంధ్ర నిర్మాణానికి కాంగ్రెసు వాదులు పండిట్ నెహ్రూగారితో సహా వ్యతిరేకంగా వున్నప్పుడు, అలాంటివారితో చేతులు కలుపుతున్న వారు విశాలాంధ్రకోసం ఏమి కృషి చేయగలరు? ఇప్పటివారి కర్నూలు నిర్ణయాన్ని కప్పిపుచ్చుకోడానికి విశాలాంధ్రవైపు దృష్టి మరల్చి మంత్రివర్గం సుస్థిరం చేసుకోడానికి చేస్తున్న యీ ప్రయత్నాలు ఎవరికైనా అర్థం కాగలవు. విశాలాంధ్ర వుద్యమం సాగించినవారు కమ్యూనిస్టుపార్టీవారు. ఎన్నికష్టాలు వచ్చినా ఎవరు అడ్డు తగిలినా ప్రజల అండవుండే అంత కాలం ఆ వుద్యమం ముందుకు సాగిపోయి విశాలాంధ్ర సాధించే వరకు విశ్రమించం. ఆంధ్రరాష్ట్రంలోనే విశ్వాసంలేని యీ నాయకులు ఆంధ్రరాష్ట్ర పరిపాలన ఏవిధంగా సాగించగలరని కర్నూలు రాజధాని కాకపోతే రాజీనామా యిస్తామని బెదిరించిన వారు యిప్పుడు ఏ విధంగా వాళ్లేరు తీర్మానాన్ని బలపరుస్తున్నారు? దేనికి కట్టుబడి వున్నారు? ఒక్కమాట చెప్పదలచుకొన్నాను. విశాలాంధ్ర పేరుపెట్టాం. విశాలాంధ్ర పేరుపెట్టి నడుపుతున్నాం పత్రికను. ఆంధ్రప్రజల్లో విశాలాంధ్ర చైతన్యాన్ని కలిగించగా, విశాలాంధ్ర చైతన్యం ఆంధ్ర ప్రజలమీద నిలిచింది. అవును! విశాలాంధ్రనుగురించి మాట్లాడుతున్నారంటే వారి మిత్రులు, వారి స్నేహితులు వారినాయకులు అయిన నెహ్రూగారు విశాలాంధ్రను ఈసడించారు. వారితో నేను చేతులు కలపాలట! అది నా చేతకాదు. ఆనాడు చేతులు కలపలేదు కాబట్టి మా అభిప్రాయాన్ని ప్రజలముందు పెట్టి ఆనాడు ఉడతా భక్తిగా మా చేతనైనంత చేశాం. అయినా ఈ నాడు ప్రాంతీయ విద్వేషాలతో శ్రీబాగ్ ఒడంబడిక పేరుతో ప్రాంతీయ విద్వేషాలను గురించి శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడారు. అనంతపురంలో హైకోర్టు కోరితే అనంతపురం సభలో హైకోర్టు అంత ప్రధానమైనది కాదని ఆ తీర్మానం మీరు దయచేసి ఉపసంహరించుకోవాలని నేను చెప్పినా ఈ హైకోర్టు తీర్మానం వ్యతిరేకిస్తాం అన్నారు. అనంతపురం పట్టణానికి హైకోర్టు ఒక పెద్ద మణిలాంటిది కాదని చెప్పాం. ఆనాడు ఉన్నటువంటి ప్రజాభిప్రాయం ప్రకారం విజయవాడ రాజధాని, అనంతపురంలో హైకోర్టు అని చెప్పాం. ఇక్కడ ఖర్చుపెట్టాం. ఆ ఖర్చు వృథా కాకుండా ఆనాడు మనం అన్న ఈ రాజధాని అక్కడ గుంటూరు-విజయవాడల్లో పెట్టడం అంగీకారమా అని చెప్పాం. ప్రాంతీయ దురభిమానం ఉన్నటువంటి ఈ నాగిరెడ్డి, ఈ ప్రజలు అనంతపురమే హైకోర్టు అన్నది ఈనాడు జరిగినటువంటి నూతన పరిస్థితుల ప్రకారం ఈ నాడు మనం ఇక్కడ హైకోర్టు పెట్టడానికి మనం సంసిద్ధమా? ఇక్కడే రాజధాని ఉంటుందిగదా! లేదే! లేప్పు ఉభయమే హైకోర్టు ఉంచుతాం.

అంటున్నాం కదా! ఎక్కడికి? గుంటూరుకా? ఈ విధంగా ప్రాంతీయ విద్వేషాలను ఆంధ్రజాతి విచ్ఛిన్నతికి, అనైక్యతకు కారణమైన ఈ విషయాలను చర్చించాలా? ఇది ఆంధ్రజాతి పురోభివృద్ధికి తోడ్పడుతుందని మీరనుకుంటున్నారా? ఆంధ్రప్రజల రాజకీయాల్లో సాధించినటువంటి, భారత రాజ్యాధినేత స్థానాన్ని అందుకొన్నటువంటి ఆంధ్రజాతిని మభ్యపరచడానికి మీరు అవలంబిస్తున్నటువంటి ఈ కార్యక్రమం మీ పునాదులను సడలిస్తుంది. ఆ మార్గాన్నే మీరు నడవండి. మేము నడవం. మేము ఆంధ్రజాతి ఐక్యతను విచ్ఛిన్నం చేయకుండా ఈ తీర్మానం పెట్టాం. ఈ తీర్మానం మీదే ప్రధానమైన ఆత్మ విశ్వాసాలతో నిలుస్తాం.

(At this stage Mr. Speaker occupied the Chair)

* Mr. SPEAKER: The Hon'ble the Leader of the House will now speak.

The Hon. Sri T. PRAKASAM:—Thanks, Nagi Reddi! ఈ ఆఖరు దశలో నేను రెండు మాటలు చెప్పుదామని లేచాను. నాకు ఒకందుకు చాలా సంతోషం. ఇది వరకు నేను చెప్పిన ప్రకారంగా మనం అందరమూకూడ ఈ శాసనసభలో సమావేశమై చర్చలుచేసి ఇంతవరకు ఆఖరువరకు తెచ్చాము. సంగతంతాకూడా, విస్తారంగా ఆలోచించవలసిన అంశములు కాకపోయినా, ఒకటే అంశముపైన రాజధాని కర్నూలా లేకపోతే ఎక్కడైనానా, అనే మాట మీద మనం అంతా కాలక్షేపం చేశాము. వృధాగా ఆయాశ పడుతున్నాము. నా మటుకు నేను నా మనస్సులో వుండేటటువంటి అదుర్దా చెపుతాను. నేను వేడుకకోసం రాలేదు యిక్కడికి. ఈ ఆఖరు దశలో ఈ రోజున Andhra State Formation విషయంలో ఏదైనే, మనము ఉపయోగపడగలమా లేదా అనే అంశంమీద దీనిలో ప్రవేశించివచ్చాను నేను. నాగిరెడ్డిగారు, వారు ఎప్పుడు మాట్లాడినా తీవ్రంగా మాట్లాడుతారు. భాషలో తీవ్రత ఉండదు. గట్టిగా మాట్లాడుతూ ఎక్కువగా stress చేసి నేను మర్చిపోతానని చెపుతాడు. అలాగ నేను ఒకటి చెప్పాను, ఆలోచించి. ఒక దారికి తెద్దామని వచ్చిన వాడను నేను. అందుచేత ఐక్యము ఐక్యము అని అంటాము. ఐక్యము అనేది సులభంగా సాధించవలసిన వస్తువు కాదు. అందులో ఆంధ్రదేశం ఏర్పాటుచేయడం అనే విషయంలో ఐక్యత కల్గజేసుకొని అందరూ కలసి ఒకే మోస్తరుగా పనిచేసి నెగ్గగల్గామని అనుకొంటారు కొందరు.

సాధ్యమైనా సరే, కాకపోయినా సరే, యింతవరకు అనేకమైన అసాధ్యమైన సంగతులుకూడా పూనుకొన్నాము. కొంతమట్టుకైనా వాటిని నిర్వహించు కొందామని సంతృప్తి మనస్సులో వుంది. దానికైనప్పటికి constitutional గా యిక్కడ మనం ముఖ్యంగా చర్చచేస్తున్నాము. యెక్కడికి పోతున్నాము అనే ప్రశ్న ఎప్పుడూ వుంటోంది. మీరు చెప్పిన దానికి వెనుకకుపోయి, అక్కడకుపోయి, చరిత్ర సంగతులు తీసుకొంటే అది యెక్కడనో యెక్కడనో మునిసిపోతుంది. అందుచేత వెనుకటి సంగతి దీనికికూడ వాటిని గురించి చర్చించుకొంటే మీరు అందరు నిరుత్సాహం పొందాలనవచ్చు, నేను యిదంతా చూశాను, క్రమక్రమంగా లోపల జరిగే సంగతులు మీకు తెలియవచ్చు. మీకు తెలియవలసినది భావ్యంకాదు. మాకూ భావ్యంకాదు. అందుకు మనం యీ కష్ట

కాలంలో అందరికీ కూడ అన్నము, గుడ్డ వుండేటట్లు ప్రభుత్వ విధానము అమలు పర్చాలనే వుద్దేశ్యము ప్రభుత్వాలకు వున్నప్పటికీ, కొన్ని కొన్ని నిర్బంధాలవల్ల చేయలేక పోతాం. అనుకొన్నంత, సాధ్యం కావలసిన పరిస్థితులలో వుండము. అందుచేత, మీరు యెవ్వరుకూడ యెవ్వరిభావం పద్దనకూడదు. ఏమైనా బేధాలు వున్నప్పుడుకూడ, అవి మనస్సులో పెట్టుకోకుండా వున్నారు కాబట్టి, అట్లా యేకగ్రాటితో వున్నందుకు నేను సంతోషించాను. మనం యే పరిస్థితులలో ఎట్లా పనిచేసుకొంటూ వచ్చామనే సంగతి పూర్తిగా తెలుసుకొని వున్నాము. ఇప్పుడు భిన్నా భిన్నాలై పోయామంటే, మనలో మనం భిన్నా భిన్నం అయాం కాబట్టి యింతకాలం పాటుంది. ఈ దేశంలో ప్రజలందరుకూడ విస్తారము త్యాగాలు చేసిన తరువాత, యిది ఎట్లాగో తటస్థించింది. Andhra State form తటస్థించింది. నేడు నేను చెప్పేది ప్రభుత్వం గురించి యిటువంటి ఆలోచనలు ప్రవేశించ కూడదని. ఆ విధంగా ప్రభుత్వాలను విమర్శిస్తే ఎంత efficient ప్రభుత్వం కాని divert అయిపోతుంది. ప్రజలు మనం చేసే కార్యక్రమాలు జరగవనే అంటూవచ్చారు. మనలో ఐక్యత లేదు. ఐక్యత, ఐక్యత అంటే ఐక్యత యేర్పడే విధానము ఎట్లా సాధ్యమవుతుంది. ఐక్యత సాధ్యంకాని పరిస్థితులలో మనం ప్రవేశించాము. ఇప్పుడుకూడా అటువంటి సందేహ పరిస్థితులలో మనం కాలక్షేపం చేస్తూ వచ్చాము. కర్నూలు రాజధాని నిర్ణయానికి యెవరు జవాబుదారీ అంటే, దానికికూడ నేనే జవాబుదారీ అని చెప్తూ వచ్చాను. కాని నేను యీ రోజున జవాబుదారీలు చెప్పదలచలేదు. ఇప్పటి వరకు Communist Party ఆశయాలు యేమిటంటే, వారుకూడ మనస్సులో యెన్నిబాధలు వున్నప్పటికి వారు అవన్నీ విడనాడవలసిందని చెప్పేవాడినే కాని, వారిని దూరం చేసుకోవాలని చెప్పేవాడిని కాదు. అయితే Communist లుగా వుండేవారు మాట్లాడుతూ వున్నప్పుడు అట్టి సంగతులు చాలా వచ్చాయి. అట్టివి గుర్తించి యిక్కడ చెప్పేవి వేరు. యిక్కడ చెప్పలేదు అని వారు మాట్లాడుతూంటే నాకు నవ్వు వస్తున్నది. అందరి కన్నను నేను పెద్దవాడను కనుక, నేను చాలా సందర్భాలు చూచినవాడను, అన్ని పరిస్థితులలో ప్రవర్తించిన వాడను కనుక మీ అందరకి అనుగుణంగా నడచుకొనే వాడిని కనుక, మీఅందరితో నేను అవన్నీ చెప్పివుండిన, తగవులాడి వెళ్లవలసి వస్తుంది. అవన్నీ వదలుకున్నా మీరు మాట్లాడేటప్పుడు కొంచెం న్యాయదృష్టితో మాట్లాడవలెను. అప్పుడు విశ్వనాథంగారు మాట్లాడారా లేదా? మాట్లాడారు. సంజీవరెడ్డిగారు మాట్లాడారా లేదా? మాట్లాడారు. ఇవన్నీ చర్చచేసేటట్లుగా వుంటే Speaker గారికి చెప్పేదేమీ లేదు. ఒకరితో ఒకరు తర్కిస్తూ, వుండేవారము కనుక అట్లా చేస్తామంటే యీ నాటి కార్యక్రమం ఎట్లా చేస్తామని, అందుచేత stop చేయవలసినదనీ, ఆలోచించమని కోరుతాను. అందుచేత మీరంతా మరచి పోదలచిన సందేహాలు అనేకము వున్నాయి. అందుచేత కర్నూలు రాజధానిగా పెట్టి, అంతపని చేస్తున్నామంటే, అది ఒక సభలో ఒక మాటగా చెప్పారు కనుక, యిన్ని బ్రహ్మాండమైన కార్యక్రమాల్లో మనం వచ్చి కొద్ది రోజులలోనే [illegible]. ఇంత కొద్ది కాలంలో పెద్ద సమస్యలవంటి Capital సమస్య రావడం, దాన్ని మార్చి చర్చించడం జరిగింది. మీరు రండరు ఆలోచించమని [illegible] విధంగా రావటంలో బాధ్యత వహిస్తారని మీరు నేను ముఖ్యంగా అభినందనాలు యివ్వాలి. అది నాకు [illegible] సంతోషంగావుంది. [illegible] దేశంలో [illegible] Andhra State formation యేర్పడితే అటువంటిది ఎట్లా [illegible] [illegible] అని. అటువంటి కార్యక్రమం [illegible]. ఆ [illegible]

స్పష్టంగా పనిచేసుకొంటూవుంటే, యిప్పుడు మనకు యిన్ని కష్టాలు రావలసివచ్చింది. ఇది వారు ఒక్క రాజధాని విషయంలోనే చెప్పివుండటం ఆశ్చర్యంగా వుంది. కర్నూలు ఆంధ్ర దేశం కాదా? కర్నూలు ఆంధ్రరాష్ట్రంలో ఒక భాగంకాదా? ఆంధ్ర ప్రజలలో కర్నూలు ప్రజలు ఒక భాగం కాదా? ఏ ప్రభుత్వమున్నప్పటికీకూడ వారివల్ల సంరక్షింపబడవలసిన దేశం కాదా? కర్నూలు పట్టణాన్ని అభివృద్ధిపరచటానికి యేమాత్రము కృషి చేయవలసినది లేదా? ఈ కర్నూలు పట్టణం ప్రజలకోసమని చెప్పుకోవలసిన పట్టణం కాదా? మనం కలసి పనిచెయ్యడం అసాధ్యంకాదని ప్రతిపక్షం వారికి నేను చెప్తున్నాను. అవి మీకు చెప్తా. కొద్దికాలం క్రిందటనే మన మందరము కలుసుకొని joint గా వుండే Madras State లో అన్ని సంగతులు పరీక్షచేశాము. ఆంధ్ర బిల్లు విషయం చర్చచేసుకొంటున్నప్పుడు అన్ని విషయాలు చర్చించాము కాదా? మద్రాసులో వేలకొలది కోట్లకొలది రూపాయల ఆస్తులను విడిచి పెట్టుకోడానికి మనం కలసి పనిచేయలేదా? కమ్యూనిస్టులు తెలివైన వాళ్లు. యిదంతా తెలియనట్లు నటిస్తున్నారు. అయినప్పుడు ప్రజల భవిష్యత్తు సౌకర్యం కొరకు కొద్ది లక్షల రూపాయలను ప్రభుత్వం ఖర్చుచేయడానికి కమ్యూనిస్టులు అంత తీవ్రంగా యెందులకు వ్యతిరేకిస్తున్నారో తెలియదు. ఇదంతా యిట్లా వచ్చిందండి. అసలు ప్రభుత్వం అధికారంలోనే ఒక Currency వ్యాపారం వుంది. దాని మూలాన కొంత ప్రభుత్వ విధానంలో, English వారు యేర్పరచి నటువంటి Currency విధానము కంటె, యెంతమాత్రము మార్పు లేదు.

ఈరోజువరకుకూడ మనదేశములో షిల్లింగులకు రూపాయలకు స్వాతంత్ర్యము వచ్చిందని చెప్పుకొంటున్నాము. ఎక్కడ వచ్చిందో స్వాతంత్ర్యము నాకు తెలియదు. మీరు, మేము కలుసుకొని వాదించుకొని, పెద్దచర్చ చేసుకొని లేనిపోని చిన్న వ్యవహారాలలో పోరాడడం తప్ప స్వాతంత్ర్యము మరెక్కడ వచ్చినట్లు నాకు కనపడలేదు. కారణమేమిటంటే, స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పిన తరువాత కూడా, ఈ రోజువరకు, షిల్లింగుకు రూపాయకు ఆ లంకె అట్లాగే వేసుకొని వస్తున్నాము. ఈ కరెన్సీ వ్యవహారములు పరీక్ష చేస్తూ వ్యాపార విషయాలను, ఎగుమతులు, దిగుమతులు వీటిని గురించి ఆలోచించుకొని చూస్తే, ఎంతెంత డబ్బు ఏ విధంగా కోల్పోయామో, ఏ విధంగా నష్టపడినామో తెలుస్తుంది. ఆ విషయాలన్నీ ఆలోచన చేయకుండా, రాజధాని ఇక్కడా, అక్కడా అని మనలో మనం పోటీ చేసుకొంటూయుంటే, ఎక్కడ మనము తేలుతాము అనేసంగతి బాగా ఆలోచించుకోవాలి. అందుచేత స్వాతంత్ర్యము అనేది నిజంగా మనకు ఇంకా రాలేదనే చెప్పవలసి యుంటుంది. ఏదో ఒకవిధంగా పంచవర్ష ప్రణాళికను జవహర్లాల్ నెహ్రూ ఏర్పరచారు. ప్రధానమంత్రిగా ఉండే అతను, చేస్తూయుండే కార్యక్రమము చూస్తే మరియు ఈ మధ్యన నేను ఈ మహా ఉద్యోగములోనికి వచ్చి, ఆయనకు నాకు సంబంధాలు వచ్చిన తరువాత, వారి వ్యవహారము, కార్యక్రమముబట్టి చూచినట్లైతే, ఆయన పూర్వకాలపు సిద్ధాంతాలు ఎట్లాఉన్నప్పటికీ, వారుకూడ దేశకాల పరిస్థితులను అనుసరించి మనయొక్క సంగతులను కనిపెట్టి తగిన మార్పులు చేసుకొని వస్తూయున్నారు అని నాకు నమ్మకము కలిగింది. మనదేశంలో కమ్యూనిటీ ప్రాజెక్టులు అనే పేరుతో 2 కమ్యూనిటీ ప్రాజెక్టులు ఇటీవల ఏర్పరచారు. వాటిని ప్రవేశపెట్టినది "డే" అనే అతను. మొన్ననే అతను ఈ కమ్యూనిటీ ప్రాజెక్టుల విషయమై చర్చించడంకోసం వచ్చారు. చర్చించాడు,

[Sri T. Prakasam] [30th November 1953

వెళ్లిపోయాడు. ఈ కమ్యూనిటీ ప్రాజెక్టులగురించి, ఆయన చెప్పడం చూస్తే, వెనుక ప్రకాశం ప్రభుత్వంలో ఉన్నప్పుడు Firka Development Scheme అనే టటువంటిది పెట్టాడే, అదే ఈ కమ్యూనిటీ ప్రాజెక్టు అని తెలియవచ్చింది. దానిని మన మందరము స్పష్టంగా study చేసి, ఆచరించ వలసియున్నది. అది అందరికి కూడాను లాభకరమైన టటువంటి కార్యక్రమము. అటువంటి వ్యవహారాలు, కార్యక్రమము వదలిపెట్టి, చేనేత పారిశ్రామికుల గురించి అరెస్టు చేశారని, ప్రగడ కోటయ్య అరెస్టు విషయములో ఎక్కడో law point దొరికిందని అనుకొని, C. V. K Rao గారు ఒక point ఎత్తారు. 144 వ సెక్షనుకు వ్యతిరేకంగా, దానిని ఉల్లంఘించిన నేరమునకు అక్కడఉండిన పోలీసువారు అరెస్టుచేశారు. మాకు తెలియగానే, వెంటనే సంజీవరెడ్డిగారు, నేను ఆలోచించాము. ఆరోజే మేజిస్ట్రేట్ ఇంటికి తీసుకొనిపోయి, 4 మాసాలు శిక్షవేశారు అని రిపోర్టురావడంతోటి, వెంటనే release చేయవలసిందని సంజీవరెడ్డిగారు ఆర్డరు పంపించారు. అందుచేత మేము ఈ విషయములో నిద్రపోయి ఉండలేదు. ఏదో అధికారం వచ్చింది కదా, దాన్ని చలాయిస్తాము అనే సంతృప్తితో ఉండడంలేదు. ఇప్పుడు వావిలాల గోపాలక్రిష్ణయ్య గారిని ఏదో దౌర్జన్యం చేశారని చెప్పారు. అది మేము చేసినట్లే భావించుకొన్నాము. ఇక్కడ కొంత అజాగ్రత్తగా ఉంటినని చెప్పాను.

చేనేత పారిశ్రామికులకు కోటిరూపాయలు అప్పుకావాలని చెప్పారు. ప్రగడ కోటయ్యను అరెస్టుచేయడంతోటి, వీరి సొసైటీకి ప్రెసిడెంటు అయినటువంటి బసవరాజుగారికి ఇక్కడికి రావలసిందని తంతి ఇచ్చాము. ఆయనవచ్చి కలుసుకొన్నారు. ఆయన చెప్పిన కథ అంతా విన్నాము. కోటిరూపాయలు ఏవిధంగా చేర్పటానికి వీలు అవుతుంది అనే విషయాన్ని డెవలప్‌మెంటు సెక్రటరీగారిని అడిగాను. ఈ విషయమై పరీక్ష చేస్తూయున్నారు. కనుక ఎక్కడ ఏవిధమైనటువంటి కాలయాపన లేకుండా, తంతులు ఇస్తూ వ్యవహారం జరుపుతున్నాము. అందుచేత మీరు శాంతివహించి సహాయము చేయవలసి ఉంటుంది మాకందరికికూడ. నేను సాధారణముగా సహాయము కోరే వాడనుకాను. అయితే, నేను మీతోకూడా పది మాసములు ఉన్నాను, మీతో పని చేశాను. లోపలికి వచ్చిచూశాను. మీరుకూడా నన్ను చూశారు. చిట్టచివరకు నేను బయట రావలసిన కారణంచేత వచ్చానుగాని మరేమికాదు. ఎవరుగాని ఇక్కడ కొత్తకాదు. ఇటువంటి కార్యక్రమము నడిపించాలంటే మనమందరము కూడ ఇక్కడికి వచ్చి అందరు కలసి పని చేయవలసి యుంటుంది. కమ్యూనిస్టులతోటి ఎట్లాగ కలసి పనిచేసేది, అని వెల్లడించిన స్నేహితులు అనేకమంది ఉన్నారు. అయితే ఒకరినొకరు తెలుసుకొన్న వాళ్లు గనుక నేను నమ్మకముతో ఉన్నాను. నామటుకు నేను communism అంటే ఇండియాదేశములో ఉండేటటువంటి ప్రజలు, వ్యక్తులయొక్క communism కంటె ఉత్తమమైనదనిగాని, కొత్తదిగాని ఏమికాదు. అన్ని దేశాలలోని communism ను చదువుకొనిన వాడను నేను. అసలు రాజధాని సమస్యను వదలిపెట్టి ఇదంతా చెప్పుతున్నానని ఆక్షేపిస్తున్నారు. నేను capital సంగతి వదలిపెట్టి మాట్లాడలేదు. నా capital వేరు, దాని అర్థం వేరు. మీ capital వేరు, మీ అర్థం వేరు, మీసంగతి వేరు (నవ్వు). ఈ రోజున సంజీవరెడ్డిగారు ఏ పనిచేసినాగాని విరోధ భావముతో చేస్తున్నాడు అనే దృక్పథంతో ఉన్నారు మీరు. నేను దాని కోసరమే ఇదంతా చెప్పుకొని వస్తున్నాను. కమ్యూనిజం అనేది ఇండియాలో ఉన్న కమ్యూనిజమంటె ఉత్తమమైన కమ్యూనిజం. లోకములో

ఎక్కడాలేదు అని చెప్పుచున్నాను. కమ్యూనిజం అంటే. జమీందారీ రిపోర్టు వ్రాసినప్పుడు, ఈ శక్తులన్నీ అందరికి తెలియవచ్చింది. కమ్యూనిస్టులు అంటే, ఎన్నికలప్పుడు ఓటు కోసరం, తంటాలుపడి, ఇంటింటికివెళ్లి, ఆడవాళ్లను, మగవాళ్లను బతిమాలి, పిలుచుకొని వచ్చి వోట్లు తీసుకొని ఆవిధంగా మెజారిటీతో వచ్చినటువంటివారు. మేము మెజారిటీతో ఎన్నికై వచ్చాము అని చెప్పేటటువంటిది ఎంత పొరబాటో చెప్పలేము. అది కమ్యూనిజం అని అనుపించుకోదు. నేను సిద్ధాంతాలమీద మాట్లాడుతున్నాను. అంతేగాని మీరు అట్లాచేశారు, మాతాత అట్లాచేశారు అని చెప్పలేను. గ్రామాల అభ్యుదయము కోసం పనిచేస్తూ ఉండేవాళ్లము మనమందరంకూడ. గ్రామాలలో ప్రజలు సరిగా తయారై తేనే గాని దేశములో నిజమైన స్వాతంత్ర్యం రాదని, ఆ వచ్చిన స్వాతంత్ర్యాన్ని నిలుపుకో లేరని నమ్మిన వాళ్లము మనమంతా. Communism విషయమై నే నొకసంగతి చెప్పదలచాను. కమ్యూనిజం అంటే పూర్వకాలంలో కట్టినగ్రామాలు అన్నియుకూడా ఒక్కటే గ్రామంకట్టితే, ఆ గ్రామంలోని జాతులు కూలీలు ఒకేవిధమైన జాతిభేదం లేకుండా వుంటారు. అ గ్రామంలో వున్నవారు అందరు చేరి పనిచేస్తూ వుంటారు. ఆ గ్రామం మొత్తముమీదవున్న ఆస్తి అప్పులు జాయింటుగా వుంటవి. జాయింటుగా ఆస్తి అప్పులు పంచుకుంటూ అనుభవిస్తూ వుండేవారు. అది కమ్యూనిజం అంటే. అదియునుగాక జారిస్టు కమ్యూనిజము వున్నది. దానిని చెడగొట్టుకొని చిన్నాభిన్నముచేసి, ముక్కలు ముక్కలు చేసుకొని గ్రామాలు విడగొట్టుకొని, అన్ని శాఖలలో కాలుచొచ్చి, మరల ఒక్కొక్క దానిలో అన్ని భేదాలుపెట్టి, వర్కింగులో revise అయి వున్నది. తరువాత కాపిటలిజమ్ విషయాల్లో తగువు వచ్చింది అంటే నాకు సంతోషమే. మన constitution అంతయు సరిగానే వున్నది. దానిలో చెప్పడంకూడా నాకు సంతోషమేకాని చాలా పొరబాటు పడుతున్నారు. అందుచేత మీరు కమ్యూనిస్టులు అంటే నేను ఒప్పుకోను. నేను కమ్యూనిజము అంటే చూచివచ్చానుగనుక చెబుతున్నాను. ఈ నాడు వీరు కమ్యూనిస్టులు అని చెప్పుకుంటున్నారంటే, అది పొరబాటుఅని అంటున్నాను. కమ్యూనిజము అనేది సామాన్యమైన విషయము కాదు. ఈనాడు మన కమ్యూనిస్టులు అసలు Constitutional law చదువకుండా పొరబడుతున్నారు. ఆ కమ్యూనిజం వేరు, మన కమ్యూనిస్టులు అవలంబించే కమ్యూనిజం వేరుగా వున్నది. మన కమ్యూనిస్టులు ఏమిచేస్తున్నారో తెలుసుకోకుండా దానిలో పొరబాటు పడుతున్నారు. అది అంతా అనవసరము అని అంటున్నాను. దేశములోని ప్రజలలో ఐక్యత రావాలంటే ఎట్లావస్తుందని చెప్పే point మీద నాతోటివారు వుండతగినది. ఐక్యత రావాలంటే యిప్పుడు మన దేశములో నాలుగు పార్టీలు వున్నవి. అంటే ప్రజాసోషలిస్టులు కాదు. దానిలోనుంచి నేను బయటికి వచ్చిన తర్వాత, నేను అందులో లేకపోయినా కాని, ప్రజాసోషలిస్టుపార్టీకి నాయకుడు అయిపోయి, అంతగా చేసుకొని దానిలోకి పోతున్నాడు. దానిని కూడా విచారించవలసిన సంగతి వున్నది. విచారించవలసిన సంగతికూడా వున్నప్పటికి, ఆయనమీద నాకు కోపములేదు. ప్రకాశం పంతులుగారు అనే నేను కాని, విశ్వనాథంగారు కాని వుంటే, వారు బయటికి రారు. లేకపోతే వాళ్లకు పార్టీఅనే సంబంధములో వారి సహాయము వుండవలసిన మనుష్యులను చేర్చాలని చెబుతున్నాను. ఈ మధ్య బొంబాయిలో ఒక పెద్దబహిరంగసభ జరిగింది. ఆ సభలో జయప్రకాశనారాయన్, కృపాలనీ యీ యిద్దరు కూర్చుని వుండగా నేను మాట్లాడినప్పుడు ఎందుకు యీ పార్టీల merger చేశాము అని అన్నాను. ఈ

30th November 1953] [Sri T. Prakasam]

merger అయితే మన దేశములోని ప్రజలకు ఏదైనా క్రొత్తగా inspiration కలిగిస్తామని అన్నారు కాని ఏదైనా మనకు చూపిస్తామని వారికి ఎన్నడూ పుట్టలేదు అని అనుకున్నాను.

Sri M. HANUMANTHA RAO:—On a point of order, Sir. మనము యిప్పుడు మన రాజధాని విషయము చర్చిస్తున్నాము. మన ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు రాజకీయ విధానాన్ని గురించి, పార్టీల పాలసీ గురించి యిక్కడ ఉపన్యసిస్తున్నారు. వారు మరొక విషయము ఎత్తుకోకుండా మనకు యీనాడు వున్న కార్యక్రమము గురించి చెప్పితేగాని, ఆ కార్యక్రమమునకు సంబంధించిన వుపయోగమైన విషయాలు మాట్లాడిన మాకేమి అభ్యంతరము లేదు. వారు చెప్పే విషయాలను గురించి మేము నేర్చుకొనవలసినవి ఏమైనా వుంటే, అవి వేరు అవకాశములో చెప్పవచ్చును. వారు చెప్పేది యీ సందర్భములో అనవసరము అని అంటున్నాను. అనేకమైన క్రొత్త విషయాలను గురించి చెబుతున్నారు. దీనికి మీరు రూలింగు యివ్వాలి.

Mr. SPEAKER:—The Hon. The Leader of the House may proceed.

The Hon. Sri T. PRAKASAM:—Temporary capital విషయములో అనేక సందర్భాలు రావచ్చు. అందుకని చెబుతున్నాను. నాకు ఏ విషయమైనను చెప్పటానికి అధికారము వున్నది గనుక వాళ్లకు తెలియ జేస్తున్నాను. వాళ్లకు కష్టముగా వుంటే, నాకు యిక ఆ విషయాలను గురించి చెప్పటానికి యిష్టములేదు. వాళ్లు అందరూకూడా ఒక త్రోవకు వచ్చి, ఏదైనా ఒక మార్గములో కలుస్తారనే అవకాశము కలుగుతుందనే వుద్దేశ్యముతో చెబుతున్నాను. కాని హనుమంతరావుగారు చెప్పేటప్పుడు చాలా మాట్లాడుకోవచ్చు. ఇంతకంటె బహిరంగముగా చెప్పేది ఏమిలేదు. అయితే యిక్కడ రాజధానిని గురించి చెప్పేటప్పుడు మనకు వున్న పార్టీల ఐకమత్యము కావలసి వుంది గనుక, ఆ ఐక్యతకోసము నేను యీ రాజధాని విషయములో ఆ సందర్భములు అవసరమని తోచి చెప్పాను. ఆ ఐకమత్యము మన రాజధాని విషయములో యిక్కడ ప్రజా పార్టీ, ప్రజాసోషలిస్టు పార్టీ, కృషిక్ లోక్ పార్టీ, కాంగ్రెసు పార్టీ, స్వతంత్రులు వున్నారు. ఐకమత్యములేని పార్టీలలో వాళ్లు వున్నప్పుడుకూడా, అందరు కలిసి ఏదైనా వారి అందరి మధ్య కొంత ఐకమత్యము సాధించుకుందాము అనే వుద్దేశ్యము. అయినప్పటికిని మనము ఏర్పాటు చేసుకున్న గవర్నమెంటు ఒకటి వున్నది. దీన్ని గురించి నేను చెప్పానంటే, అది కృపాలనీగారు కోరిన గవర్నమెంటు కాదని వారు అన్నారు. దాన్ని గురించి చెప్పవలసి యున్నది, కొయిలిషన్ గవర్నమెంటు కాదని వారు అన్నారు, కొయిలిషన్ కాకపోతే నేడు యిటువంటి మంత్రివర్గము ఏర్పడక తప్పకపోయింది. కొయిలిషన్ క్రింద ఒక పార్టీని పెట్టుకుని కాంగ్రెసు పార్టీ నేడు ప్రభుత్వము నడుపుకుంటున్నది. ఆ విధంగా ప్రభుత్వము ఏర్పరచుకొన్నందువల్ల, దాన్ని కొయిలిషన్ గవర్నమెంటు అని అందరు ఒప్పుకొనవలసిందే. అందుచేత యిది కొయిలిషన్ గవర్నమెంటు కాదా? లేకపోతే మటుకు ఇది కాంగ్రెసు గవర్నమెంటు అని చెప్పడము లేదా? ఒకప్పుడు అనుకొన్నప్పటికీ, చాలా తీక్ష్ణమైన కాంగ్రెసు మనిషినే నా మటుకు నేను. నేను పూర్తిగా కాంగ్రెసు మనిషిని కాకపోతే, నేను యీ కాంగ్రెసు గవర్నమెంటు లోకి రాటలు అయ్యేదికాదు అని చెప్పినవాడు సంజీవరెడ్డి. నేను పూర్తిగా కాంగ్రెసు

30th November 1953] [Sri T. Prakasam]

మనిషిని అయితేనే తప్ప యీ ప్రభుత్వములో ముఖ్యమంత్రి పదవి స్వీకరించకూడదు అని చెప్పిన మనిషి ఆయన. ఇది అంతయుకూడా చూచుకున్నాము. నేను సృష్టించిన మాటకాదు, ఇది. పండిట్ జవహారలాల్ నెహ్రూకు నాకు జరిగిన సంభాషణ ఇది. వారి తరువాత మిగిలిన వారికి నాకు జరిగిన సంభాషణలో ముఖ్యమంత్రి పదవికి ఎవరు వచ్చినను Constitutional గా రావాలి అనే విషయము జరిగింది. ఇప్పటికి కూడా ఆ Constitution వేసిన వలలోని చేపలలో నేను ఒకడినిగా వున్నాను. ఆ Constitution క్రింద మనము పని చేసుకునేటప్పుడు Constitution లో వున్న ప్రకారము మేము ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవాలి. Constitution మీద యిదివరకే మాట్లాడాను. ఆ ప్రకారము ఏర్పడిన గవర్నమెంటు యిది. ఈ గవర్నమెంటు విషయములో ఏవైనా లోట్లు వున్ననూ, గౌతు లచ్చన్నగారి విషయములో ఎవరైనా మాట్లాడినప్పుడు లచ్చన్నగారి విషయములో మొదటనే ఆ చర్చ వుండవలసిందిగాని, అప్పుడు చర్చించటానికి వీలు కాని పరిస్థితులు కొన్ని వచ్చినందున వారిని మంత్రివర్గములోనికి తీసుకోలేదు. పరిస్థితులు అనుకూలించగానే వారిని మంత్రివర్గములోనికి తీసుకున్నాను. మంత్రివర్గములో యిప్పుడు ప్రతినిధులుగా వున్న వివిధపార్టీలవారితో సక్రమంగా ఆలోచించి ఒడంబడిక చేసుకున్న తరువాతనే యీ మంత్రివర్గము ఏర్పడింది. కనుక యిది కలగాపులగం మంత్రివర్గము కాదు. తరువాత కాపిటల్ విషయములో విజయవాడ గుంటూరులోనే రాజధానిని నెలకొల్పాలని ప్రతిపక్ష వర్గమువారు పట్టు పడుతున్నారు. అందుచేత capital విషయంలో కర్నూలు ఉంది. విశాఖపట్టణం, వాల్తేరు చేర్చారనే కారణంచేత మీకందరికీ ఆందోళన కల్గింది. ఏదీ లేదు కారణం. మీరు ఒకటే పట్టుపట్టడమా అంటున్నారు మీరు. మీరు మాత్రం బెజవాడ, గుంటూరు; బెజవాడ, గుంటూరు అని ఒకటే పట్టు పడుతున్నారా ? లేదా ? నేను బెజవాడ గుంటూరుకు వ్యతిరేకం అని అనుకోకండి. కర్నూలులో ఏర్పరచినా హైదరాబాదు ప్రయత్నం చేస్తూనే ఉన్నాం. అది ఎంతవరకు జరిగిందో చెప్పడానికి అవకాశంలేదు. చెప్పకూడదు కూడా. నేనూ ఇది వరకు నమ్మిన వాణ్ణికాను. హైదరాబాదులో ఏ విధమైన హక్కు ఏర్పడుతుందనిగాని, అక్కడి ఆంధ్ర జిల్లాలు ఒక విధంగా ఒప్పుకుంటారనిగాని అనుకొన్నవాణ్ణి కాను. చిట్టచివరకు అక్కడ వుండే నాయకుడు రామానందతీర్థగార్నికూడా కలిసి మాట్లాడాం. అక్కడ కర్నాటకులు, మహారాష్ట్రులు, ఆంధ్రులు అంతాకూడా ఒకే కాంగ్రెసు కమిటీ పెట్టుకొని పనిచేస్తూ ఉన్నవారు. పట్టుపట్టడంచేత జవహర్లాలుకూడా అతని కన్నడయాత్ర పోయివచ్చిన తరువాత ఏర్పాటుచేసుకొని linguistic division కోసం హైపవరు కమిషన్ అని ఏర్పాటుచేసి పనిచేసుకు వస్తూంటే, చాలా తొందరగా పనిచేసుకు వస్తూంటే, బొంబాయి Chief Justice Chagla గారిని దానికి ప్రెసిడెంటుగా పెట్టారు. మిగిలిన మెంబర్ల పేర్లు ఇంకా ప్రచురణ కాలేదు. శీఘ్రంలోనే హైపవరు కమిషన్ వస్తుంది. ఆ కమిషన్ వస్తే మనకు సందేహం ఉన్నదనే కారణంచేత మీకు నేను మనవి చేసే సంగతి, హైదరాబాదు రాజ్యంలో 8 జిల్లాలు ఆంధ్ర జిల్లాలు అని ఒప్పుకున్నారు. అక్కడ ఆంధ్రులే ఉన్నారుగాని ఇతరులులేరు, ఈ విషయం ఒప్పుకున్నారు. ఆ కమిటీ ఏర్పడుతోందని ఆలోచించే వస్తుందని చెబుతున్నాం. అట్లాకనక రాకపోతే గుంటూరు కాని, బెజవాడకాని, వాల్తేరుకాని ఏర్పాటుచేసుకుంటే మంచిదే అని చెప్పాం. దీని విషయమై వేరే ఉద్దేశ్యాలు, వేరే భావాలు ఉన్నాయని మీలో ఎవరూ అనుకోకూడదు. అట్లా అనుకొని పొరపాటు పడకూడదు. మొత్తం మీద కర్నూలుకు విశాఖపట్టణానికి

[Sri T. Prakasam] [30th November 1953

ఎంత దూరం ఉన్నదండీ? ఒక అడుగు ఇక్కడవేస్తే ఒక అడుగు విశాఖపట్టణంలో వేయచ్చు పెద్ద కాళ్ళు ఉన్నవాళ్లు (loud laughter) మనవాళ్ళు. నా మట్టుకు నాకు ఆంధ్రదేశం ఎట్లా ఉన్నదంటే తుంగభద్ర మొదలు ఆ చివరవఱకూ కూడా, విశాఖ పట్టణం వఱకూ అంతాకూడా ఒక ఆంధ్ర రాష్ట్రమే అని చెప్పేటందుకు భాగ్యంకలిగింది ఈ నాటికి (cheers). తప్పో ఒప్పో శ్రీ బాగ్ pact విషయంలో ఆ విధంగానే నడవ వలసి యుంటుందని ఏర్పర్చుకున్నాం. ఆ pact ప్రకారమే నడుచుటకు స్థిరపర్చుకున్నాం, వ్యవహారం నడిపిస్తున్నాం. శ్రీ బాగ్ pact విషయం చర్చించవలసిన సమయం కాదిది. అది అవునా కాదా అని అంటూంటే, మద్రాసులోకూడా నేనదే ఉద్దేశ్యంతో మాట్లాడాను. కర్నూలులో ఎంతో డబ్బు ఖర్చయిందని మీరు చెబుతున్నారే. ఇది మీరు చూచిన లెక్కలేనా? (నవ్వు). ఎవ రిచ్చారయ్యా మీకు ఈ లెక్కలు? ఆంధ్రా State బిల్లుమీద మదరాసు ఎసెంబ్లీలో చర్చ జరుగుతుంటే మన డబ్బు ఎంత నిలవ ఉందో, వారి దగ్గరనుంచి మనకు ఎంతడబ్బు రావలసి యుంటుందని ప్రశ్న వచ్చింది. తరువాత దేశంలో ఆంధ్ర భాగాలు అక్కడక్కడ అడుగంటిపోయి ఇతర్లకు స్వాధీనమై పోయినాయి. ఇక్కడ మాట అల్లా ఉంచండి. ఇక్కడ మీరు నేను కూర్చుని ఏవో చర్చలు చేసుకుంటూంటే పైనుంచి గద్ద వచ్చి తన్నుకుపోయినట్లు బళ్ళారి తీసుకుపోయారు. మొన్న వెళ్ళాను మైసూరు Chief Minister హనుమంతయ్యను చూడ్డానికి. ఇది వఱకు చెప్పలేదు ఈ విషయం. ఇప్పుడు చెబుతున్నా. హనుమంతయ్య చాలా బుద్ధిమంతుడు. ఏమి చెప్పాడంటే "నేను హై పవరు కమిషన్ వస్తోందని విన్నాను. హై పవరు కమిషన్ ఎందుకండీ, linguistic division కి మనం నలుగురయిదుగురం రాజగోపాలాచారిగారు, జవహర్లాలు నెహ్రూగారు, మీరు కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుందాం" అని హనుమంతయ్యగారు నాతో అన్నాడు. చాలాదూరం వెళ్ళింది. హై పవరు కమిషన్ వస్తోంది. మనం ఏమనుకున్నా ఆగేదికాదు. నెలరోజులుంది గడువు. అది వచ్చేవఱకూ ఆగకుంటే, మీరు దాన్ని గురించి ఆక్షేపించుతారనుకోలేదు. దాన్ని గురించి యింత తీవ్రంగా చర్చిస్తారనుకోలేదు. విజయనగరం రాజాగారు, పాపం చెప్పాడు, ఆయన 1955 సంవత్సరం April 1వ తేదీ వఱకు టైము ఏర్పర్చవలసిందని వ్రాశారు. ఆయన చెప్పిన speech లో స్పష్టంగా చెప్పాడు. కారణం ఏమిటంటే, linguisitic division గురించి హై పవరు కమిషన్ ఏర్పాటు చేస్తున్నారు కనుక, వారు విచారించి పరిష్కారం చెయ్యడానికి ఎంత టైము కావలసి ఉంటుందంటే 55 సంవత్సరం April 1వ తేదీ అని చెప్పారు అన్నాడు. రాజాగారు అట్లా చెప్పినందుకు నాకు చాలా సంతోషం. ఆ కారణంచేత మనం ఆలోచించుకోనవలసింది ఈ విషయం. ఒక ఏడాదికి ఇన్ని ఇండ్లు కట్టడ మేమిటి, అబ్బో! ప్రపంచం మునిగిపోయిందంటున్నారు (నవ్వు). ఎక్కడ మునిగి పోయిందో చెప్పండి. ఏ ఈ మునిగి పోలేదు. హై పవరు కమిషన్ వస్తుందంటూనే 50 లక్షలు ఖర్చు పెట్టారని చాలా కష్టపడి మీరు చెబుతున్నారే! నేను చెప్పేది కోట్లకు కోట్లు, 50 కోట్లు మనకు రావలసిందని వాంచూదగ్గర నా మెమోరాండంలో ఇచ్చాను. వారుకూడా ఇచ్చారు మెమోరాండం. ఇంతడబ్బు మనకు రావలసి ఉండగా, ఈ: ద కర్నూలులో 50 లక్షలు ఖర్చుపెట్టామని ఏదేదో మనస్సులో పెట్టుకొని బాధ పడకూడదు. కర్నూలుకూడా ఇతర జిల్లాలతో పాటు ఒక జిల్లా. ఈ జిల్లామీద ఒక కోటి రూపాయలైనా ఇదివరకున్న ప్రభుత్వంలో ఖర్చుపెట్టవలసింది. నేను ఏ స్థితిలో ఉన్నా, ప్రధానమంత్రి వినా కాకపోయినా, ఏ మంత్రి వినా ఒక కోటిరూపాయలు

ప్రతి జిల్లాకు ముఖ్యస్థానమైన ప్రదేశాలలో ఖర్చుపెట్టి ఉండవలసింది. అన్ని పట్టణాలు అభివృద్ధిలోకి తీసుకువచ్చి ఉండవలసింది. గ్రహచారం ఇట్లా వచ్చింది (నవ్వు). అందులో ముఖ్యంగా వివాదాలున్నాయి. ఈ తగవులవల్ల ఎలక్షన్‌లలో అంతాపోయింది. డబ్బూ పోయింది, అంతా చెడ్డాం (Loud laughter). కనుక కర్నూలు విషయంలోనూ, డబ్బు విషయంలోనూ ఎంతమాత్రం ఆలోచించకూడదు. 40, 50 లక్షలు పెట్టాం అనుకోండి. ఇంకో 50 లక్షలు పెడతామనుకోండి. ఆకాశంలో పోస్తున్నామా, సముద్రంలో పోస్తున్నామా? తుంగభద్రలో పోస్తున్నామా? ఇదంతా కూడా ప్రజలకు ఖర్చుపెట్టిన భాగం క్రింద చూచుకోమని కోరుతున్నాను. కర్నూలు విషయంలో పట్టుపట్టకుండా, నేను వృథాగా మాట్లాడే మనిషినిగాను. అందుచేతమీరు కర్నూలు విషయంలో పట్టుపట్టకండి. ఆనాడు నేను చెప్పింది ఎందుకు అంటే, మేము విజయవాడ-గుంటూరు అని ఇంత చెబుతున్నా మంత్రులు మాట్లాడకుండా ఊరుకున్నారు అంటారని, విజయవాడ - గుంటూరు, విశాఖపట్నం ఎక్కడో అక్కడ పెట్టుకోవచ్చు అన్నాను. మీరంతగా చర్చిస్తున్నారు కనుక నేను ఒక statement చేస్తే కొంతమట్టుకైనా మనస్సులకు తృప్తి వుంటుంది అని ఆ statement చేశాను. అంతేకాని అందులో వేరే ఉద్దేశంలేదు. 3 ఏళ్లు ఒక లెక్కలోనిది కాదు. 3 ఏళ్లు ఇక్కడ పెట్టుకొని పైనచూద్దాం అని అన్నాను. ఈ 3 ఏళ్లలోగా ఎంతో కార్యక్రమం వుంది. అంతలో పోయింది ఏమీ లేదు. ఈ లోగా అనేక విషయాలను చేతుల్లోకి తీసుకొని పనిచేయవలసివుంది. ఏనాడో చూసుకోవలసిన విషయంగురించి ఈనాడే ఎత్తుకుని, వ్యతిరేకభావం కలుగచేసుకోవడం శత్రువులుగా ఎంతోమందిని చేసుకోవడం ఎందుకు అన్నాను. ఇందులో ఎటువంటి దురుద్దేశాలు లేవని చెబుతున్నాను. ఎవరో స్నేహితులుగావుండేవారి విశాఖపట్నం వోటువేయడానికి పెట్టలేదు. ప్రత్యేకంగా మాలో మాకు అభిప్రాయ భేదాలు ఇవి అని చర్చించి, ఏ విధంగా బాగుంటుందో ఆలోచించుకొని చేసిందేకాని మిత్రభేదం కోసము చేసినపనికాదు. మీరు 3 ఏళ్ల time కు ఒప్పుకోండి. మీరు ఓడిపోయారని భావించుకోరు. మీరు చెప్పిన ప్రకారం గుంటూరు విజయవాడ మధ్యనే రాజధానిని పెట్టమంటే, మీరు చెప్పిందే జరగాలనా? అందుచేత నేను జాగ్రత్తగా ఆలోచించవలసి వచ్చింది. ఈ point అంతటినీ నేను పూర్తిగా చర్చించుకునే ఈ నిర్ణయానికి వచ్చాను. Consistency ఏది అన్నారు? Consistency మాత్రమే redeeming feature అయితే మనం ఇక్కడ చేయగలిగింది ఏమీ ఉండదు. మీరు అన్న మాటలు నాకు తెలుసు. అందరం ఒకమాటమీద వుంటాం అంటున్నాను నేను. మా వాళ్లంతా మీ చేతుల్లోంచి బయట పడాలని చూస్తున్నారు. ఇది సామాన్యమైన వ్యాపారంకాదు. ఈ కథ తెలుసుకొని పనిచేస్తున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యనే కమ్యూనిస్టుసోదరులు చెప్పిన ప్రకారం రాజధానిని పెట్టుకుందామనే అనుకుందాం. ఆంధ్ర దేశం కోరినప్రకారం అంటున్నారుమీరు. నేను మీతో వస్తాను. మాట్లాడుదాము. అక్కడ ప్రజలు మిమ్ములను నన్నువిన్న తరువాత మీది పొరపాటు అంటే, ఆంధ్రదేశం కోరిన ప్రకారం అనండి. మీ తరఫున మా తరఫునకూడా చెబుతున్నాను. దేశంలో లాభం కలిగేందుకు చేసేపని కనుక ప్రజలకోసం పనిచేసే ఉద్దేశం మాలోకూడా తక్కువగానే వున్నది.

Sri M. HANUMANTHA RAO :—మేముచెప్పాం కనుకనే కాదు అంటున్నాను అనేనా మీరనేది?

The Hon. Sri T. PRAKASAM:—మీరు విజయవాడ-గుంటూరు అని ఒకేపాట పాడుతున్నారు కనుక మీరుచెప్పింది కాదనేవాణ్ణి నేనొకణ్ణి వున్నాను. సబబు లేకుండా, కారణంలేకుండా, ఎన్ని కారణాలు వున్నప్పటికి అన్నీత్రోసి పారేసి గుంటూరు విజయవాడ అంటూ ఒకేపాట పాడుతుంటే ఏమిచెప్పాలి జవాబు. విజయవాడ గుంటూరు మాత్రమేకాదు. విశాఖపట్నంకూడావుంది. విశాఖపట్నమైతే అంతఖర్చు లేకుండా పోతుంది. హైదరాబాదుకనుక వస్తే 1000 ఇళ్లు మనకే స్వాధీనం అవుతాయి. మనం అంతా పోయి వుండవచ్చు. అందుచేత ఆ విధంగా వచ్చిందే, మీమీద ద్వేషం కాదు. నాబోటివాడికి, వీళ్లు ఇంతగోల చేస్తున్నారు. వీళ్లగోలప్రకారం ఒప్పుకుంటే వాళ్లు అంతా సత్యం చెప్పినట్లు నేను చెప్పింది అబద్ధం అనేనా, అనిపిస్తుందనుకోండి, నావిషయంలో ఏమి సందేహంలేదు. శాశ్వతరాజధాని అంటూ ఏపేరుపెట్టకుండా కొంతకాలం ఇక్కడ వుందాం. 3 ఏళ్లు వుందాము. తరువాత శాశ్వతమైన రాజధాని ఎక్కడ పెట్టుకునేది ఆలోచించుకుందాం. ఇదే నేను చెప్పాను. ఇప్పటికైనా నేను కోరేది ఏమిటంటే దీని విషయమై చర్చముగించి ముందు కార్యక్రమాన్ని నడుపుకుందాం.

Sri L. LAKSHMANA DAS:—అధ్యక్షా, ఈనాడు యీ ప్రాముఖ్యమైన విషయంలో మనం, యీ మిత్రులందరు చర్చలు ప్రశాంతంగా సాగిస్తున్నందుకు అభినందనలు అర్పిస్తున్నాను. ఈ అవకాశం నాకు యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. అయితే ఇప్పుడు మాట్లాడిన మిత్రులకు చెప్పేదేమిటంటే శాశ్వతరాజధాని హైదరాబాదులో పెట్టడానికిగాని విశాలాంధ్ర స్థాపించడానికిగాని ఎట్టి అభ్యంతరంగాని అభిప్రాయ భేదాలుగాని లేవని తెలియ చేయడానికి గర్విస్తున్నాను. ఇప్పుడు మిత్రులు చెప్పినవి వింటుంటే చాలా అపోహలున్నాయని అనుకోవలసి వస్తుంది. విశాఖపట్టణం తాలూకు యోగ్యతలు మీకందరకు తెలుసు. నాయకులు అందరూ యిది గుర్తించారు. అంతే కాకుండా భాషాప్రయుక్తరాష్ట్రాల విషయంలో ఎట్టి విలంబన జరుగుతుందని నమ్మకం మనందరికి వున్నది. Congress 1929 లోనే యీ భాషాప్రయుక్తరాష్ట్రాలు స్థాపించబడాలని తీర్మానంచేసినది. ఆ సిద్ధాంతం ప్రకారం భాషారాష్ట్ర పద్ధతిని కాంగ్రెసు సంస్థ పరిపాలన భాగములు చేయబడినవి. ఆంధ్రరాష్ట్రం విషయంలో క్రిందటి 40 సంవత్సరాలు మనం చేసిన కృషిమూలంగా కాకుండా మన పొట్టి శ్రీరాములుగారు చేసిన అఖండమైన త్యాగం ఫలితంగా ప్రజలు చేసిన ఆందోళన పండిట్ నెహ్రూ గమనించారన్న విషయం మరువకూడదు. కన్నడిగులు, మహారాష్ట్రులు యింకా అనేక రాష్ట్రీయులు యీ విషయంలో ఎంతో ఆందోళన చేసినసంగతి మనకందరకు తెలుసు. అట్టి పరిస్థితుల్లో Hyderabad మనకు వస్తుందా రాదా అన్న అనుమానం ఏమీ వుండకూడదని మనవిచేస్తున్నాను. ఇకముందైనా మంచి వాతావరణం తీసుకరావాలని ఈ తీర్మానాన్ని తీసుకువచ్చాము. రాజకీయ విభేదాలను పాటించక యీ తీర్మానాన్ని బలపరచమని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో మిత్రులందరకు మనవిచేసేది యేమిటంటే జూన్ 5 వ తేదీ నిర్ణయంగురించి. జూన్ 5 నాడు జరిగిన ఆ సమావేశంలో నేను చెప్పిన దానిలో యిది ఒకటి. "రాయలసీమ ప్రజలు తాత్కాలిక రాజధాని కోరారుగాని శాశ్వతరాజధాని కోరలేదు. శాశ్వత రాజధాని హైదరాబాదు." ఈనాడు ప్రతిపాదించిన తీర్మానంకూడా హైదరాబాదును దృష్టిలోనుంచుకొనే కాని ప్రాంతీయ పరభిమానం చేత కాదని మనవిచేస్తున్నాను. విశాఖపట్నం యోగ్యతనుబట్టి మాత్రమే ఈ తీర్మానాన్ని

ప్రతిపాదించానుగాని విజయవాడ గుంటూరు ప్రాంతాలవారి మీదగాని రాయలసీమ వారిమీదగాని దురభిమానం చేతకాదని మనవి చేస్తున్నాను. మనం తాత్కాలిక రాజధాని నిర్ణయించుకున్నాం. ఇక శాశ్వతరాజధాని నిర్ణయం జరిగే యీ సందర్భంలో చాల మంది మిత్రులు చేసిన ఆందోళన ఫలితంగా విశాఖపట్నం సూచించాము. చాలమంది దీన్ని బలపరుస్తారని తెలుసుకుని సంతోషిస్తున్నాను. ఇది 10, 15 వోట్ల majority తో నెగ్గితేచాలదు. మిత్రులందరూ కూడా యీవైపునున్నవారు, ఆవైపునున్నవారు అందరూ కూడా ఏకగ్రీవంగా బలపరచి, హైదరాబాదు సాధించడం ప్రధానకర్తవ్యంగా తీర్మానించుకొమ్మని విజ్ఞప్తి చేస్తున్నాను. విశాలాంధ్ర రెండు సంవత్సరాల్లో రాకపోతే తమ శాసన సభ్యత్వాలకు రాజీనామా యివ్వడం తమ కర్తవ్యమని గుర్తించాలని, మొట్టమొదట నేను రాజీనామా యిస్తానని హామీ యిస్తున్నాను. కర్నూలులోవున్న ఆఫీసులను వెంటనే తరలించాలని కోరుతున్నారు. ఇది సామాన్యమైన విషయముకాదు. వెంటనే శాశ్వత రాజధాని కట్టుకొనుట సాధ్యమైన పనికాదు. శాశ్వత రాజధాని వాల్టేరులో పెట్టడం మంచిదని మనవి చేస్తున్నాను. ఆ ఈ తీర్మానానికి తామందరూ అంగీకరించాలని హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నాను. అక్కడవున్న వాతావరణంగాని, అక్కడ వున్న ఆఫీసు buildings గాని మరెక్కడా లేకపోవడంచేత అదే తగిన స్థలమని మిత్రులందరికి మనవి చేస్తున్నాను. విశాఖపట్నంకు హార్బరువుంది. దగ్గరగా విమానాశ్రయం వుంది. పరిపాలనకు అనుకూలంగావున్నది. కాబట్టి యీ తీర్మానాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆనాడు తాత్కాలికరాజధాని విశాఖపట్నంఅని వెంకటనారాయణ గారు ప్రయత్నం చేశారు. అప్పటి పరిస్థితుల్లో రమారమి 55 లక్షల జనాభా కలిగిన రాయలసీమ ప్రజలయందు సోదర భావముతో, రాయలసీమలో తాత్కాలిక రాజధాని పెట్టుటకు తోడ్పడ్డాము. సర్కారు జిల్లాలవారు రాయలసీమవారిని సోదరులవలె భావించారు. ఆనాటి విజయము రాయలసీమవారిది మాత్రమే కాదు. అది నిజంగా సర్కారు వారి విజయము అని చెప్పాను. మద్రాసులోనున్న మన ఆఫీసులను మన ఆంధ్ర రాష్ట్రమునకు తరలించడం అవసరమని అందరూ భావిస్తున్నదే. విశాఖపట్నంలో వసతులున్నాయి కనుక యీ తీర్మానాన్ని బలపరచమని మనవి చేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతమయిన కర్నూలునుండి ఆఫీసులు వెంటనే తరలించాలన్న ఆందోళన ఎంతమాత్రం అంగీకరించకూడదు. మనకు స్వతంత్రం వచ్చినతరువాత ఒకదినం కూడా, ఒక రాత్రికూడా మద్రాసులో ఆఫీసులు వుండడానికి వీలులేదని మనవి చేస్తున్నాను. హైదరాబాదు విషయంలో కమ్యూనిస్టులు కాంగ్రెసువారు అనే భేదంలేకుండా ఏకగ్రీవంగా ప్రజాప్రతినిధులు పోరాటం సాగించి విశాలాంధ్ర స్థాపించుట మన కర్తవ్యమని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని బలపరచమని మిత్రులందరికీ హృదయపూర్వకంగా మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

The Hon. Sri T. PRAKASAM:— ఇంతకుముందు నేను చేసిన Statement లో వివరంగా చెప్పా అంతా. 56 వ సంవత్సరం అక్టోబర్ వరకు కాలపరిమితి అని చెప్పా. సవరణలను కొంతమంది స్నేహితులు, ఇది చాలా దూరమైపోయింది, ఆ కాలం తగ్గించాలని కోరారు. సవరణలుకూడా వచ్చాయి. అందువల్ల నేను మనవిచేసేదేమంటే, 56 వ సంవత్సరం అక్టోబర్ నుంచి 55 వ ఏప్రిల్ వరకు కాలపరిమితి అని 5-
p.

పెట్టుకోడానికి నేను అంగీకరిస్తాను. గవర్నమెంటు, అంతా కూడా ఏకీభవిస్తారు ఆ విషయంలో. అందుచేత మీరు అందరూ, సభ్యులుగా వుండేవారు అందరూ కూడా ఆలోచించుకోవాలి. ఇది ఇంగ్లీషులో వ్రాసివుంచాను. సంజీవరెడ్డిగారు చదువుతారు `note చేసుకోండి.

The Hon. Sri N. SANJEEVA REDDI:—

"Some friends are thinking that 1956 is too long a date. That date was put to meet all contingencies but not with a view to delay matters. It does not prevent the Government to take the steps even earlier from 1 st April 1955. As the rules do not provide for moving an amendment at this stage, I am making this statement. It goes along with the Resolution and friends are requested to treat it so."

Sri VAVILALA GOPALAKRISHNAIAH:—1955 అనే amendment చేయడానికి వీలులేదని నేను చెప్తున్నాను. వారు amendment చేయడానికి వీలులేదు కనుక statement యిచ్చామంటున్నారు. దయచేసి నా మాట పూర్తిగా విన్నాక మీరు సమాధానం చెప్పాలి. గవర్నమెంటు ఏ విధంగా ఎట్లా statement యిచ్చారు అని నేను అడుగవలసివస్తుంది.

The Hon. Sri N. SANJEEVA REDDI:— Amendment ను non-official రోజుల్లో ఎప్పుడైనాసరే ఏ time లో నైనా సరే వాళ్లు తీసుకురావచ్చు.

Mr. SPEAKER:— ఇంతటితో non-official resolution మీద చర్చ అయిపోయింది. ఇప్పుడు amendments ఒక్కొక్క దానిమీద ఓటు తీసుకుందాం. ఇది agenda లోని ఒక order లో ఈ amendments అన్నీ వేసి ఉన్నాయి.

The Hon. Sri G. LATCHANNA:—సంజీవరెడ్డిగారు చెప్పినది సవరణ రూపంగా వుంటుందా? అది తీర్మానంలో ఒక భాగంగా వుంటుందా? అది Constitution లోకి వస్తుందా? వారు చెప్పే ఏప్రిల్ 55 వ సంవత్సరము వరకు మారుస్తున్నామని Constitution ప్రకారం, వ్రాతమూలకంగా వుండవలసిన అవసరం ఉన్నదా లేదా, అదీ తెలియజేయాలి.

The Hon. Sri N. SANJEEVA REDDI:—ఈ సవరణలను ఓటింగ్ కు పెడితే బాగుంటుందని నా ఉద్దేశం.

* Sri M. HANUMANTHA RAO:—అధ్యక్షా! ఇది part of the resolution అని చెప్పి సంజీవరెడ్డిగారు చెప్పినారు. ఈ resolution గవర్నమెంట్ పక్షంలోని ఒక వ్యక్తిచే అందచేయబడింది. అలాంటప్పుడు అది గవర్నమెంట్ తరఫున అందచేయబడిన దవుతుంది. దానికి తరువాత ఒక సవరణ యిచ్చారు. దానిని statement రూపంగా యిచ్చి అది తీర్మానంలో ఒక భాగమంటున్నారు. ఈ రోజు non-official day కాబట్టి, ఈ రోజున ప్రభుత్వ తీర్మానముగాను మనం చర్చిస్తున్నది. యీ సందర్భ

30th November 1953] [Sri M. Hanumantha Rao]

ములో ప్రభుత్వం చేసిన ప్రకటన తీర్మానంలో భాగం అవుతుందనడంలో అర్థంలేదని అధ్యక్షులవారి దృష్టికి దీనిని తీసుకువస్తున్నాను.

* The Hon. Sri T. VISWANATHAM:—హనుమంతరావుగారు, గవర్నమెంటుపక్షం వారేదైనా తీర్మానం యిస్తే దానికేమీ విలువ ఈ రోజున ఉండదని చెప్పారు. ఈ రోజు non-official day అవడంవల్ల, ప్రతిపక్షంవారే దీనిని వినియోగించుకోవాలి. ప్రభుత్వ పక్షంలోని వారిచ్చిన తీర్మానమునకు ఒక సవరణను ఒక statement రూపంలో ప్రభుత్వం యిస్తే దానికి విలువలేదనికూడా అంటున్నారు. గవర్నమెంటు పక్షంవారు ఏదైనా తీర్మానాన్ని అందజేస్తే దానికి సవరణను statement రూపంలో శాసనసభలో తీసుకురావచ్చును. అనధికార తీర్మానానికన్నకూడ అధికారంగా స్టేటుమెంటుకు హెచ్చు విలువ వుంటుంది. అందులో 1 April,' 56 నుండి August 1, 55 కు కాలపరిమితి తగ్గించాలని అందరూ కోరారు. దానిని సవరణగా తీసుకోడానికి ఆక్షేపణకరం అని, అందుచేత దానిని statement రూపంలో తీసుకురావచ్చని Speaker assurance యిచ్చిన తరువాత తీసుకువచ్చాము. ఈ statement కు ఇప్పుడు ఇక్కడ విలువ వుంటుందని నేను మనవిచేస్తున్నాను.

The Hon. Sri G. LATCHANNA:—April 1, 55 అనేది తీర్మానంలో భాగం అవుతుందా, అనే మా సందేహం నివృత్తి చేయాలని కోరుతున్నాను. దానిని గురించి మేము ప్రశ్నించదలుచుకోలేదు, విమర్శించదలుచుకోలేదు. ఆ statement మామూలుగా తీర్మానంలో భాగం అవుతుందా కాదా అనేది చెప్పాలని నేను కోరుచున్నాను.

Mr. SPEAKER:—4 గంటలప్పుడు ఈ తీర్మానానికి ఒక సవరణ తీసుకువస్తామని చెప్పారు గవర్నమెంటువారు. ఈ stage లో ఈవేళప్పుడు సవరణ యివ్వడానికి rules ఒప్పుకోవు, ఆక్షేపణకరంగా ఉంటుంది. అట్టి ఆక్షేపణకరమైన పని నేను చేయలేను అని చెప్పాను. వారు House కి assurance తో దానిని ఈ తీర్మానానికి అంతర్భాగంగా ఉంటుందని చెప్పారు. ఇది జరిగిన సంగతి. ఇంతటితో ఈ చర్చ ముగిసింది. అందుకని ఈ amendments ను వరుసగా ఓటుకు పెడదాం. అయితే ఉన్న amendments అన్నింటిని classify చేశాను. 1, 2, 3 4, విశాఖపట్టణమునకు సంబంధించినవి. అందులో 1 వ తీర్మానం K. Venkatanarayana Dora గారిది విశాఖపట్టణమునకు సంబంధించిన తీర్మానము. అందులో 2వదికూడా విశాఖపట్టణమునకు సంబంధించినదే. మూడవది April 1, 1956 వరకు అని కాలపరిమితికి సంబంధించియున్నది. 4 వ సవరణ హైదరాబాద్ క్లాజ్ కూడా వేయాలని వుంది. అదికూడా విశాఖపట్టణమునకు సంబంధించినదే. 5 వరకు నెల్లూరు రాజధానికి సంబంధించిన April 1, 56 వరకు కాలపరిమితికి సంబంధించినవి. 8 నుంచి 14, 17, 18, 19, ఇవి గుంటూరు-విజయవాడకు సంబంధించినవి. మొదటి 1 నుంచి 4 A వరకు సవరణలమీద ఇప్పుడు ఓటింగ్ కు పెడుతున్నాను. ఇపుడు మొదటి సవరణ శ్రీ K. Venkatanarayana Dora గారిది.

The Question is:—

"For the word and figures 1st October, 1956", substitute the word and figures "1st April 1954" and add at the end the words "and

[Mr. Speaker] [30th November 1953

that the Government should take immediate steps for making necessary arrangements in this behalf."

The motion was lost.

* Mr. SPEAKER:—I will now put Mr. Niladrirao Reddi's amendment to vote.

The Question is:—

For the words and figures "1st October 1956", substitute the words and figures "1st October 1954".

The motion was lost.

Mr. Speaker:—I will now put the amendment of Sri R. Lakshminarasimham Dora to vote.

The Question is:—

"For the words and figures '1st October 1956' substitute the words and figures '1st April 1956'."

The motion was declared lost.

A poll was demanded and the House divided thus:—

AYES.

1. The Hon. Sri T. Prakasam
2. The Hon. Sri N. Sanjeeva Reddi
3. The Hon. Sri K. Koti Reddi
4. The Hon. Sri T. Viswanatham
5. The Hon. Sri D. Sanjivayya
6. The Hon. Sri S. B. P. Pattabhirama Rao
7. The Hon. Sri P. Thimma Reddi
8. Sri P. Ranga Reddi
9. Srimathi Thamma Kotamma Reddi
10. Sri Raja V. V. Krishnam Raja Bahadur
11. Sri K. Adikesavalu Naidu
12. Sri D. Ramabrahmam
13. Sri R. B. V. Sudarsana Varma
14. Sri M. Doraikannu
15. Sri T. N. Venkatasubba Reddi
16. Sri L. Lakshmana Das
17. Sri K. V. Vema Reddi
18. Sri B. Krishnamurthi Rao
19. Sri K. Varadachari
20. Sri V. C. Chudamani Deo
21. Sri P. Sangannaidu
22. Sri H. Ramalinga Reddi
23. Sri P. Satyanarayana Reddi

30th November 1953]

24. Sri G. Nagabhushanam
25. Sri H. Satyanarayana Dora
26. Sri T. C. Atchannaidu
27. Sri K. Suryanarayana
28. Sri P. Gunnayya
29. Sri P. Venkatasubbayya
30. Sri Thota Ramaswamy
31. Sri G. Sivasankara Reddi
32. Sri S. Narayanappa
33. Sri N. Sankara Reddi
34. Sri K. Balanarayana Reddi
35. Sri A. Venkatramaiah
36. Sri Ch. S. R. V. P. Murthy Raju
37. Sri P. Venkataswami Reddi
38. Sri T. Mallayya
39. Sri P. Gopalakrishna Reddi
40. Sri K. Chenchurama Naidu
41. Sri D. Narayana Raju
42. Sri K. Santhappa
43. Sri A. Rama Reddi
44. Sri K. Shanmugam
45. Sri K. V. Ramesam
46. Sri N. Ramabhadra Raju
47. Sri N. V. L. Narasimha Rao
48. Sri B. Gangayya Naidu
49. Sri Y. V. Krishna Rao
50. Sri Srungaram
51. Sri D. Basivi Reddi
52. Sri K. Srinivasulu
53. Sri K. Ramaiah Chowdary
54. Sri R. Lakshminarasimham Dora
55. Sri K. Veeranna Padal
56. Sri Raja Sagi Suryanarayana Raju
57. Sri K. Ramamurty
58. Sri Y. Audinarayana Reddi
59. Sri K. Ramaiah
60. Sri B. Ramakrishna Reddi
61. Sri Bojja Appalaswami

## NOES.

1. Sri A. Venkatasubramaniam
2. Sri D. Dasaratharamaiah Naidu
3. Sri M. R. Appa Rao

4. Sri N. V. Rama Rao
5. Sri M. Rajeswara Rao
6. Sri Ch. Indrayya
7. Sri N. Venkatayya
8. Sri B. Subba Raju
9. Sri R. Siddanna Gowd
10. Sri C. Subbarayudu
11. Sri R. Venkatajagga Rao
12. Sri M. Kune Rao
13. Sri S. Vemaiah
14. Sri K. Malakondayya
15. Sri K. Pattabhi Ramaiah
16. Sri K. Subba Reddi
17. Sri M. Bapaiah Chowdary
18. Sri Saka Venkata Rao
19. Sri T. Lakshminarayana Reddi
20. Sri G. C. Kondaiah
21. Sri K. Rajagopala Rao
22. Sri K. Krishna Rao
23. Sri Vavilala Gopalakrishnaiah
24. Sri S. Kasireddy
25. Sri D. Lakshmayya
26. Sri K. Ranga Rao
27. Sri P. Syamasundara Rao
28. Sri C. Prabhakara Chowdary
29. Sri G. Nageswara Rao
30. Sri P. Narasimha Reddi
31. Sri A. Venkataramaraju
32. Sri V. Rama Rao
33. Sri B. Lakshminarasa Raju
34. Sri P. Rama Rao
35. Sri G. Anjaneyulu
36. Sri G. Joseph
37. Sri M. Narayanaswamy
38. Sri V. Sri Krishna
39. Sri Chandra Ramalingaiah
40. Sri M. Lakshmanaswami
41. Sri N. Sivarami Reddi
42. Sri B. Sankarayya
43. Sri G. Rama Rao
44. Sri P. S. Ramachandra Rao
45. Sri M. Veerabhadram
46. Sri G. Satyanarayana

30th November 1953]

47. Sri K. Govinda Rao
48. Sri G. Yellamanda Reddi
49. Sri D. Seetharamiah
50. Sri T. Potha Raju
51. Sri P. Venkatasivaiah
52. Sri T. Nagi Reddi
53. Sri P. Venkateswarlu
54. Sri M. Hanumantha Rao
55. Sri K. Venkaiah
56. Sri C. Pulla Reddi
57. Sri G. Bapanayya
58. Sri C. V. K. Rao

NEUTRAL.

1. The Hon. Sri G. Latchanna
2. Sri Asi Neeladrirao Reddi
3. Sri P. Bapu Naidu
4. Sri M. Pentannaidu
5. Sri P. Pundarikakshacharyulu
6. Sri K. Venkatanarayana Dora
7. Sri K. Appala Naidu
8. Sri Kavali Narayana
9. Sri K. Bapanna Dora
10. Sri K. Venkata Kurmi Naidu
11. Sri V. Chidanandam
12. Sri G. Suryanarayana
13. Sri K. V. S. Padmanabha Raju
14. Sri M. Venkatasubba Reddi
15. Sri P. Kotaiah
16. Sri P. Suryachandra Rao
17. Sri P. V. R. Gajapathi Raju
18. Sri K. Venkata Setty
19. Sri M. Subba Reddi
20. Sri P. Chinnama Reddi

Ayes: 61; Noes: 58; Neutral: 20. The motion was carried.

Mr. SPEAKER :—Now all the remaining amendments..... 5-40 p.m.

Sri T. NAGI REDDI :—Sir, I hope you will hear me before you give your ruling.

Sri K. VARADACHARI :—He has given the ruling.

Sri T. NAGI REDDI :—He has agreed to give me a hearing.

The Hon. Sri T. VISWANATHAM:—May I submit, Sir, on a point of order. The hon. Member, Sri Nagi Reddi can only say whether the amendments are in order or out of order. He cannot go into the question of capital 'Nirnayam'.

Sri T. NAGI REDDI :—I am not giving any lecture on the capital issue. I am only speaking on the relevancy of the other amendments. అధ్యక్షా! నేను మీముందు పెట్టదలచిన విషయం యేమిటంటే, యీదినం యీ amendment కు...... (interruption)

ఏమిటంటే, యీదినం తీసుకొనబోతున్న నిర్ణయం చాల ప్రధానమైనది. ఒక క్రమానుగుణంగా సవరణలను ఓటుకు పెట్టినప్పుడు, మొదటి రెండు సవరణలకు ఎన్ని వోట్లు వచ్చినవి, రాజధాని తరలింపును సూచించబడ్డ వివిధ పట్నాలలో దేనిమీద సభ్యులు యెక్కువగా వోటుచేసేది తెలిసికొనుటకు, మిగతా సవరణలనుకూడ వోటుకు పెట్టవలసినదని ప్రార్థిస్తున్నాను. అప్పుడు మనం నిజంగా సరియైన నిర్ణయానికి రాగలమని యిక్కడ చేరిన ప్రజాప్రతినిధులకు నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను. ఇది చాలప్రధానమైన విషయమని, అది ప్రజలయొక్క అభిప్రాయాన్ని తెలుసుకొనడానికి తోడ్పడుతుందని నేను మనవి చేస్తున్నాను. ఇది ప్రధానమైన విషయమని నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. అందుకు దానికి rules ఎట్లా వున్నాయో!

Sri PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా, ఈ సవరణను బట్టిచూస్తే, ఒక విషయంమాత్రం స్పష్టంగా బోధపడుతుంది. ఈ amendment ప్రకారము విశాఖపట్నంలో శాశ్వత రాజధాని 1-10-56 తేదీ లోగా పెట్టాలనేది 1-4-56 కు తగ్గించడం జరిగినదనేది ప్రధాన వుద్దేశ్యం. ప్రధాన resolution లో వుండే 1-10-56 తేదీకి బదులుగా 1-4-56 అని అక్కడవుంది. అందువల్ల ముఖ్యమైన place change కావాలనే substantial amendment. ఆ amendment అక్కడనే వున్నది కాబట్టి యిది తుది నిర్ణయం కాదని చెప్తున్నాను. ఈ సవరణకు వచ్చిన వోట్లనుబట్టి చూస్తే, యీ resolution substantial గా లేదు. దీనికి 23 మంది తటస్థంగా వుండిపోయారు. కాబట్టి యింతమంది యీ place ను అంగీకరించడం లేదని తెలుస్తోంది. దీనికి యీ House లో absolute majority రాలేదు. 61 మంది మాత్రమే అనుకూలంగా వోటుచేశారు. కాబట్టి place మారాలనే మిగిలిన సవరణలు ఓటుకు పెట్టవలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటువంటి తీర్మానాలు దాదాపు 19 వచ్చినవి. ఈ సవరణకు వచ్చిన వోట్లను ప్రధానంగా తీసుకుంటే దానికి absolute majority రాలేదు, అది absolute majority అనడానికి వీలులేదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందుచేత యీ సవరణ accept చేయడం సబబుకాదు. Place మారాలనే substantial amendments చాలా వున్నాయి. స్థల నిర్ణయంలో Guntur-Vijayawada అని వున్న సవరణలన్నీ లేకవుండడమువల్ల, యీ సవరణకు majority వచ్చినాగాని చాలమంది తటస్థంగా వుండిపోవడంవల్ల, place నిర్ణయించవలసి వున్నదను సవరణలను ఓటుకు పెట్టమని, మీరు సరిగా న్యాయదృష్టితో చూచి, జాగ్రత్తగా ఆలోచిస్తారని, ruling యివ్వవలెనని కోరుతున్నాను.

30th November 1953] [Sri Pillalamarri Venkateswarlu]

ఇంకొక విషయం ఏమిటంటే, మిగిలివున్న amendments వున్నాయి. 3 వ amendment కు 61 ఓట్లుమాత్రమే వచ్చాయి. అందువల్ల, ఒక serial లో వచ్చిన amendment కు absolute majority రానప్పుడు, మిగిలిన సవరణలు వోటుకు పెట్టవల సినదని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. దానికి absolute majority వున్నట్లైతే, ఆ question లేదు. అది లేక పోయినట్లైతే, తరువాత place లేక వుండిన amendment నెలల మార్పును మాత్రమే సూచిస్తున్నది. అందువల్ల ఇది substantial amendment అనుకోవడం భావ్యంకాదు. అందుచేత, మీరు date దృష్టిలో పెట్టుకొని, వేరొక substantial amendment ను మళ్లీ వెంటనే పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

The Hon. Sri T. VISWANATHAM:—అధ్యక్షా, యిప్పుడు మన మిత్రులు శ్రీ నాగిరెడ్డిగారు, శ్రీ వెంకటేశ్వర్లు గారు చెప్తున్నది సరిగాలేదు. మనం rules చదువు కొన్నంత వరకు యీ విషయము స్పష్టంగా అర్థమవుతుంది. 6 మాసాలనేది ప్రశ్న కాదు. ఇప్పుడు ప్రశ్నించే amendment pass అయిన తరువాత, మిగిలిన amendments పెట్ట డానికి అవకాశంలేదు. 1-4-56 కు యీ రాజధానిమార్పు జరగాలనే సవరణకు వొప్పు కొన్న తరువాత మిగిలిన సవరణలన్ని automatic గా పోతాయి. కనుక సమగ్రమైన ఒక సవరణను సభ ఆమోదించిన తరువాత మిగతా సవరణలన్నీ అక్రమం అవుతాయి. ఈ సవరణలోవుండే లోపాలు ముందుగానే గమనించి యుండవలసింది. ఆ amendment లో సవరణ అప్పుడులేదు, యిప్పుడూ చేయలేదు. ఈ లోపము supply చేయ వలసినది అప్పుడే జరిగి వుండవలసింది. కనుక Speaker మిగతా సవరణలు యిప్పుడు వోటుకు పెట్టే అవసరం వుండాలంటే అది House consent యిచ్చిన తరువాత ఆయన ప్రధాన సవరణను రెండు భాగాలుగా విభజించి యుండవలసింది. ఆ తరువాత ఆ యా భాగాలు సవరణతో ప్రతిపాదించ బడవలసింది. ఈ సవరణను సభవారు ఆమో దించారు. ఈ సవరణ గెలిచిన తరువాత, మిగిలిన సవరణలు అన్నీ out of order అవుతా యని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి ఆ పద్ధతి అందరు ఆమోదించాలి. ప్రతిపక్షం వారు చెప్పేది Legislative Assembly Procedure లో లేదు. లేకపోతే, rules మార్చుకొని, దానికి అనుకూలంగా పెట్టుకొన్నట్లైతే బాగుంటుంది. అందులో rule permanent గా వుంటుంది. కాని మీరు చెప్పేటట్లు ప్రతిసారి మార్చవీలులేదు. ఆ కారణంచేత యిది anti order కాదని నేను మనవి చేస్తున్నాను. మిగతా సవరణలకు ఓటింగ్ పెట్టడం క్రమ విరుద్ధమని నేను మనవి చేస్తున్నాను.

* Sri M. VEERABHADRAM:—అధ్యక్షా, ఈ సవరణలలో, 1, 2, 3 సవ రణలు, ఈ మూడున్నూ విశాఖపట్టణమునకు సంబంధించి ఉన్నవి. అయితే, మొదట సవరణలో 1-4-54, అని, రెండవ సవరణలో 1-10-54 అని వుండడంవల్ల అవి వోడి పోయినవి. మూడవ సవరణలో 1-4-56 అని ఉండడంవల్ల అది నెగ్గినది. దీన్నిబట్టి చూస్తే కాలపరిమితికిమాత్రం ప్రాధాన్యత నిచ్చి వోటుచేయబడినట్లు అర్థం అవుతుంది. అటు వంటప్పుడు స్థలనిర్ణయమునకు ఇతర సవరణలనుకూడ వోటుకు పెట్టుట చాలా అవసరము. కనుక నాగిరెడ్డిగారి కోరికను మన్నించవలెనని విజ్ఞప్తి చేయుచున్నాను.

5-50 p.m. Sri K. RAJAGOPALA RAO :—అధ్యక్షా, గౌరవ సభ్యులు యమ్. వీరభద్రంగారు చెప్పిన ఆర్గ్యుమెంట్సులో మరొక విషయమున్నది. వారు చెప్పినది చాలా relevant point. అదేమిటంటే "1st October 1956" అనేది ఓడిపోయిన తర్వాత ఆ రూలు మిగతా సవరణలకు కూడా అన్వయించవలసి యున్నది. ఇది చాలా అవసరమైన పాయింటు. విశ్వనాథంగారు ఆపాయింటు చెప్పవలసియున్నది. బాధపెట్టితే, ఆ మూడు సవరణలు ఓటు పెట్టటానికి అమోదించారు. తరువాత కార్యక్రమానికి సభ్యుల మధ్య పెట్టుతున్నాను substantial గా మరొక రూపములో మార్చటానికి వీలువున్నప్పుడు అవకాశము ఉండి తీరుతుంది. ఆ విధంగా మీరు రూలింగు యివ్వాలని మరొకసారి మనవి చేస్తున్నాను.

* Sri VAVILALA GOPALAKRISHNAIAH :—అధ్యక్షా, on a point of order. ఒక amendment ప్రారంభించగానే, మరొక సవరణగా చేసి, "విశాఖపట్టణము," "గుంటూరు-విజయవాడ" అనే తీర్మానము ఒకటి, ఆ విధంగా వోటుతీసుకుందామని Speaker శెలవిచ్చారు. అందువల్ల ఆ విధంగా జరుగుతుందని అనుకున్నాము. ఇప్పుడు "విశాఖపట్నంలో" అని వారిపేరుతో చేసిన తీర్మానం కొత్తగా చెప్పడం. ఒకసారి పోలు తీసుకోవడం జరిగింది. ఆ వోటు తర్వాత నెల్లూరు తీసుకోవాలి. లేకపోతే "నెల్లూరు" కాని, "గుంటూరు-విజయవాడ" అని తీసుకోవాలి. వాదనకు మీతో అంగీకరించినా, మరొకటివుంది. ఇప్పుడు వుదాహరణకు 10-వ amendment వున్నది. అది substantial amendment. అంతేకాదు. అది ఎడిషనల్ ఎమెండుమెంటు. ఈ సవరణను త్రోసివేయటానికి వీలులేదు. Discussion చేసుకున్నప్పుడు ఒకటి అది substantial amendment గా ఉపయోగించాలనేది చెప్పి ఆ విధంగా భాగాలుగా తీసుకోవాలి. అందువల్ల substantial amendment గా తీసుకొని అది Speaker గారు accept చేయవలెను. అక్కడ వున్న తాత్కాలిక chairman కూడా accept చేయాలి. ఇది ఒక precedent గా వుంటుంది. అందువల్ల substantial amendment అనేది మీరు అంగీకరించారుకూడా. ఒకసారి తీసుకొని అక్కడ అయితే యిది తెరలో పెట్టారు. మీరు ఆ పద్ధతిలోనే అది precedent అని చెప్పితే వినుకున్నాము. గనుక substantial amendment గా 10వ amendment ను తీసుకొనటానికి మీరు జవాబు ఏమి చెబుతారు అని అంటున్నాను. ఈ విషయములో మీరు రూలింగు యివ్వాలని కోరుతున్నాను.

Sri R. LAKSHMINARASIMHAM DORA:—Sir, it is on my motion that the House has given a decision; so, Sir, I think I have got a right to speak on it. My motion is to the effect that the capital should be shifted from Kurnool to Visakhapatnam by 1-4-1956 and so the decision given by the House is that the capital should be shifted from Kurnool by 1-4-1956. Now, my friends who have moved so many amendments want their amendments also to be put to vote. Let us see if a decision contrary to the one which is taken by the House can be adopted. I say, it cannot be done under Rule 60 of the Assembly Rules. Rule 60, which my friend, the Rajah of Vizianagram, quoted this morning applies very aptly now, namely, a motion substantially identical to the one on which the House has given a decision must not be raised in the same session,

So, Sir, I submit the other amendments cannot be discussed now. They should be ruled out of order.

My friend, Sri Vavilala Gopalakrishnaiah has been questioning the order in which you gave preference to the amendments in the order in which they were moved. I think it is not open to him now, after the decision has been taken on one of the amendments, to raise that question of the order in which they were moved. He should have raised that point, when the amendments were moved one after the other. Now. that is, after the motions have been moved in a particular order and a decision has been taken on one of the amendments moved, he cannot raise objection to the order in which the amendments were moved. Now the House has come to a substantial decision that the capital of the Andhra State should be shifted from Kurnool by 1-4-1956. So, can this House now decide on a motion recommending that the capital should be shifted by 1954 or 1955. I submit, it cannot. For it will be directly contradictory to the decision it has already come to. If we do anything like that we will be landing ourselves into an absurd decision; and the decision now taken by the House will be nullified. Are we prepared to nullify a motion now carried by another motion? Sir, that is the point you have to consider; and so, I request to rule out all the other amendments.

* Sri M. HANUMANTHA RAO:—అధ్యక్షా! ఇప్పుడు విశ్వనాథంగారు నాకన్న ముందు మాట్లాడుతూ సలహా ఇచ్చారు. Comprehensive amendment ఐనప్పుడు మాత్రమే, comprehensive amendment pass చేసినప్పుడు మాత్రమే మిగతా amendmentలు లేకుండా పోయాయని. దాని స్వభావం చూస్తే అది comprehensive కాదనేటటువంటిది స్పష్టంగా కనిపిస్తోంది. ఒకటి టైము, రెండవది ముఖ్యమైనట్టిది place. విశాఖపట్టణానికి తరలించినట్లయితే అప్పుడు ఏ తేదీని తరలించాలనే ప్రశ్నను తేదీ house రిజక్టు చేసింది. విశాఖపట్టణం తరలించితే ఆ తేదీ వర్తిస్తుంది. అసలు విశాఖపట్టణానికి తరలించాలా, లేదా అంటే ఈ విధమైన సవరణతో మిగతా సవరణలు పోతాయని అనుటకు వీల్లేదు. అందువల్ల comprehensive amendment time and place సూచనచే పద్ధతిని మరొక తేదీ మరొక place సూచించే సవరణలు ముందున్నాయి. ఆ సవరణలు ఈ సవరణలు ఈ సవరణతో పోతాయని చెప్పడంలో ఏవిధమైన సవ్యమైన పద్ధతి కనిపించదు. విశ్వనాథంగారు కాని, లక్ష్మీనరసింహందొరగారు కాని raise చేసిన point అంగీకరించ కూడదని మీరు గుర్తించాలి. మొదటి రెండు సవరణలూ ఓడిపోయినవి. ఒకసంగతి మీదృష్టికి తీసుకు వస్తున్నాను. 1st April ఓడిపోయింది. కనుక అసలు విశాఖపట్టణం shift చేయడం తిరస్కరించింది House. అందువల్ల మిగతా amendmentలు పెట్టుటకు వీల్లేదని అభ్యంతరం తీసుకు వచ్చినట్లయితే ఎంత బాగుంటుందో ఆలోచించమని అధ్యక్షులవారిని కోరుచున్నాను. నాకు ఈ point raise చేయుటకు వీలు లేకపోయింది. మొత్తం comprehensive amendment గా విశాఖపట్టణం పంపించుటకు నిర్ణయించడంలో, ఏ timeలో పంపించాలనే నిర్ణయం జరిగింది. మిగతా ప్రదేశాలకు పంపించ దలచుకుంటే 61 మంది ఈ time నిర్ణయించారు అనుకోండి. అంతకన్న ఎక్కువమంది ఇంకో placeకు పంపాలని నిర్ణయం చేయటానికి అవకాశం ఉంది. ఇంకా 70 కన్న ఎక్కువమందికూడా నిర్ణ

యించుటకు అవకాశం ఉందా? లేదా? అటువంటి అవకాశం ఉండగా ఒక ప్రదేశాన్ని గురించి చర్చించకుండా కాల వ్యవధి నిర్ణయించిన దానితో మొత్తం business close ఐపోయిందనుకోవడం తప్పనీ, ఆ విధంగా అధ్యక్షులు మిగతా సవరణలు ఓటుకు తీసుకు రావాలని కోరుతున్నాను.

6-0 p.m. Sri K. V. RAMESAM :—The amendment has been accepted by the House in two parts, one regarding time and the other regarding place. Therefore no question of indefinite date or indefinite place arises.

Mr. SPEAKER :— The hon. Member is saying that the amendment relates to both date and place. It is wrong.

The Hon. Sri T. VISWANATHAM :—The place also in the resolution has been accepted. (Cries of 'No', 'No')

Sri K. V. RAMESAM :—What I am submitting to you is that the amendment comprises both place and time. The question is when the capital should be shifted from Kurnool to Visakhapatnam. The idea of the place, i. e. the transfer from Kurnool to Visakhapatnam, is there. The other is about time. Both are in the amendment. Therefore, I submit that it is in order and the other amendments cannot be taken up.

Sri G. C. KONDAIAH :—అధ్యక్షా, నిన్న చర్చ జరుగుతున్నప్పుడు ఏదో సంసార పక్షంగా సభా వ్యవహారములను నడిపించుదామని చెప్పినారు. ఈ వేళ కూడా సంసార పద్ధతినే అన్ని సవరణలమీద వోటు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

Sri K. VARADACHARI :—I have also risen. Let me catch your eye.

Mr. SPEAKER :—I will call members one by one.

Sri V. SRI KRISHNA :— ఇక్కడ ఒక procedure లేనప్పుడు Rule 154 చదివితే స్పీకరుగారికి సభా వ్యవహారములను regulate చేసే అధికారం వున్నదని తెలియగలదు. జరిగిన తీర్మానం date గురించి. Place గురించి కాదు. మీరు regulate చేసి మిగతా సవరణలమీద వోటు తీసుకోవలసిందిగా కోరుచున్నాను. మొదటి సవరణ ఓడిపోతే విశాఖపట్నం ఓడిపోయినట్లు కాదు. అన్ని amendments మీద వోటుతీసుకొని దేనికి ఎక్కువ వోట్లు వస్తే దానిని నెగ్గినట్లుగా ప్రకటించవలెను.

Sri T. NAGI REDDI :—ఇప్పుడు జరిగిన విషయాలను బట్టిచూస్తే మొదటి amendment పెట్టినప్పుడు ఎంత huge majority తో అది ఓడిపోయిందో తెలుస్తుంది. 10, 12 సభ్యులు తప్ప మిగతా వారందరూ త్రోసిపుచ్చారు. ఆ విషయంచూస్తే ఇప్పుడు దాదాపు 140 మందివున్న శాసనసభలో 120 మందికి పైగా దానిని వ్యతిరేకించారు. కాని ఇప్పుడువున్న పరిస్థితుల్లో ఏమి కనిపిస్తోంది. స్థలం, time చూసినప్పుడు స్థలం, time రెండూ కూడా వ్యతిరేకించబడ్డాయి. అటువంటప్పటికీ ఇంకా మిగతా విషయాలు చెప్పబడివున్నం

దున, అది substantial amendment కాక పోయినందున, మిగతా amendments వోటుకు వచ్చాయి, ఈ amendment పాసయినంత మాత్రంచేత మిగతా amendments వోటుకు పెట్టడానికి వీలు లేదని, House తీర్పు ఇవ్వడం జరిగిందని చెప్పడం సరికాదు. ఈ amendment గెలిచింది 61 మంది వోట్లవల్లనే అనేసంగతి జ్ఞాపకం పెట్టుకోవాలి. Rule 154 ప్రకారం House వ్యవహారాలను స్పీకరు regulate చేసే అధికారం వున్నది. Justice, fair play ఉపయోగించాలి అని అనుకొంటున్నాం. House అభిప్రాయం సరిగా ప్రతిబింబించేట్లా procedure ను Speaker regulate చేయడం అవసరం. ఇంకా వచ్చే amendments substantial గా వున్నాయి, Place, time ఈ రెండు విషయాలు కలగా పులగమైన సంగతి మరి ఏ ఇతర శాసనసభలో జరిగివుండేది కాదు. అందుచేతనే Justice, fairplay వుండేట్లా చూడాలి అని fundamental rule పెట్టారు. Rule 154 ను జాగ్రత్తగా పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మిగతా amendments మీద వోటు తీసికొననియెడల, House అభిప్రాయం పూర్తిగా ప్రతిబించేట్లా వుండదని మనవి చేస్తున్నాను. 20 మందివరకు తటస్థులుగానే వున్నారనే సంగతి గుర్తు చేస్తున్నాను. మిగతా amendments వోటుకు పెట్టడంవల్ల చాలా ఉపయోగమని, దానివల్ల ఏమీ నష్టం వుండక పోవచ్చునని మనవి చేస్తున్నాను. ఇంకా substantial amendments వున్నపుడు House ను close చేయడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU :—నిన్న మీరు శెలవిచ్చారు, అన్ని విషయాలు సంసారపక్షంలో నడుపుకుందాం అని. మేమంతా 1, 1½ సంవత్సరాలుగా శాసనసభకు వచ్చినవాళ్లమే కాని అంతకు ముందు అనుభవం వున్నవాళ్లంకాము. ఇపుడు pass అయిన లక్ష్మణదాసుగారి తీర్మానం మిగతా amendments తో పాటు తీసుకొని, చివరికి ఏ సవరణతో pass అవుతుందో ఆ తీర్మానం అమలు చేయాలి అని కోరుతున్నాను.

Sri K. VARADACHARI :—Sir, I am compelled to speak in English.

Hon. MEMBERS :—Speak in Telugu please.

Sri K. VARADACHARI :—Impossible, Sir.

What I am submitting to you is this. We seem to be forgetting the main issue in the matter and importing all sorts of considerations into this. The procedure on a non-official day for moving a resolution is determined by a ballot. The ballot prescribes which resolution should come before the House for consideration and all other resolutions given notice of automatically go and that one resolution only which is ballotted comes before the House. Therefore, what has come before the House is that the capital should be shifted to Visakhapatnam and by a certain date. These two things are there in the main resolution. All those things that have arisen today is by an independent rule which prescribes that amendments can be given for that main resolution. If that main resolution is amended in a particular manner once by a majority in this House, that decides the whole matter. Of course, the Speaker had the

right and discretion to split that resolution and put the question of place first before the House and also the question of date next. The Chair has chosen the procedure in a particular manner and it cannot go back upon that procedure. What I am submitting is that the main resolution stands for the purpose of shifting the capital to Visakhapatnam by a certain date and the amendment that is now carried simply changes the date contained in the main resolution. Therefore, I submit, it will reduce the proceedings of this House to an absurdity if we have to say now that that main resolution is an independent one and that the amendment is an independent one. An amendment which seeks to completely counter the main resolution is no amendment at all. That is the point that the Speaker has to take note of. An amendment which goes completely counter to the main resolution which is before the House is an absolute absurdity and is nugatory and it has been thrown out absolutely. There are amendments given notice of and you could have given a ruling about the admissibility of those amendments. That was not done. Now it is too late to think of changing the rules or convention in an ordinary common debate. Therefore, the contention that whatever is not provided in the rules the Speaker may decide upon, is not a point which could be raised in this connection. Anything contrary to the spirit of the rules already existing cannot be done by the Speaker even in his discretion. Therefore, Sir, what I am submitting is, let us not be parties to reduce the proceedings of this House to an absurdity by putting forward other amendments to the main resolution, which go not only to merely amend that resolution but also run completely counter to the main resolution itself.

6-10 p.m. Sri K. KRISHNA RAO:—అధ్యక్షా, ఇందులో place అనేది మన factor కాదు. Date అనేది మన factor. కర్నూలులో ఏ date వరకు వుంచవచ్చో నిర్ణయించాము. Date మార్చేది, place మార్చేది రెండూ రెండు independent amendments అని Rule 60 ప్రకారం నేను చెబుతున్నాను. ఏ నాడయితే Rule 60 అనుసరించామో దాని ప్రకారమే place amendments కూడా వోటుకు తీసుకరావాలని నేను కోరుతున్నాను.

* The Hon. T. VISWANATHAM :—అధ్యక్షా, 14వ పేజీ, Rule 64 sub-rule 4 మూలంగా amendment discuss చేయవలసిన పద్ధతి చెబుతుంది. చదువుతాను.

"An amendment on a question must not be inconsistent with any previous decision on the same question given at any stage of the same Bill or motion."

Sri PILLALAMARRI VENKATESWARLU :—37 చదవండి.

* The Hon. Sri T. VISWANATHAM :—అది గారు [illegible] చెబుతున్నాను. [illegible] చెప్పను. Procedure తెలియ చెప్పాను.

30th November 1953]

Sri N. V. L. NARASIMHA RAO :— మొట్టమొదట reject అయినది ఎందుకు పెట్టారు ?

*The Hon. Sri T. VISWANATHAM :—Negative vote చేయదు. చర్చ సాగనిస్తుంది కనుక ఇలాంటివెన్నో సూక్ష్మాలు వున్నాయి లెండి. అధ్యక్షా, లక్ష్మీనరసింహారావుగారు మొట్టమొదట నేను మనవి చేసినది చెప్పమంటున్నారు కనుక చెబుతున్నాను. ప్రత్యేకంగా వేరు వేరు voting తీసుకు రావలసినదని అభిప్రాయం వుంటే amendment split up చేయవలసినది. లేదా వోటింగు సమయములో split up చేయవలసినది. 3 points split up చేయవచ్చు. మరి అవసరమైతే 3 తీర్మానాలు పెట్టుకోవచ్చు. 154 Rule 'provide' చెయ్యని విషయాలలో Speaker కు హక్కు వుందిగాని దీనిలోలేదు. Split up చేయకపోవడంవల్ల వచ్చిన risk రెండు పక్షాలవారు తీసుకున్నారు. తమరు decision చెప్పేశారు 64 (4) క్రింద. First April 56 కు విశాఖపట్నంకు రాజధాని మార్చవలసినదిగా తీర్మానం యొక్క అభిప్రాయం. అది అమోదించబడింది కాబట్టి మిగతా amendments వోటుకు పెట్టవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాను. అలాచేస్తే అది legislative procedure కాదని మాత్రం నేను మనవిచేస్తున్నాను.

Sri T. NAGI REDDI:—ఇప్పుడు లక్ష్మణదాసుగారి తీర్మానానికి, లక్ష్మీనరసింహంగారిచ్చిన సవరణపై ఓటింగ్ జరిగింది. ఆ ఓటింగ్‌లో ఆ సవరణకు అనుకూలంగానే కొంచెం మెజారిటీ వచ్చిందని అందరికీ తెలుసు. ఈ సవరణకు అనుకూలంగా మాత్రం absolute majority రాలేదు, neutral గా ఉన్నటువంటివారు; వ్యతిరేకంగా ఉన్నటువంటివారు కలిసి ఓటుచేసివుంటే ఎట్లావుంటుందో ఆలోచించాలి. అది కూడా ఆలోచించవలసిన ముఖ్యవిషయం. List లో ఉన్న తీర్మానాన్ని స్పీకర్ కు సూచించి దానిపై House యొక్క అభిప్రాయాన్ని తెలుసుకోవాలి. అందుచేత ఈ తీర్మానం విషయమై time fix చేసినపుడూ ఓటింగ్ కు పెట్టాలి. కాబట్టి విశాఖపట్నం తీర్మానంపై absolute majority రాలేదుకనుక మిగతా తీర్మానాలను, సవరణలను చర్చించి కార్యక్రమాన్ని ముందుకు కొనసాగిస్తారని నేను మనవి చేస్తున్నాను. 6-20 p.m.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :—అధ్యక్షా ! నేను మనవి చేసేది ఏమిటంటే ఇదివరకు జరిగినది ఉదహరిస్తాను. ఇదివరకు ఇలాంటి సమావేశం, ఇటువంటి నిర్ణయం తీసుకోవడం ఈ మధ్య ఒకసారి జరిగింది. రాజధాని decision, మద్రాసు శాసన సభ్యులు చేసినపుడు ఆ రోజున amendment లుగా నగరాల పేర్లు ప్రధాన సవరణలుగా అంగీకరింపబడింది. ఆ విధంగా ఆనాటి అధ్యక్షులు యిచ్చిన తీర్మానం చదివి వినిపిస్తాను.

"I have had all the Resolutions and Amendments of which notice has been received, scrutinized and analysed by the office. The places at which the Andhra Capital is sought to be located under these resolutions and amendments are only four, viz.

(1) Kurnool,

(2) Vijayawada,

(3) Guntur, and
(4) Guntur to Vijayawada.

"The resolution regarding Kurnool has already been moved and seconded. The members who have given notice of resolutions or amendments regarding other places may move their places in the form of amendments to Sri Viswanatham's resolution, by saying 'Substitute the word "Vijayawada" or the word "Guntur" or the words "Guntur to Vijayawada" for the word "Kurnool". The amendment regarding each of these places may be moved and seconded. After all these places have been proposed and seconded, there may be a discussion upon all the places generally." అని చెప్పి తరువాత ఓటింగ్ తీసుకొన్నపుడు ఒకటి అయినతరువాత రెండవది తీసుకొంటూ వచ్చారు. అందుచేత, అయ్యా, అధ్యక్షులవారు ఇందాక ఇవతలివైపువారు అరిచారు, అన్నారు. ఇపుడు ఆవైపునుంచికూడా గొడవ వస్తోంది. గొడవ చేయద్దని చెప్పాలి. ఒకనగరం తరువాత మరొకనగరంగా సవరణలుపై ఓటు తీసుకోవాలి: అందుచేత అలా ఒక order లో ఓటింగ్ తీసుకొన వలసివుండే మీరు లక్ష్మీనరసింహందొరగారి సవరణను మీరు తీసుకొన్నప్పుడు నగరం తేదీలు రెండున్నవి. అవి తలంచే అవకాశంలేదు. అసలు ప్రతిపాదనకు సవరణకు తేడాయే లేదా? తేదీల తేడా substantial amendment కాజాలదా అని నేను question చేస్తున్నాను. గవర్నమెంటు పక్షం విషయమైతే ఒక order లేకపోతే ఒక order తీసుకోవాలా? అందుకే లక్ష్మీనరసింహంగారి సవరణ గవర్నమెంటుకు సంబంధించింది, అనుకూలంగా ఉంది కనుక మొదటికి తెచ్చారా? ఒకటి విశాఖపట్టణానికి సంబంధించిన సవరణలు, తరువాత రెండవది నెల్లూరుకు సంబంధించినవి, తరువాత మూడవది గుంటూరు-విజయవాడలకు సంబంధించినదిగానూ ఆలోచించామని వోటింగు ప్రారంభించేముందు తమరే సెలచ్చారు. మీరు పెట్టిన ఆర్డరు ఇలా ఉన్నది. మొదట శ్రీ లక్ష్మీనరసింహం దొరగారి సవరణ చర్చింపబడి, ఓటింగ్ తీసుకొనబడింది కనుక మిగతా సవరణలకు కూడా ఓటింగ్ పెట్టాలని కోరుతున్నాను. అసలు నా contention ఏమిటంటే సవరణలు ఎక్కువగా దేనికి సంబంధించివుంటే అవి ముందు తీసుకురావాలని, అసలు rule ప్రకారం కూడా అంతే. అందుచేత మిగతా సవరణలు కూడా ఓటింగ్‌కు chance యివ్వాలని కోరుతున్నాను. అదే సక్రమ పంథా అని విన్నవిస్తున్నాను.

Sri L. LAKSHMANA DAS:—ఇప్పుడు నాగిరెడ్డిగారు యిచ్చిన arrangement విషయంలో absolute majority రాలేదు అన్నారు. ఆరుమంది నుంచుంటే ఒకనికి 8 వేల చిల్లర ఓట్లువచ్చి మిగతావారికి వచ్చిన ఓట్లు మొత్తం 10 వేలు అయినట్లైతే, అతను గెలుపొందినట్లు కాదా? అట్లాగే యిక్కడకూడా. ఈ తీర్మానంమీద ఏమాత్రం majority వచ్చినా ఈ తీర్మానం గెలిచినట్లవుతుందని నేను మనవి చేస్తున్నాను.

The Hon. Sri T. PRAKASAM:—అసలు సవరణ పెట్టినవారు దొక్కం లక్ష్మీనరసింహందొరగారు, ఆయన ఆ సవరణను చదివి వినిపించారు. వారి అభిప్రాయం కూడా తెలియజేశారు. అసలు తీర్మానాన్ని లక్ష్మణదాసుగారు ప్రతిపాదించారు. అది ఇక్కడ ఉన్నది. ఇప్పుడు లక్ష్మణదాసుగారి తీర్మానం క్రింద లక్ష్మీనరసింహం దొర గారి సవరణ కలిపి, ఈ రెండు కలిసినదానిమీద ఓటింగ్ జరిగింది. ఈ తీర్మానం గెలి

చింది. అంతా పూర్తి అయినది. అయితే మిగిలిన సవరణలనుకూడా ఓటుకు పెట్టవలసిందని నాగిరెడ్డిగారు, మిగిలిన స్నేహితులు చప్తున్నారు. సావకాశంగా ముందర, అన్నీ ఆలోచించుకోవలసిన సంగతి, మీరు చేయవలసినది ఈ deed లో అతి ముఖ్యమైన సంగతి. మనం ఇంతకుముందు రాజధాని విషయమై సమావేశమైనపుడు మీరు అంతా కూడా స్పష్టంగా చెప్పారు. సవరణలువస్తే వాటిలో ఏదిముందో, ఏది వెనకో కూడా నిర్ణయించాలని చెప్పారు. చెప్పినప్రకారం వారు ఈ సవరణలను కూడా arrange చేశారు. అట్లా arrange చేసినపుడు మొదట విశాఖపట్టణమునకు చెందిన సవరణలలో మొదటిదిగా లక్ష్మీనరశింహందొరగారిది అయింది. అపుడు దానిమీద ఓటింగ్ పెట్టగా అది గెలిచింది. ఇవుడు మిగిలిన సవరణలను ఒకదాని తరువాత ఒకటి పెట్టాలని కోరుతున్నారు కొంతమంది స్నేహితులు. సవరణలను ఏ order లో పెట్టాలో, ఏ orderలో తీసుకోవాలో అన్నీ చెప్పారు. ఆ ప్రకారమే వారు చేశారు. ఈ వేళ అది పోయిన తరువాత ముఖ్యంగా ఈ శాసనసభలోవుండే సభ్యులందరికీ కూడా ఈ లక్ష్మణదాసుగారి తీర్మానం ఏమిటో తెలుసు. లక్ష్మణదాసుగారి తీర్మానానికి లక్ష్మీనరసింహందొరగారు పెట్టిన సవరణ, అదికూడా ఉన్నది. అసలు తీర్మానానికి లక్ష్మీనరసింహందొరగారి సవరణ కలిపితే ఏమి అర్థం ఉందనేది నేను చెప్పలేదు. సభ్యులకు ఒకటి చెప్పాలని, సభ్యులందరిని అర్థం చేసుకోవలసిందని నేను మనవి చేస్తున్నాను. చర్చ అయిపోయిన తరువాత ఆ తీర్మానమునకు సవరణ కావాలి అని చెప్పారు. మీరు విస్తారంగా సవరణలు వస్తే దీనికి ఆర్డరేమిటో చెప్పారు. చెపితే ఈతీర్మానం ఎట్లాగ శాసనసభలోకి వచ్చిందో మీ ఎదుటనే జరిగింది. వచ్చిన తీర్మానాలకి బ్యాలట్ పెట్టబడింది. అందులో లక్ష్మణదాసుగారి తీర్మానం మొదట వచ్చిందికనుక వారి తీర్మానం ప్రతిపాదించబడింది కనుక తక్కిన తీర్మానాలన్నీ దానికి సవరణలుగా automatic గా తీసుకోబడ్డాయి. ఇది అందరకూ తెలిసినటువంటి విషయమే.

అటువంటప్పుడు మిగిలిన వాటన్నింటిని మీరు సవరణగా తీసుకు రా వీలు లేదు. మిగిలినటువంటి యితర సవరణలు అన్నికూడ automatic గా రద్దవుతవి. ఆ సవరణలు యెప్పటికి రావని మీరు చెప్పారు. ఇప్పుడు చెప్పేటప్పుడు, మీరే తరువాత యిక్కడ యీ సవరణ తీసుకు రావాలంటున్నారు. అసలు తీర్మానం చర్చించ బడిన తరువాత యీ వాదనలు సరైనవికావు. ఏమంటే మిగతా సవరణలలో place వేరే వేరే వస్తుందన్నారు. అసలు తీర్మానము స్పష్టంగా వుందనే చెప్పేశారు. ఆ తీర్మానముమీద శ్రీ Rokkam Lakshminarasimham గారు కూడ సవరణనుగూర్చి విపులంగా చెప్పేశారు. ఈ విషయంలో వేరు సందేహంలేదని, అసలుసంగతి అందరికి తెలుసు. దాని యొక్క ప్రాధాన్యత అందరూ గ్రహించారు. ఇంతకుముందు, ఎంతెంతో ఆక్షేపణలు చెప్పి, వీరిలో వీరు confuse అయి పోవడమే కాకుండా, మమ్మలను కూడ confuse చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీరు యేర్పాటు చేసుకొన్న ప్రకారము వచ్చింది కనుక, యీ ఆక్షేపణలను అన్నిటినీ నిరాకరించ వలసినది. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహంగారి సవరణను ప్రధాన తీర్మానానికి చేర్చేసి వరుసను చదివి చూడండి. దాని అర్థం మొదటనే మీరు వివరించారు. కాని ప్రతిపక్షంవారు అందరికీ ఆక్షేపణలు చెప్పడం సబబు కాదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :—అధ్యక్షా, దీనికిముందు మూడు ముఖ్యమైన విషయాలు వున్నాయి. మొదటిది అసలు మనం యీ తీర్మానం యీ విధంగా రావడానికి objection యీ సమావేశమునకు ముందుగానే amendments వచ్చాయి. ఇప్పుడు యీ non-official resolution అనుటకు చర్చలు జరుపుకుంటాము, కాబట్టి అప్పటికి వచ్చిన amendment వుపసంహరించుకోవడం జరిగింది. కనుక గవర్నరు address తీసుకుంటే, దానికి motion వుంటే, దానికి amendment యిక్కడైన provision వుందికాబట్టి ఒక amendment దానికి మనం తీసుకురావడం జరిగింది. అలాంటప్పుడు దాన్ని వదలివేసి దాన్ని అవలంబించ నప్పుడు ballot యిచ్చాము. Main resolution 3 భాగాలుగా amendment 1, 2, 3, 4 క్రింద, విశాఖపట్నానికి సంబంధించిన resolution తీసుకువచ్చారు. విశాఖపట్నం place ప్రధానంగా తీసుకొన్న ట్లైతే, ప్రకాశంగారు చెప్పిన interpretation correct కాదని, విశాఖపట్నం అన్న place మొదట్లోనే వోడిపోయింది. 1-10-56 నుండి 1-4-56 కు పోయింది. అంటే 6 మాసాలకు తగ్గించబడింది. ఈ విధంగా రెండు సవరణలు వీగిపోయాయి. అంటే, నేడు సంబంధించినంతవరకు substantial amendment వోడిపోయిందా? శ్రీ రొక్కం లక్ష్మీనరసింహంగారి amendment వచ్చి, సరిగా point of order ఆ విధంగా చేయలేదంటే దానికి వారు మొట్టమొదటనే point of order చేయాలి. మొట్టమొదటనే substantial amendment move చేసినట్లయితే, మిగతా సవరణలు వున్నాకూడా 1-10-56 కు వ్యవధి దగ్గరనుంచి 1-4-56 కు తగ్గించినపుడు, మిగిలిన సవరణలను రావలసినట్లున్నా, అందుకు కూడా amendment రావలసినదా? శ్రీ విశ్వనాథంగారు ఏప్రిల్ వరకే యిది pass చేయాలనే amendment ఓడిపోయింది. దయతో మీరు శ్రద్ధగా వినండి. తరువాత, 1-10-56 అనే main resolution శ్రీ రొక్కం లక్ష్మీనరసింహంగారి సవరణతో 1-4-56 తేదీకి వచ్చింది. ఇప్పుడు అది 1-4-56 అని సవరింపబడ్డది. 'Specific', 'substantial' అనే పెద్దపెద్ద పదాలు ఉపయోగించారు. అందువల్ల నా వాదన ఏమిటంటే substantial amendment, formal amendment గా అయిందని చెప్తున్నాను. నా వాదన place మార్చే resolution రావీలులేదా అని అడుగుతున్నాను. ఇంకా చాల amendments వున్నాయి. శ్రీ చిదానందంగారి amendment, శ్రీ సుబ్బారెడ్డిగారి amendment కూడ ప్రతిపాదింపబడలేదు. అందుచేత అంతకుముందు Governor's address లో చెప్పబడినపట్నం మనకు ముఖ్యపట్నంగా కానాలనే ప్రశ్నవచ్చింది. ఒక formal amendment pass అయితే, దీనికి కూడ rules తీసుకు వచ్చే ప్రారంభించారా? 64 Rule క్రింద శ్రీ విశ్వనాథంగారు చాల subject చెప్పారు. 64 వ క్లాజు 3 వ రూలుకూడ చూడమన్నాం. దాన్ని గురించి ముఖ్యంగా చూచినటువంటివారు చెప్పారు. మళ్లీ date alter చేస్తే, ఆ సవరణకూడ ఆలోచించవలసి వుంటుంది. ఈ విశాఖపట్నం అనేది ఒక resolution వున్నది. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహంగారి సవరణ ప్రకారము 1-10-56 కు విశాఖపట్నం రాజధానిగా అంగీకరించారు. 1-10-56 నుంచి, 1-4-56 తగ్గించబడింది. కాబట్టి what we talk is very formal. ఈ మార్చే amendment consideration కు తీసుకోవాలా లేదా అనేది point. ఆ బిల్లులో 1-వ క్లాజు, 2-వ క్లాజువున్నప్పుడు, ఆ clause మీదనే ఆ amendment అలాగే వుంది. ఆ amendment తీసుకు రాకూడదని సవరణ చెప్పగలరా?

30th November 1953]

Mr. SPEAKER :—I have already risen to speak about the matter. I have heard sufficiently. ఇప్పుడు ఇన్ని సవరణలు వచ్చాయి. కొన్నిటిలో తారీఖు సవరణ మాత్రము ఉన్నది. మిగిలిన వాటిలో తారీఖు, స్థలము సవరణ రెండు కూడ ఉన్నాయి. కాని, ఈ సవరణలను తారీఖు వారీగాను, స్థలము వారీగాను divide చేయమని చెప్పి ఎవరూ కోరియుండలేదు. మొట్ట మొదట ప్రత్యేకంగా resolution గా ఒక దానిని తీసుకొన్నాము. తరువాత తక్కినవన్నీ అందరి సమ్మతం మీద సవరణలుగా తీసుకొన్నాము. ఆ సవరణలు ఇచ్చేటప్పుడు, స్థలము సవరణ, తారీఖు సవరణ వేరే ఇవ్వలేదు. ఇప్పుడు నెగ్గిన సవరణలో స్థలము మార్చలేదు, అంటే ఈ అసలు తీర్మానములో ఉన్న స్థలము, Waltair అనేది నిలుస్తుంది అన్నమాట. తారీఖు మాత్రము మార్చారు గాబట్టి, తారీఖు మాత్రం మారింది, స్థలము తీర్మానములో ఉన్నదే ఉంటుంది. ఇప్పుడు ఇతర సవరణలుకూడ vote కు పెడితే rules కు విరుద్ధముగా వుంటుంది. అందువల్ల సవరణలు స్థలమునకు వేరే, తారీఖు వేరే ఇవ్వకపోవడముచేత, ఇప్పుడు మిగిలిన సవరణలు స్థలము కొరకు ప్రత్యేకముగా పెట్టడానికి వీలులేదు. 5-40 p.m.

Sri M. HANUMANTHA RAO:—అధ్యక్షా, ఇప్పుడు అసలు తీర్మానాన్ని వోటుకు పెట్టవలసిందని కోరుచున్నాను.

Mr. SPEAKER :—The Resolution originally moved was :

"That this Assembly recommends to the Government that the temporary capital of the Andhra State be retained at Kurnool, till 1st October, 1956, and thereafter Visakhapatnam be made the permanent capital of the Andhra State".

To this Resolution an amendment has been moved "that for the words and figures '1st October 1956' the words and figures '1st April 1956' be substituted. So the resolution as amended reads :

"That this Assembly recommends to the Government that the temporary capital of the Andhra State be retained at Kurnool, till 1st April 1956 and thereafter Visakhapatnam be made the permanent capital of the Andhra State".

This amended Resolution will now be put to the House.

Sri VAVILALA GOPALAKRISHNAIAH:—అధ్యక్షా, 10 వ సవరణ మీరిచ్చిన రూలింగు క్రిందికి రాదు. కనుక దానిని వోటుకు పెట్టవలసి యుంటుంది.

Sri PILLALAMARRI VENKATESWARLU:—Only certain amendments were considered. You have not ruled out other amendments. Amendment No. 10 by Sri T. Potha Raju, for instance, is an addition to the Resolution and it must be put to the vote.

ఇది దానంతట అది ప్రత్యేకమైన సవరణ. ఇంతకు pass చేసిన సవరణకు ఇది ఏ విధంగాను అడ్డురాదు, దానికి దీనికి సంబంధము లేదు. అందువల్ల ఈ సవరణను తప్పకుండా వోటుకు పెట్టాలని మనవి చేస్తున్నాను.

30th November 1953]

Sri R. LAKSHMINARASIMHAM DORA :—You have already given your ruling that all other amendments are out of order. Any further discussion on the subject will affect the sanctity of the proceedings of this House, and the rulings of the Speaker will become ineffective.

Mr. SPEAKER :—I feel that amendment No. 10 may be taken up viz.,

Add the following at the end: "that all offices of the Andhra Government that are at present in Madras be shifted from Madras to Guntur-Vijayawada before January 1954.'

The Hon. Sri T. VISWANATHM :—అధ్యక్షా, మొట్టమొదట రాజధాని విషయమై చర్చ చేయడాని కోసమై తీర్మానములు ఇవ్వవలసిందని చెప్పారు. దానికోసం ప్రత్యేకంగా ఈ రోజు ఏర్పాటైనది. కనుక ఇందులో extraneous విషయం ఉన్నప్పటికీ కూడాను, అది అసలు out of order అవుతుంది. ఈవేళ చర్చకు రావలసినది రాజధాని ఎక్కడికి, ఎప్పుడు వెళ్లాలి అను విషయము. అంతేగాని ఆఫీసులు మార్చాలనేటటువంటిది extraneous matter గనుక అది ఇప్పుడు out of order గా యున్నది. ఇంతే కాక ఎవరూ ఎప్పుడూ కూడ ఈ విషయాన్ని గురించిచెప్పలేదు. లక్ష్మీనరసింహం దొర గారు చెప్పినట్లుగా తిరిగి 49 నిమిషాలు వీరందరికి అవకాశమిచ్చి అంతాకూడాను సమగ్రంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సవరణలన్నీ out of order అని మీరు చెప్పారు. అందుచేత మరల దీనిని చర్చకు తీసుకొని వచ్చి వోటుకు పెట్టడం సరియైనదికాదు. అసలు ఈ నాటి చర్చకు ఈ విషయము సంబంధించినది కాదు. కనుక ఇది out of order అనే చెప్పవలసియుంటుంది.

Sri PILLALAMARRI VENKATESWARLU :— అధ్యక్షా, శ్రీ విశ్వనాథంగారు చెప్పేది ఏమిటంటే ఈ amendments అన్ని అధ్యక్షులవారు త్రోసివేశారు అని చెప్పారు. Amendments మేము యిచ్చినంతవరకు మీరు admit చేశారు. Discussion అవసరములేదు అని మాకు సమాధానం వచ్చింది. Amendments మాత్రము అక్కడ వున్నవి. Amendments మూడుభాగాలు చేయవచ్చునని అన్నారు. కాబట్టి discussion సాగించవచ్చు. ఒక provision క్రింద admit చేసిన తరువాత, amendment ఒకదాని మీద మీరు out of order అని త్రోసివేయాలి అని చెప్పడం సరియైనదికాదు. ముఖ్యంగా amendments మేము యివ్వడం, మీరు admit చేయడం వరకూ జరిగింది. ఇప్పుడు వచ్చి point of order అని move చేయుటమూ అంటే ఏమిటి?

తరువాత మరొక విషయము వున్నది. నా amendments కలగూర గంపగా త్రోసివేశారు. Capital కు సంబంధించినది నా amendment. Place కు సంబంధించిన amendments యివి. వాటి మీద మీరు యిచ్చిన రూలింగు, మీరు యిచ్చిన అవకాశము. ఆ అవకాశము అందరికీ యివ్వమని నేను మొదటినుంచి మనవి చేస్తున్నాను. విశ్వనాథంగారి point of order లో ఏ విధమైన point లేదు అని చెబుతున్నారు.

30th November 1953]

The Hon. Sri T. PRAKASAM :— అధ్యక్షా, point of order సేమనగాన డము మాట అలా వుంచండి. మేము చెప్పిన తరువాత, యింత కాలము అయిన తరువాత ప్రత్యేకంగా రూల్సు వెంకటేశ్వర్లుగారు మీ రూలింగు condemn చేస్తూ మాట్లాన మానేది మంచిది.

Mr. SPEAKER :—The other amendments will not be considered but I will put the amendment No. 10 to the vote of the House

The Hon. Sri N. SANJEEVA REDDI :—Without any disrespect to the Chair, we will not participate in the further proceedings of the House.

Mr. SPEAKER :—The question is :

"Add the following at the end: 'That all offices of the Andhra Government that are at present in Madras be shifted from Madras to Guntur-Vijayawada before January 1954'."

The motion was carried.

Mr. SPEAKER :—Now the Resolution as further amended reads: "That this Assembly recommends to the Government that the temporary capital of the Andhra State be retained at Kurnool, till 1st April 1956 and thereafter Visakhapatnam be made the permanent capital of the Andhra State, that all offices of the Andhra Government that are at present in Madras be shifted from Madras to Guntur-Vijayawada before January 1954."

Sri M. VENKATASUBBA REDDI :—We cannot understand what is going on.

Mr. SPEAKER :—All this is the result of amendments given notice of without having anything definite in view.

The amended Resolution was then put and lost.

The Assembly then adjourned till 10 A. M. on Tuesday, the 1st December 1953.